PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 209 | విజయవాడ, ఆదివారం 2 మార్చి 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No Vijayawada, Sunday 2 March 2025 Rs

టాప్ లేపిన సఫారీలు

- ఇంగ్లాండ్‌పై 7 వికెట్లతో ఘన విజయం
- ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025

8

నేటి నుండి రంజాన్ మాసం

- బాబు, జగన్‌ల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రంజాన్ మాసం ఆదివారం ఉదయం నుండి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఇస్లాం మత పెద్దలు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్‌లో చేసిన పోస్టులో ఆయన కఠోర ఉపవాసంతో నెలరోజులపాటు చేసే దీక్షలు ఫలించాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి కూడా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 'నెలవంక కనిపించడంతో ప్రతి ముస్లిము ఎంతో దీక్షతో ఉపవాసం చేస్తారు. సుఖ సంతోషాలతో అందరూ ఆనందంగా ఉండాలి. అని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఒకటో తేదీనే పింఛన్లు

ప్రతి నెలా జీతంలా ఇస్తాం:ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక పెన్షన్లను తమ ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా జీడీనెల్లూరులో శనివారం జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బిసి కాలనీలో గీత కార్మికుడు వాసుకు, ఎస్‌సి కాలనీలో వసంతమ్మకు ఇంటికెళ్లి స్వయంగా పింఛను అందజేశారు. అనంతరం పేదల సేవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజావేదికలో చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న జీతంలా పెన్షన్లను అందజేస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీనులకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చామని, పేదరికం లేని సమాజమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి మొహంలోనూ చిరునవ్వు లేదని, తమ హయాంలో అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఒక్కో అడుగు ముందుకేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, అభివృద్ధిలో నేతలను, అధికార యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తున్నామని అన్నారు. కేవలం తొమ్మిది నెలల్లో రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి నెలా 64 లక్షల మందికి పింఛను కోసం ఏడాదికి రూ.33 వేల కోట్లను వెచ్చిస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్‌తో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని, అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా మార్చి 30 (ఉగాది) నుంచి 'పి-4'ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న పది శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూత ఇవ్వడం ద్వారా పేదలకు ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.

తాను చెత్త నుంచి సంపద సృష్టిస్తే, గత పాలకులు చెత్త మీద పన్ను వేశారని, పైగా ఇంటిముందుటి చెత్తను తొలగించలేదని అన్నారు. తొమ్మిది నెలల్లో 20 వేల కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులు చేసి గుంతలు పూడ్చామని తెలిపారు. జూన్ కల్లా డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మేలో తల్లికి వందనం అమలు చేయనున్నట్లు చెప్పారు.

ఎస్‌సి కాలనీలోని వసంతమ్మ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న చంద్రబాబు

కార్యకర్తలతో సమావేశమవుతా...

ఇకపై పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశం కానున్నట్లు చంద్రబాబు చెప్పారు. 'కార్యకర్తలను చూస్తే నాకు కొండంత అండ. ఎనిమిది నెలలుగా బిజీగా ఉండడంతో మీతో సమావేశం కాలేకపోయాను.. ఇకపై ఎన్ని పనులున్నా ప్రతి చోటా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా' అని చెప్పారు. జీడీనెల్లూరులో టిడిపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల తర్వాత జీడీనెల్లూరు కోటపై టిడిపి జెండా ఎగురవేశామన్నారు. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారని అభినందించారు. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచెం గురి తప్పామని, లేకుంటే జిల్లా అంతటా టిడిపి జెండా ఎగిరేదని అన్నారు.

సామాజిక ఇంజనీర్లుగా కర్తవ్య నిర్వహణ

- హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్

2

ఉత్తరాఖండ్‌లో హిమపాతం నలుగురు మృతి

- 46 మందిని రక్షించిన బృందాలు

7

ఆశాలకు రూ.1.5 లక్షల గ్రాట్యూటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆశా వర్కర్ల దీర్ఘకాలిక డిమాండ్లయిన గ్రాట్యూటీని అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం వైద్యారోగ్యశాఖపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ 30 ఏళ్లపాటు సేవలో ఉన్న ప్రతి ఆశా కార్యకర్తకు గ్రాట్యూటీ కింద రూ.1.50 లక్షల వరకు లబ్ధి చేకూర్చాలని సిఎం చెప్పినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన జీఓలు త్వరలో వెలువడనున్నాయని చెప్పారు. గతంలో ప్రసూతి సెలవులు సమయంలో వేతన చెల్లింపు ఉండేది కాదని, తాజా నిర్ణయంతో 180 రోజులు ప్రసూతి సెలవులను పనిదినాలుగా గుర్తించనున్నారని తెలిపారు. ప్రసూతి సెలవులు పొందిన వారు సుమారు రూ.60 వేల వరకు ప్రయోజనం పొందే అవకాశం ఉందని తెలిపారు. పదవీ విరమణ వయసు 60నుంచి 62 ఏళ్లకు పెంపు, పదవీ విరమణ అనంతరం ప్రయోజనాలు పరిశీలించాలని అధికారులను సిఎం ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఈ కీలక నిర్ణయాల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఎంపి సీట్ల డీలిమిటేషన్‌పై అఖిలపక్షం

- బి.వి.రాఘవులు డిమాండు
- అమిత్‌షా ప్రకటన మోసపూరితం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్లమెంట్ సీట్ల పునర్విభజన పేరుతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన ప్రకటన పచ్చి మోసపూరితమని, సీట్లు పెంచుతున్నామని చెప్పే మాటలో నిజాయితీ లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. విజయవాడలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరైన ఆయన ఎంబివికెలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ సీట్ల డీలిమిటేషన్ ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, చర్చించాలని డిమాండ్ చేశారు. చర్చల్లో వచ్చే ఉమ్మడి అభిప్రాయం మేరకు అందరికీ అమోదయోగ్యమైన ప్రక్రియను చేపట్టాలని సూచించారు. బిజెపి పాలకులు కోరుకున్న రాష్ట్రాలకు సీట్లు పెంచుకోవడానికే ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని చెప్పారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తామని చెబుతున్నారని, అలా చేస్తే దేశం కోసం జనాభాను నియంత్రించి అభివృద్ధికి దోహదపడిన రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. దేశాన్ని పట్టించుకోకుండా జనాభాను పెంచిన రాష్ట్రాలకు ఇన్సెంటివ్ ఇచ్చినట్లు అవుతుందని చెప్పారు. దీనిపై ఇప్పటికే పలువురు ఆందోళన వ్యక్త చేస్తున్నారని, తమిళనాడు సిఎం కూడా ఇదే విధమైన ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. అంతకుముందు ఇతర ముఖ్యమంత్రులూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర హోంశాఖ మంత్రి 'మీ సీట్లు తగ్గవు, ఇతరులకు పెరుగుతాయి' అని చెప్పడం పచ్చిమోసమని అన్నారు. పార్లమెంటు సీట్లు పెంచాలనుకుంటే నిష్పత్తి ప్రకారం పెంచొచ్చని, లేదా ఇతర పద్ధతులు ఏమైనా ఉంటే వాటిని కూడా పరిశీలించొచ్చని సూచించారు. ఈ విషయంలో కేంద్రం ఏకపక్షంగా ముందుకు వెళుతోందని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న పార్టీలు కూడా తమ వైఖరి ప్రకటించాలని కోరారు. అధికారంలో ఉన్న పార్టీలు బిజెపికి వంతపాడుతారా లేదా పార్లమెంటు సీట్లు తగ్గినా ఫర్వాలేదంటారా ప్రజలకు చెప్పాలన్నారు. గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్రం న్యాయమైన పద్ధతి అనుసరించాలని అన్నారు. సీట్ల పెంపు సంఖ్యలో దామాషా పద్ధతి అనుసరిస్తే మంచిదని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీట్లు పెరుగుతాయని చెబుతున్నారని, ఎక్కడ పెరుగుతాయో? ఎలా పెరుగుతాయో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్‌షా చెప్పిన దానిలో దామాషా పద్ధతి లేదని అన్నారు.

మాటల కోతలు... నిధుల కోతలు...

2

- బడ్జెట్ పై బివి రాఘవులు
- ప్రజలకు ప్రాధాన్యత లేదు



ఆశలు సమాధి?

- సొరంగంలో చిక్కుకున్న కార్మికులు మృతి
- సాంకేతిక కారణాలతో అధికారిక ప్రకటన జాప్యం
- ఆనవాళ్లు కనిపించిన చోట తవ్వకాలు : మంత్రి జూపల్లి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఆశలు సమాధి అయ్యాయి. ఎస్‌ఎల్‌బిసి సొరంగం ప్రమాదంలో గల్లంతైన కార్మికులు మరణించినట్లు సమాచారం.. వారి మృతదేహాల ఆనవాళ్లను రెస్క్యూ టీం శనివారం గుర్తించినట్లు సమాచారం. జిపిఆర్ స్కానింగ్ ద్వారా సహాయక బృందాలు ఈ విషయాన్ని నిర్ధారించాయి. ప్రమాదస్థలం వద్ద విలేకరులతో శనివారం మాట్లాడిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ విషయాన్ని పరోక్షంగా చెప్పారు. 'టన్నెల్‌లో టిబిఎం మిషన్‌కు సమీపంలో ఎనిమిది మీటర్ల లోతులో మట్టిదిబ్బ కింద నలుగురు, మిషన్ కింద మరో నలుగురు ఉన్నట్లు సహాయక బృందాలు గుర్తించాయి ... ఆనవాళ్లు కన్పించిన చోట తవ్వకాలు జరుపుతున్నాం, ఆదివారం రాత్రికి బయటకు తెచ్చే అవకాశం ఉంది.' అని ఆయన చెప్పారు. రోజుల తరబడి, అంతలోతులో కూరుకుపోయి ఉండటంతో ఎనిమిదిమంది కార్మికుల్లో ఒక్కరుకూడా సజీవంగా ఉండే అవకాశాలు దాదాపుగా లేవని చెబుతున్నారు. అయితే, సాంకేతిక కారణాల వల్ల అధికారయంత్రాంగం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించడం లేదని సమాచారం. మరోవైపు అక్కడకు చేరుకున్న కార్మికుల కుటుంబ సభ్యులకు అనధికారికంగా 'విషయాన్ని' తెలియజేశారు. అన్ని పరిణామాలకు సిద్ధమై ఉండాలని వారికి చెప్పినట్లు తెలిసింది. ముందుజాగ్రత్త చర్యగా సంఘటన స్థలం వద్దే పోస్టుమార్టం చేయడానికి కూడా ఏర్పాట్లు చేసుకున్నారు. శనివారం టిబిఎం మిషన్‌ను కట్ చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. మూడు షిఫ్టుల్లో మూడు వందల మందికిపైగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని సహాయక పనులు చేస్తున్నారని, మరికొందరు ప్రమాదంలో చిక్కుకోకూడదనే జాగ్రత్తగా ముందుకెళ్తున్నామని ఆయన అన్నారు.

11 విభాగాల సహాయక బృందాలతో రెస్క్యూ ఆపరేషన్

గత ఎనిమిది రోజులుగా 11 విభాగాల సహాయక బృందాలతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఎన్‌డిఆర్‌ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, ఆర్మీ, హైడ్రా, ర్యాట్ మైనర్స్, ఎల్‌అండ్‌టి, నవయుగ, సింగరేణి, అమెరికా రాబిన్ కంపెనీల బృందాలు సమన్వయంతో పనిచేసి 14 కిలోమీటర్ల సొరంగంలో 13.50 కిలోమీటర్ల వరకు చేరుకున్నాయి. ఆ తర్వాత నల్లమల గుట్టల నుంచి వచ్చే నీరు, మట్టి పేరుకుపోవడంతో మరో అర కిలోమీటరు ముందుకు పోవడం కష్టంగా మారింది. అక్కడే 9.2 మీటర్ల వెడల్పులో ఉన్న టన్నెల్‌లో ఐదున్నర అడుగుల ఎత్తులో బురద, మట్టి పేరుకుపోయింది. టిబిఎం మిషన్‌ను గ్యాస్ కట్టర్లతో తునకలు చేసి పైపులతోపాటు ఇతర సామగ్రిని బయటకు పంపారు. శనివారం సాయంత్రం సొరంగంలో ఎన్‌జిఆర్‌ఐ నిపుణులు జిపిఆర్ మిషన్ పరికరంతో స్కానింగ్ చేసి డీకోడ్ చేశారు. రేడియో తరంగాల ద్వారా భూగర్భంలోని వస్తువుల అవశేషాలను గుర్తించారు. సొరంగం చివర మిషన్ ఉన్న ప్రాంతంలో ఉబికి వస్తున్న నీరు మట్టితో కలిసి బురద దిబ్బగా మారడంతో సహాయక చర్యలకు పెద్ద ఆటంకంగా మారింది. ఎనిమిది మందిని గుర్తించిన ప్రాంతంలో సహాయక బృందాలు తవ్వకాలు ప్రారంభించాయి.

సమగ్ర న్యాయ విచారణ జరపాలి : సిపిఎం

ఎస్‌ఎల్‌బిసి సొరంగం ప్రమాదంపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని సిపిఎం నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. పనుల సమయంలో ముందస్తు జాగ్రతలు తీసుకుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని పేర్కొన్నారు. ఆపరేషన్ పూర్తి చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మండుతున్న సూరీడు

- ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం
- టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు
- బండి ఆత్మకూరులో 38.6 డిగ్రీల సెల్షియస్ నమోదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎండ తీవ్రత రోజు రోజుకీ పెరుగుతోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూరీడు ప్రచండ భానుడిగా మారడంతో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటేనే జంకే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మార్చి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతుంటే ఏప్రిల్, మే నెలల్లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందన్న ఆందోళన నెలకొంది. ఫిబ్రవరి 24న నంద్యాల జిల్లా బండి ఆత్మకూరులో 38.6 డిగ్రీల సెల్షియస్ అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎండలపై సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ టోల్ ఫ్రీ నెంబర్లను విడుదల చేసింది. 112, 1070, 18004250101 నెంబర్లకు ఫోన్ చేసి వడగాల్పుల హెచ్చరికలు, తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆ సంస్థ తెలిపింది. ఇప్పటికే ఎండల తీవ్రత ప్రారంభమైందని, రానున్న రోజుల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొంది. మార్చి నెలలో అన్నమయ్య, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడపజిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. మార్చిలో ఉత్తరాంధ్రలో ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.. వేసవిని దృష్టిలోపెట్టుకుని మధ్యాహ్నం బయటకు వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా గొడుగులు వెంట తీసుకెళ్ళాలని, తెలుపు, పల్చటి దుస్తులు ధరించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు, వీలైనంత వరకు ఇంటి వద్దనే జాగ్రతగా ఉండాలి. ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి ఓఆర్ఎస్ ఇంట్లో తయారు చేసిన లస్సీ,నిమ్మకాయనీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.



ఆకస్మిక వర్షాలు కూడా...

మరో వైపు ఎండల తీవ్రతతో పాటు క్యుములోనింబస్ మేఘాల వల్ల ఆకస్మికంగా భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. అటువంటి సమయాల్లో ప్రజలు చెట్ల కింద ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె సైరన్

- 24, 25న రెండు రోజుల సమ్మె

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా బ్యాంక్ అధికారులు, ఉద్యోగులు ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు సమ్మె చేయనున్నారు. దాదాపు పది డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె సైరన్ మోగించారు. బిఇఎఫ్ఐ, ఎఐబిఇఎ, ఎఐబిఒసి, ఎన్‌సిబిఇ, ఎఐబిఒఎ, ఐఎన్‌బిఇఎఫ్, ఐఎన్‌బిఒసి, ఎన్ఒబిడబ్ల్యు, ఎన్ఒబిఒ వంటి బ్యాంక్ ఉద్యోగ, అధికారుల సంఘాలతో కూడిన యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) ఆధ్వర్యంలో సమ్మె జరగనుంది. అయితే తొలిసారిగా ప్రభుత్వ, వాణిజ్య బ్యాంకుల ఉద్యోగులు, అధికారుల సమ్మెతో గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే కార్యచరణ ప్రకటించిన యుఎఫ్‌బియు, సమ్మెకు ముందు చేయాల్సిన నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

బాదుడు మళ్లీ మొదలు

- కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.6 మేర పెంపు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు మరోసారి షాకిచ్చింది. ప్రజలపై మళ్లీ భారాల మోత మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా వాణిజ్య ఎల్పిజి సిలిండర్‌పై రూ.6 మేర పెంచినట్టు దేశంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. పెరిగిన ధరలు శనివారం నుంచే అమలులోకి రానున్నట్టు తెలిపాయి. తాజా పెరుగుదలతో దేశంలో 19 కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1797 నుంచి రూ.1803కు పెరిగినట్టయ్యింది. పన్నులు, రవాణ ఖర్చుల కారణంగా ఇది రాష్ట్రాలను బట్టి మారుతుంది. ప్రస్తుత పెరుగుదల చిరువ్యాపారులు, హెూటళ్లు, రెస్టారెంట్లతో పాటు ఇతర వాణిజ్య సముదాయాలపై ప్రభావం చూపనున్నది. ఫలితంగా జనాల జేబులకు మోడీ సర్కారు మరొకసారి చిల్లు పెట్టిందని వివరిస్తున్నారు.

మెట్రోసిటీ	ధర
ఢిల్లీ	రూ.1803
కోల్‌కతా	రూ.1913
ముంబయి	రూ.1755.50
చెన్నై	రూ.1965
హైదరాబాద్	రూ.2023

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 96.41శాతం మంది హాజరు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. దీంతో, రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు జరుగుతున్న కళాశాలల వద్ద సందడి నెలకొంది. ఈ విద్యాసంవత్సరంలో ఇంటర్ రెండు సంవత్సరాలకు కలిపి 10,59,001మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంది. తొలి రోజు పరీక్షలకు 5,62,574మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 5,42,368 మంది హాజరయ్యారు. 20,204మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పేర్కొంది. శనివారం తెలుగు-1, హిందీ-1 /ఉర్దూ-1/ సంస్కృతం-1 పరీక్షలు జరిగాయి. మొత్తం మీద 96.41శాతం మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఇందులో జనరల్ కేటగిరీలో 5,16,163మంది విద్యార్థులకు గాను, 5,00,595మంది పరీక్షలు రాయగా, 15,566మంది గైర్హాజరయ్యారు. ఈ కేటగిరీలో 98శాతం మంది హాజరయ్యారు. ఇద్దరు మాల్‌ప్రాక్టీస్ కింద నమోదయ్యారు. ఒకేషనల్ కేటగిరి కింద 46,411మంది విద్యార్థులకు గాను 41,773మంది పరీక్షలకు హాజరయ్యారు. 4,638 మంది గైర్హాజరు కాగా, మొత్తం మీద ఈ కేటగిరిలో 90.01శాతం విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పేర్కొంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.

విజయవాడలో ఓ కళాశాల వద్ద విద్యార్థులు

ముగిసిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి- శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు 11 రోజులపాటు జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. అశ్వవాహన సేవ, పుష్పఉత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవలు చివరి రోజు చేశారు. అందరి కృషితో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని శ్రీశైల దేవస్థానం ఇఒ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. పరిపాలన విభాగ భవనంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో ఇఒ మాట్లాడుతూ.. ఉత్సవాల్లో యాత్రికులకు అన్ని సదుపాయాలూ కల్పించామని తెలిపారు. మహాశివరాత్రి ఒక్కరోజే 1,05,906 మంది యాత్రికులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు. గత ఏడాది 1,00,950 మంది దర్శించుకున్నారన్నారు. మహాశివరాత్రి రోజున ఇంత ఎక్కువ సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. సమావేశంలో దేవస్థానం వైదిక కమిటీ, దేవస్థానం అన్ని శాఖల అధికారులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

షట్లర్ సాత్విక్ సాయిరాజ్ తండ్రి మరణం పట్ల సిఎం సంతాపం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆసియా క్రీడల ఛాంపియన్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి తండ్రి ఆర్ కాశీ విశ్వనాథం మృతి పట్ల సిఎం చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 65 ఏళ్ల కాశీ విశ్వనాథం గుండెపోటులో ఇటీవల మరణించారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కాశీ విశ్వనాథం ఎంతోమంది యువ క్రీడాకారులను తీర్చిదిద్దారన్నారు. సాత్విక్ సాయిరాజ్ త్వరలో ప్రతిష్టాత్మక ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు అందుకునే సమయంలో కాశీ విశ్వనాథ్ లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్‌ను ఆ పార్టీ సస్పెన్షన్ చేసింది. ఈ మేరకు టిపిసిసి క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ జి. చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బిసి కులగణన ప్రతులను చించడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారనీ, దీనిపై నోటీసులిచ్చినా వివరణ ఇవ్వకపోవడంతో మల్లన్నను సస్పెన్షన్ చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది. శనివారం పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ..ఎంత పెద్ద నాయకుడైన సరే... పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించామని తెలిపారు. కొద్ది రోజుల క్రితం వరంగల్‌లో జరిగిన బిసి బహిరంగ సభలో కులగణన సర్వేతోపాటు రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మల్లన్న అనుచిత వ్యాఖ్యలుచేసిన సంగతి విదితమే. కులగణనలో బిసిల సంఖ్యను తక్కువ చేసి చూపించారని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ఎఐసిసి సీరియస్ కావడంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు నోటీసులు ఇచ్చింది. అదే నెల 12లోగా వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొంది. షోకాజ్ నోటీసులపై మల్లన్న ఎలాంటి వివరణ ఇవ్వలేదు. దీంతో శనివారం ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

- హైకోర్టులో సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవ్‌రెడ్డి అత్యవసర పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

పోసాని కృష్ణమురళి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా తమను పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నందున ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసిపి నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆ పార్టీ సోషల్ మీడియా మాజీ ఇన్‌ఛార్జి సజ్జల భార్గవ్ రెడ్డి హైకోర్టులో శనివారం అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. తామిచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వారి కుటుంబ సభ్యులతోపాటు ఒక సామాజిక తరగతిపై అనుచిత పోస్టులు పెట్టినట్లు పోసాని వాంగ్మూలంలో పేర్కొన్న నేపథ్యంలో ఈ పిటిషన్ దాఖలు చేశారు. పోసాని పోలీసులకు ఇచ్చిన నేర అంగీకార స్టేట్మెంట్ ప్రకారం తమను అరెస్ట్ చేస్తారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఓబుళవారిపల్లె పోలీసులు నమోదు చేసిన కేసులో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. రిమాండ్ రిపోర్టులో తమపై నిర్దిష్టమైన అభియోగాలు లేకపోయినప్పటికీ రాజకీయ కుట్రతో తమను అరెస్టు చేసే అవకాశం ఉందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు.

మాటల నిధుల కోతలు...

బడ్జెట్ పై బివి రాఘవులు విమర్శ

- ప్రజలకు ప్రాధాన్యత లేదు
- లబ్ధిదారులు, సంక్షేమ పథకాల్లో కోతపెట్టే ప్రమాదం
- పోలవరం నిర్వాసితులకు తక్కువ కేటాయింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజలకు ప్రాధాన్యత లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని అన్నారు. ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని చెప్పారు. అంచనాలు ఎక్కువచేసి చూపించి, ఏడాది చివర ఇచ్చే సవరణ అంచనాల్లో తగ్గించేస్తున్నారని, ప్రతిసారీ ఇదే జరుగుతోందని అన్నారు. ఇది ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటికాదని విమర్శించారు. రూ.15 వేల కోట్ల సొంత పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని చెప్పారు. పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం భూములు అమ్ముతారా? ఎర్రచందనం అమ్ముతారా ? సారా తాగించి తెస్తారో సమాధానం చెప్పాలన్నారు. మొత్తం పన్నుల్లో కేంద్రం వాటా రూ.52 వేల కోట్ల నుండి 57 వేల కోట్లకు పెరుగుతుందని పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించిన ఆయన 15 ఏళ్లలో ఐదువేల కోట్లు ఒకేసారి ఎప్పుడూ పెరగని విషయాన్ని గుర్తు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.10 వేల కోట్లు పెరుగుతుందని లెక్కల్లో చూపించారని, గతంలోనూ ఇలా పెంచి చూపించడం, సంవత్సరాంతంలో తగ్గించడం ప్రజలను మభ్యపెట్టడం కాదా అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకాల్లో బడ్జెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని అన్నారు. అంటే, లబ్ధిదారుల్లో కోత పెట్టడం, సంక్షేమ పథకాలు కుదించడం, లేదా బకాయిలు పెట్టడం వంటి చర్యలకు దిగుతారని చెప్పారు. 'మహిళలకు నిధులు లేవు.., యువతకు ఉపాధి లేదు' అని వ్యాఖ్యానించారు. మొదటి సంతకం పెట్టిన డిఎస్‌సిని మరలా వాయిదా వేసిన ప్రభుత్వం వర్గీకరణను సాకుగా చూపడం సరికాదన్నారు. మొత్తం ఉద్యోగాలు ఎగ్గొంటేందుకు దీన్ని సాకుగా ఉపయోగించుకుంటున్నారని వివరించారు. రూ.48 వేల కోట్లు వ్యవసాయ బడ్జెట్ చూపించి 22 శాతం గ్రోత్‌రేట్ ఉంటుందని చెప్పడం కంటి తుడుపు మాటలేనని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పోలవరానికి ఆరువేల కోట్ల చూపించారని, అది పూర్తవ్వాలంటే రూ.60 వేల కోట్లు అవసరం ఉంటుందని చెప్పారు. నిర్వాసితులకు రూ.30 వేల కోట్లపైబడి ఇవ్వాలని, అంచనాల పెరుగుదల ఉందని దానికి తగిన విధంగా కేటాయింపులు లేవని వివరించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వెలిగొండ, హంద్రీనీవాకు కూడా కేటాయింపులు సరిగా లేవని చెప్పారు. రూ.1,400 కోట్లు ఖర్చు పెడితే వెలిగొండ టన్నెల్ పూర్తవుతుందని అలా చేయకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కేటాయింపులు చేశారని పేర్కొన్నారు. మార్చి నుండి మే నెల వరకూ పొయ్యిమీద పెనంలా ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఇప్పటికే 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని వేసవి తీవ్రతతో కోస్తా తీవ్రపరిస్థితిని ఎదుర్కోబోతోందని చెప్పారు. అయినా బడ్జెట్లో ఎక్కడా ప్రజలను ఆదుకునే లెక్కలు కనిపించడం లేదని విమర్శించారు. 'ఐదేళ్ల వాళ్ల దోచుకున్నారు.. ఇప్పుడు మేము దోచుకుంటాం' అనే విధంగా ప్రభుత్వ తీరు ఉందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్రం నుండి రావాల్సిన నిధుల్లో రాష్ట్ర వాటాను పెంచాలని బడ్జెట్లో ఎక్కడా కోరలేదని చెప్పారు. ప్రస్తుతం కేంద్రం రాష్ట్రాలకు 32 శాతం వాటా ఇస్తోందని, దీన్ని 50 శాతానికి పెంచాలని అలా చేయకుండా రాష్ట్రాలను మోసం చేస్తుంటే నిధులు ఇవ్వాలని బడ్జెట్లో ప్రస్తావించకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కేంద్ర 50 శాతం వాటా రాష్ట్రాలకు ఇస్తే రాష్ట్రంలో చాలా వరకూ సమస్యలు తీరుతాయని చెప్పారు. అయినా రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నా దాని గురించి మాట్లాడకపోవడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో బడ్జెట్‌ను సవరించి నిధులు కేటాయింపులు చేయాలని కోరారు.

మూలధన వ్యయాన్ని తగ్గించుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, గత ప్రభుత్వంలోనూ ఇదే పద్ధతి అనుసరించారని తెలిపారు. పి4 పేరుతో పేదవాళ్లను ధనవంతులు దత్తత తీసుకునే కార్యక్రమం పెట్టారని, అక్కడ ఒక 'పి' ఎగిరిపోయిందని తెలిపారు. రూ.2 వేల కోట్లు వయబులిటీగ్యాప్ ఫండింగ్ పేరుతో మరో 'పి'ని ఎత్తేశారని అన్నారు. మొత్తంగా పి4 పేరుతో ప్రభుత్వం ప్రజల బాధ్యత నుండి తప్పుకునే కార్యక్రమం చేస్తోందని అన్నారు. పైగా వయబులిటీ గ్యాప్ ఫండింగ్‌కు రూ.2 వేల కోట్లు కేటాయించారని, ఇవి ఉద్దేశపూర్వకంగా పెట్టుబడిదారులకు అప్పగించడమేనని స్పష్టం చేశారు. ఇది క్రోనీ క్యాపిటలిజానికి నిదర్శనమని చెప్పారు.

బడ్జెట్‌లో చేనేతకు తీరని అన్యాయం

- చేనేత కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

టిడిపి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేతకు తీరని అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శివ దుర్గారావు, పి బాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. మరలా అదే పద్ధతిలో నిధులు చూపించడం జరిగిందని పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో చేనేత సహకార సంఘాలకు, చేనేత కార్మికులకు ఇవ్వాల్సిన త్రిఫ్ట్ ఫండు రూ.5 కోట్లు కేటాయించారని, నిధులు విడుదల చేసి చేనేత కార్మికులకు ఇవ్వలేదని తెలిపారు. చేనేతకు సంబంధం లేని యూనిట్‌కు గతంలో రూ.86 కోట్లు బడ్జెట్‌లో చూపించారని, అదే యూనిట్‌కు రూ.66 కోట్లు ఈ బడ్జెట్లో చూపించారని పేర్కొన్నారు. బడ్జెట్లో చేనేత పరిశ్రమకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం చూస్తుంటే టిడిపి కూటమి ప్రభుత్వం చేనేతను పూర్తిగా లేకుండా చేయాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. అధికారంలోకి వస్తే నేతన్న నేస్తం పథకం ప్రతి చేనేత కార్మికునికి అమలు చేస్తామని చెప్పిన సిఎం చంద్రబాబు ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేశారని విమర్శించారు. చేనేత సహకార సంఘాలకు ఇవ్వాల్సిన యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేట్ పథకం క్రింద రూ.156 కోట్ల బకాయిలకు నిధులు కేటాయించలేదని తెలిపారు. దీంతో చేనేత సహకార సంఘాలలో పని చేస్తున్న చేనేత కార్మికులకు పని లేకుండా పోయిందని, అర్థాకలితో కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లకు ఉచిత కరెంటుకు సంబంధించిన సమాచారం లేదని విమర్శించారు. అధికారం కోసం వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా పునరాలోచి చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

'అన్నదాతా...' పై స్పష్టత ఇవ్వండి

- ఎపి కౌలు రైతుల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయ బడ్జెట్‌లో 'అన్నదాతా సుఖీభవ ' కింద రూ.20వేలు కౌలు రైతులకు కూడా ఇస్తామని అందుకు అవసరమయ్యే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తామని పేర్కొనడాన్ని స్వాగతిస్తున్నట్టు కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇదే సందర్భంలో ఆ పథకం అమలుకు సంబంధించిన విధి విధానాలను ఏ విధంగా రూపొందిస్తారో స్పష్టతనివ్వకపోవడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వం ఓసి కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని, ఒక భూ యజమాని వద్ద ఒకరికి మించి ఎక్కువ మంది కౌలు దారులు కౌలు చేస్తుంటే ఒక్కరికే రైతు భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ కైలు రైతులకు వర్తింపజేస్తామని బడ్జెట్‌లో పేర్కొనలేదన్నారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు కౌలు చట్టం తీసుకురావాలని, పంట రుణాలు, పంటల నష్టపరిహారం,పంటల బీమాపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని ఎపికౌలురైతు సంఘం డిమాండ్ చేసింది. నీటి పారుదల ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు అన్నీ అరకొరగా ఉన్నాయని , బడ్జెట్‌లో రివైజ్ చేయాలని కౌలు రైతుసంఘం డిమాండ్ చేసింది.

సామాజిక ఇంజనీర్లుగా కర్తవ్య నిర్వహణ

- హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్
- ఐలు ఆధ్వర్యాన న్యాయ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

న్యాయ విద్యార్థులు ప్రతి అంశాన్నీ అధ్యయనం చేసి అవగాహన కల్పించుకోవాలని, సామాజక ఇంజనీర్లుగా తమ కర్తవ్యాన్ని విలువలతో నిర్వర్తించాలని రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి యు.దుర్గాప్రసాద్ అన్నారు. అందుకు తగినట్లుగా న్యాయ విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో శనివారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యాన న్యాయ విద్యార్థుల రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఐలు రాష్ట్ర కార్యదర్శి, నల్లూరి మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. నూతన చట్టాలను అధ్యయనం చేయాలని, వస్తున్న మార్పులను పరిగణనలోకి తీసుకుని సమాజహితానికి ఉపయోగపడేలా ఆలోచించాలన్నారు. ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థులు సంపాదన కన్నా సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాజ్యాంగం గుర్తించిన ప్రాథమిక, పౌర హక్కుల పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. విట్ యూనివర్సిటీ లా స్కూల్ డీన్ డాక్టర్ చక్కా బెనర్జీ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని, చట్టాలను మార్పు చేసి, ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు జరిగే ఉద్యమాల్లో న్యాయ విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. దివాకర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో విశిష్టమైందని, అయితే దానిని బలహీన పరచేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యంగ పరిరక్షణ ద్వారానే ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందని చెప్పారు.

గుంటూరు జెసి న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. సుధాకర్‌బాబు మాట్లాడుతూ.. మారుతున్న చట్టాలను అధ్యయనం చేసి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సదస్సులో కెఎల్‌యు కాలేజీ ఆఫ్ లా ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఐ.పవన్ కుమార్, జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై పలు సూచనలు చేశారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎ.సత్య ప్రసాద్, ఐలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి సత్యనారాయణ, కె.పార్థసారధి, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సంపర దుర్గ శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు ఆలూరి సుధాకర్ రావు తదితరులు విద్యార్థులతో న్యాయవృత్తిలో తమ అనుభవాలను పంచుకొని తగిన సూచనలు చేశారు. ఐలు రాష్ట్ర పూర్వ కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు సదస్సును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఐలు విజయవాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు సి.వి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, వి.రాజారత్నం, బెజవాడ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కలతోటి క్రాంతి కుమార్, రాష్ట్ర నాయకులు వై.రమేష్, ఆవుల వెంకటరావు, కోట బాబు, పచ్చ కిరణ్, గొడవర్తి కిరణ్, జాషువా తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు 500 మంది న్యాయ విద్యార్థులు హాజరయ్యారు. షేక్ అహ్మద్ కన్వీనర్‌గా మరో 45 మంది విద్యార్థులు సభ్యులుగా నూతన న్యాయ విద్యార్థుల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

గృహ విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు రాయితీ

- సిఎండి సంతోష రావు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్) పరిధిలో గృహ విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 రాయితీ కల్పిస్తున్నామని ఎపిఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్‌సి) ఆదేశాలకు అనుగుణంగా వినియోగదారులు తాము వినియోగిస్తున్న అదనపు విద్యుత్ లోడు క్రమబద్ధీకరణకు ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి జూన్ 30 లోగా స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకున్నట్లయితే, ఆ అదనపు లోడు క్రమబద్ధీకరణకు వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తంలో 50 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ రాయితీ సౌకర్యాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సివిల్ సప్లై హమాలీ కూలి రేట్ల పెంపుపై హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పౌరసరఫరాల సంస్థ మండల లెవల్ స్టాక్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీల కూలి రేట్ల పెంపుపై ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. కూలి రేట్లను పెంచుతూ జిఒఆర్‌టి నెంబరు 14ను ప్రభుత్వం జారీచేసిన నేపథ్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఆందోళన, నిరసన కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, అధ్యక్షుడు ఆర్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఒప్పందం కంటే ప్రస్తుత ఒప్పందం ద్వారా రూ.11.80 కోట్లు అదనంగా హమాలీలకు అందుతుందన్నారు. వాస్తవానికి ఈ కూలి రేట్లు 2024 జనవరి 1 నాటికే పెరగాల్సి ఉందని, కాలయాపన జరగడంతో సిఐటియు, అనుబంధ సంఘాల ఆందోళన, పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.

గత 12 నెలలుగా ఆందోళనలు చేసి జీఓను సాధించుకున్న హమాలీలందరికీ సిఐటియు రాష్ట్ర కమిటీ అభినందనలు తెలిపింది. హమాలీల కూలి రేట్లు క్వింటాల్‌కు రూ.25నుంచి రూ.28లకు పెంచడం, స్వీటు కోసం రూ.1300 నుంచి రూ.1500లకు పెంచడం, దసరా బోనస్ రూ.6 వేల నుంచి రూ.6,500కు, గన్నీ (బేల్‌కు) రూ.50నుంచి రూ.55లకు, పామాయిల్ బాక్స్‌కు రు.0.50 నుంచి రూ.0.75 పైసలు, ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్‌లో మంచినీటికి నెలకు రూ.600 నుంచి రూ.వెయ్యికి, ప్రతి హమాలీకి మూడు జతల యూనిఫామ్‌తోపాటు స్వీపర్‌కు ప్రస్తుతం అమలవుతున్న వేతనంపై వెయ్యి రూపాయలు అదనంగా పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అదే విధంగా పెరిగిన ఎరియర్స్ 2024 జనవరి 1నుంచి చెల్లించాలని జీఓలో పేర్కొన్నారని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ హమాలీల యూనియన్ గౌరవాధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, అధ్యక్షుడు ఆర్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

యూనిఫామ్ స్టిచింగ్ ఛార్జీల గురించి జీఓలో పేర్కొనలేదని, ఈ విషయంపై అశ్రద్ధ చేయకుండా త్వరలో ఉత్తర్వులు ఇవ్వాలని, కూలి రేట్ల పెంపునకు సహకరించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనరు, ఎమ్‌డిలకు ఎపి పౌరసరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది.

వాగ్దానాలను విస్మరించిన బడ్జెట్

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళా సంక్షేమాన్ని, ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి విమర్శించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని, ఉచిత గ్యాస్, పది లక్షల వరకూ జీరో వడ్డీ రుణాలు ఇస్తామని ప్రకటించినా అవేమీ బడ్జెట్లో కనిపించలేదని తెలిపారు. మహిళా శిశు సంక్షేమశాఖకు కేటాయించిన రూ.4,332 కోట్ల బడ్జెట్ సరిపోదని తెలిపారు. తల్లికి వందనం కింద రూ.12 వేల కోట్లు కావాల్సి ఉంటే, రూ.9403 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. అంటే పిల్లలను తగ్గిస్తారా లేక బకాయిలు పెడతారా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామివేత్తలుగా మారుస్తామన్న హామీని విస్మరించారని పేర్కొన్నారు. మహిళలకు ప్రతినెలా రూ.1500 ఇస్తామన్నా బడ్జెట్లో అంచనాలు కనిపించలేదని తెలిపారు. మహిళలపై వేధింపులను నిరోధించడం, పునరావాసం కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు అవసరం ఉందని, ప్రభుత్వం ఈ విషయంలో మరింత దృష్టిపెట్టి బాధితులకు సముచిత సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలపై హింసను నిరోధించేందుకు, బాధితులకు రక్షణ కల్పించేందుకు మిషన్ సంబల్, సమర్థ్య వంటి పథకాలకు నిధులు గతంతో పోలిస్తే సగానికి తగ్గించారని తెలిపారు.

బడ్జెట్‌లో ఆదివాసీలకు అన్యాయం

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి జిల్లా)

రాష్ట్ర బడ్జెట్ రూ.3.22 లక్షల కోట్లలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోతా రామారావు, కిల్లో సురేంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో రెండున్నర లక్షల మంది నిర్వాసితులకు రూ.18,746 కోట్లు అవసరం కాగా బడ్జెట్‌లో కేవలం రూ.1424 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. గిరిజన విద్యకు గతంలో రూ.948 కోట్లు కేటాయించగా తాజా బడ్జెట్‌లో రూ.945 కోట్లు కేటాయిస్తూ కోత విధించారని తెలిపారు. అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరల కల్పన నిమిత్తం జిసిసి అభివృద్ధికి కేవలం రూ.20 లక్షలు మాత్రమే కేటాయించి ఆ సంస్థకు నిధులు లేని దుస్థితి కల్పించారని పేర్కొన్నారు. ఇంటింటి రేషన్ పంపిణీకి రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల డోలీ మోతలను నిర్మూలించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడాన్ని పరిశీలిస్తే గిరిజన గ్రామాలాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్టు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చెబుతున్న మాటలు ఉత్తివేనని అర్థమవుతుందని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశంలో జిఒ నెంబర్ 3 పునరుద్ధరణ, ఏజెన్సీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల వంటి విషయాలను విస్మరించారని తెలిపారు. ఆదివాసీలకు విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర నిరాశే మిగిలిందని తెలిపారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా నిరుద్యోగ భృతి, డ్వాక్రా మహిళలకు నెలకు రూ.1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పనను బడ్జెట్‌లో ప్రస్తావన లేదని, రెవెన్యూ లోటు భర్తీ పేరుతో భవిష్యత్తులో ప్రజలపై మరింత భారం పెంచే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలను బలహీనపరచొద్దు

- యుటిఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మోడల్ ప్రైమరీ పాఠశాలల పేరుతో ప్రాథమిక పాఠశాలలను బలహీనపరచవద్దని యుటిఎఫ్ పేర్కొంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాథమిక పాఠశాలలను బలహీనపరిచే పలు చర్యలు తీసుకోవాలంటూ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడాన్ని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఐదు తరగతులకు ఐదుగురు టీచర్లు ఉండే ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల చేస్తామని, ఆయా పంచాయతీల్లో మిగిలిన ప్రాథమిక పాఠశాల ల్లోని మూడు, నాలుగు తరగతులను మోడల్ ప్రైమరీ స్కూళ్లకు షిఫ్ట్ చేసే విధంగా తీర్మానం చేయాలంటూ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు ఇటీవల పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఆదేశాలను వారు ప్రస్తావించారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించే సందర్భాల్లో పంచాయతీల్లో మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఎ క్కడ నిర్వహించాలో పాఠశాల విద్యా కమిటీలతో చర్చిస్తామని, తల్లిదండ్రుల ఆమోదంతో మాత్రమే చర్యలు తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ అధికారులు చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకు భిన్నంగా మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ఆ పంచాయతీలోని మిగిలిన ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను తరలించడానికి అభ్యంతరం లేదనే పేరుతో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు తీర్మానాలు చేయాలని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒక పంచాయతీలో విద్యార్థుల సంఖ్య 50 దాటిన ప్రతి ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాలగా మార్చాలని, మిగిలిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలని యుటిఎఫ్ కోరుతోందన్నారు. ఇందుకు భిన్నంగా ఎలాంటి చర్యలు పాఠశాల విద్యాశాఖ తీసుకున్నా తల్లిదండ్రులతో కలిసి కార్యాచరణ చేపతామని హెచ్చరించారు.

'ఉక్కు'పై స్పందించకపోవడం దారుణం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకునేందుకు సుదీర్ఘ కాలం నుంచి పోరాటాలు, దీక్షలు చేస్తున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1479వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటం చేస్తున్నారన్న కక్షతో కేంద్ర ప్రభుత్వం ఉక్కు కార్మికులను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో ఆర్థిక కష్టాలు తీవ్రమవుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు మరింత ఉధృత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

బడ్జెట్లో ఉద్యోగులకు తీరని అన్యాయం

- వైసిపి నేత చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర బడ్జెట్లో ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని, రూ.30 వేల కోట్ల బకాయిల చెల్లింపునకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని వైసిపి ఎంప్లాయీస్ పెన్షనర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. సిపిఎస్‌పై బడ్జెట్లో ఎక్కడా ప్రస్తావించలేదని, నిరుద్యోగ భృతిపై ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు. కొత్త ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించలేదని, కనీసం ఒకటోతేదీన జీతాలిస్తామన్న భరోసా కూడా ఇవ్వలేదని తెలిపారు. అధికారంలోకి వస్తే ఉద్యోగులకు 27 శాతం ఐఆర్ ఇస్తామని చెప్పారని, అది కూడా ప్రస్తావించలేదని వివరించారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తామన్న హామీ నేటికీ నెరవేర్చలేదని అన్నారు. గ్రామ సచివాలయాల్లో 15 వేలు, రైతుభరోసా కేంద్రాల్లో ఆరువేల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని, వీటి గురించి బడ్జెట్లో ఎక్కడా ప్రస్తావించకపోవడం దారుణమని అన్నారు. మెగా డిఎస్‌సి పేరుతో మోసం చేశారని చెప్పారు.

వెబ్‌సైట్‌లో ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ ముసాయిదా

- పాఠశాల విద్యాశాఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ ముసాయిదా చట్టం-2025ని వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ముసాయిదా చట్టంపై సలహాలు, సూచనలు cse.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచిన ప్రొఫార్మాలో ఈనెల 7న సాయంత్రం 5గంటలలోపు draft.aptta2025@gmail.com పంపించాలని పాఠశాల విద్యాసంచాలకులు విజయరామరాజు తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దవడుగూరు (అనంతపురం)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో శనివారం వెలుగుచూసింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... చిత్రబేడు గ్రామానికి చెందిన రైతు గిత్తా రామమోహన్ (30) తన తండ్రితో కలిసి ఐదు ఎకరాల్లో వేరుశనగతో పాటు ఇతర పంటలను సాగు చేసేవారు. ఇందుకు గాను రూ.ఎనిమిది లక్షలు అప్పులు చేశారు. ఐదు సంవత్సరాలుగా పంటలు చేతికందకపోవడంతో అప్పులకు వడ్డీల భారం అధికమైంది. అప్పులు తీరే దారిలేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యేవారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం రామమోహన్ తన ఇంటి నుంచి వెళ్లిపోయారు. సమీపంలోని పెన్నా నది దగ్గర మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. శనివారం అటుగా వెళ్లిన స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జగన్‌ను జనం క్షమించరు

- **జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం చేసిన జగన్‌ను ప్రజలు క్షమించరని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రకాశం జిల్లా ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ మేరకు శనివారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. అధికారం కోల్పోయినా అబద్ధాలు ఆడటంలో వైసిపి నేతలు, జగన్ ఎక్కడా తగ్గడం లేదని, ప్రజలను ఏమార్చడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వెలిగొండకు రూ.3000 కోట్లు కేటాయించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతున్నారంటే వెలిగొండ పూర్తవలేదనే నిజాన్ని వారు అంగీకరిస్తున్నారని తెలిపారు. పూర్తికాని ప్రాజెక్టును జాతికి ఎలా అంకితం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వెలిగొండపై చంద్రబాబునాయుడు దృష్టి సారించారని, ఆర్‌అండ్‌ఆర్‌కు రూ.1000 కోట్లు నష్టపరిహారం అందించడంతోపాటు నిర్వాసితులకు పునరావాస కాలనీలు సైతం నిర్మించి 2026 జులైకల్లా రిజర్వాయర్‌ను కృష్ణాజలాలతో నింపుతామని పేర్కొన్నారు. ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు.

ఉత్తరాంధ్రపై వట్టి ప్రేమే!

- **సుజల స్రవంతికి అరకొర నిధులు**

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

టిడిపికి అత్యధిక స్థానాలిచ్చిన ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంతవరకు చెబుతున్న మాటలు వట్టివేనని 2025-26 బడ్జెట్ కేటాయింపులతో తేటతెల్లమైంది. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాకు ప్రయోజనం చేకూర్చే బాబూజగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి (బిజెఆర్‌యుఎస్ఎస్) ప్రాజెక్టుకు 2025-26 బడ్జెట్లో టిడిపి కూటమి ప్రభుత్వం రూ.605.75 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు రూ.17,050.20 కోట్ల అవసరం. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మెట్ట ప్రాంతంలో ఎనిమిది లక్షల ఎకరాలకు సాగు నీరు, 48 మండలాల్లోని 1,037 గ్రామాల్లోని 30 లక్షల మందికి, విశాఖ నగర ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు నీటి సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. ఎంతో ప్రాధాన్యతగల ఈ ప్రాజెక్టుకు బడ్జెట్లో కేటాయింపులు సరిగా లేకపోవడంపై ఉత్తరాంధ్ర మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు మెదపడం లేదు.

ఆది నుంచీ నిర్లక్ష్యమే..

2009 ఫిబ్రవరి 21న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి సబ్బవరంలో రూ.7,214 కోట్ల విలువైన బిజెఆర్‌యుఎస్ఎస్ పనులకు శంకుస్థాపన చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో నేటికి పదిహేనేళ్లవుతున్నా పనులు ప్రారంభం కాలేదు. పనుల జాప్యంతో నిర్మాణ అంచనా వ్యయం రూ.17,050.20 కోట్లకు చేరుకుంది. దశాబ్దమున్నర కాలంలో కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలేవీ ప్రాజెక్టు పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం తీరు కూడా ఈ విధంగా ఉందనే అరకొర కేటాయింపులు తెలియజేస్తున్నాయి.

సుజల స్రవంతి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు (ఫైల్ ఫొటో)

రూ.2022 కోట్లతో తొలిదశ పనులకు 2018 నవంబరు 15న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. తొలి దశ పనులు పూర్తయితే 1.30 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం లభించేంది. కానీ, ప్రాజెక్టు పనులు ప్రారంభించడానికి అవసరమైన భూమిని నేటికీ సేకరించలేదు. బిజెఆర్‌యుఎస్ఎస్ ప్రాజెక్టు ప్రధాన కాలువలకు 16,043 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఇందుకు రూ.2,149.67 కోట్లు అవసరమని నీటిపారుదల శాఖాధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం బడ్జెట్‌లో కేటాయించిన రూ.605.75 కోట్లు భూ సేకరణకు కూడా సరిపోవు. 1,205 ఎకరాలకు ప్రైమరీ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేసి, తుది నోటిఫికేషన్ గడువులోపు జారీ చేయకపోవడంతో ప్రైమరీ భూ సేకరణ నోటిఫికేషన్ గతంలో రద్దయింది. దీంతో, రూ.8 కోట్లు వృథా అయ్యాయి. బడ్జెట్లో చేసిన కొద్దిపాటి కేటాయింపులను కూడా ప్రభుత్వాలు విడుదల చేయడం లేదు. దీంతో, ఒక ఇంచి పని కూడా జరగలేదు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఫేజ్-1, ఫేజ్-2లో నాలుగు ప్యాకేజీల కింద బిజెఆర్‌యుఎస్ఎస్ పనులు పూర్తి చేస్తామని 2021లో హామీ ఇచ్చింది. 2024 మే నాటికి భూ సేకరణ పూర్తి చేస్తామని తెలిపింది. కానీ, నిధులు విడుదల చేయలేదు.

2019-20 నుంచి బడ్జెట్ కేటాయింపులు

సంవత్సరం	కేటాయింపులు (కోట్ల రూపాయలలో)
2019-20	170.06
2020-21	107.96
2021-22	79.95
2022-23	297.50
2023-24	141.79
2024-25	63.25
2025-26	605.75

ఉమ్మడి జిల్లాల్లో ప్రతిపాదిత ఆయకట్టు (ఎకరాల్లో)

విశాఖపట్నం జిల్లా	: 3.21 లక్షలు
విజయనగరం జిల్లా	:3.94 లక్షలు
శ్రీకాకుళం జిల్లా	: 0.85 లక్షలు
మొత్తం	**: 8.00 లక్షలు**

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకును తరలించొద్దు

- **మాజీ ఎమ్మెల్సీ గేయానంద్**

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమరావతికి మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకుని కడపలోనే కొనసాగించేలా నిర్ణయం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్ డాక్టర్ గేయానంద్ డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలోని ఎపిజిబి వద్ద సిఐటియు, రాయలసీమ అభివృద్ధి వేదిక, ఎపి రైతు సంఘం, కౌలు రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ.. అనంత గ్రామీణ బ్యాంకు, పినాకిని గ్రామీణ బ్యాంకు, రాయలసీమ గ్రామీణ బ్యాంకులు విలీనమై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుగా ఏర్పడిందన్నారు. రాయలసీమ ప్రాంతానికి సంబంధించి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలో ఏర్పాటు చేశారని తెలిపారు.

అనంతపురంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వద్ద నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రస్తుతం ఈ కార్యాలయాన్ని అమరావతికి మార్చాలనే నిర్ణయం సరికాదన్నారు. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శాల ప్రకారం గ్రామీణ బ్యాంకు ఏదైనా ఒక పెద్ద గ్రామీణ బ్యాంకులో విలీనమైనప్పుడు అతిపెద్ద గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడుందో అక్కడే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. దీని ప్రకారం కడపలోనే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, అన్ని విధాలా అభివృద్ధిలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించడం అంటే రాయలసీమకు అన్యాయం చేయడమే అన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్ రీజినల్ కార్యాలయం సీనియర్ మేనేజర్ జి.చైతన్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటనారాయణ, ముత్తుజ, మన్నెల రామాంజనేయులు, తిరుమలేష్, జిలాన్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు శివారెడ్డి, బిహెచ్.రాయుడు, పాల్గొన్నారు.

రాఘవేంద్ర మఠంలో నూతనంగా నిర్మించిన కారిడార్‌ను ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

వలసలు నివారిస్తాం

- **రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

ప్రజాశక్తి-మంత్రాలయం (కర్నూలు జిల్లా)

రాష్ట్రంలో మరీ ముఖ్యంగా రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించడమే టిడిపి కూటమి లక్ష్యమని రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మఠంలో శ్రీరాఘవేంద్రుని పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ప్రజలు సంతోషంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు. అనంతరం శ్రీ మఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కారిడార్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్‌బాష, జెసి డాక్టర్ నవ్య, ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు, పీఠాధిపతులు పాల్గొన్నారు.

'రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి' అవార్డుతో లోకేష్‌కు సత్కారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు ముఖ్యమంత్రి నారా లోకేష్‌బాబు అని శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వ్యాఖ్యానించారు. రాఘవేంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో మంత్రి లోకేష్‌ను ఉద్దేశించి మాట్లాడారు. యువశక్తి, యువగళం పేరుతో యువతను ఆకర్షించి రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లోకేష్‌కు 'రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి' అవార్డుతో సత్కరించారు.

పోసానికి అస్వస్థత

- **కడప జిజిహెచ్‌కు తరలింపు**

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సినీ నటుడు పోసాని కృష్ణ మురళి శనివారం అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పడంతో జైలు అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోసాని ఆరోగ్య పరిస్థితిని రాజంపేట ప్రభుత్వాస్పత్రి వైద్యులు డాక్టర్ వికాస్ సమీక్షించారు. ఆయన గుండెకు గతంలో స్టెంట్ వేసిన నేపథ్యంలో గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో 2డి ఎకో పరికరం అందుబాటులో లేకపోవడంతో కడప జిజిహెచ్‌కు తరలించాలని సిఫారసు చేశారు. దీంతో జైలు అధికారులు సాయంత్రం 4.30 గంటలకు జిజిహెచ్‌కు తరలించారు. జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానికి గుండె, కడుపు నొప్పికి సంబంధించి ఎటువంటి ఆనారోగ్య సమస్యలు లేవని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ రాజేశ్వరి పేర్కొన్నారు. దీనిపై రైల్వేకోడూరు సిఐ వెంకటేశ్వర్లు స్పందిస్తూ పోసానికి రాజంపేట, కడప జిజిహెచ్‌లో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని, ఆయనకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు లేవని తెలిపారు. ఆనారోగ్యం పేరుతో నాటకాలు ఆడుతున్నారని, వైద్య పరీక్షలు ముగిసిన వెంటనే రాజంపేట సబ్‌జైలుకు తరలిస్తామని తెలిపారు.



పోసానిని ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

త్వరలో కానిస్టేబుళ్ల నియామకం

- **సిబ్బందికి సకాలంలో ఉద్యోగోన్నతులు**
- **ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్‌లో హోం మంత్రి అనిత**

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పోలీసు వ్యవస్థలో అన్ని స్థాయిల్లో సిబ్బందికి సకాలంలో ఉద్యోగోన్నతులు ఇస్తామన్నారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 మంది ఎస్‌సిటి ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రితో పాటు డిజిపి హరీష్ కుమార్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జిల్లా పోలీసుల నుంచి హోం మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..మహిళలు, చిన్నారులపై ఏ చిన్న నేరం జరగకుండా వారిని కాపాడే బాధ్యత పోలీసులదేనన్నారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వాడి వాటిని నియంత్రించాలని సూచించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి, శాఖపరంగా వారికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. డిజిపి మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా, నిర్భయంగా రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తామనివిధుల్లో చేరే సమయంలో ప్రమాణం చేశారని వీటిని ఉద్యోగ విరమణ పొందే వరకు మరువకూడదన్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాల్లో రాణించిన, ప్రతిభ కనపరిచిన శిక్షణార్థులకు పతకాలు, ట్రోఫీలను మంత్రి అందజేశారు.

ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత

స్క్రిప్ట్ చదివినా... శిక్ష అనుభవించేది రాజానే..!

'స్రిప్ట చదివినా... శిక్ష మాత్రం రాజానే అనుభవించాలి అంటూ పోసాని కృష్ణమురళిని ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. అనంతపురంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ... ఇతరులిచ్చిన స్క్రిప్టు చదివినప్పటికీ శిక్ష అనుభవించాల్సింది మాత్రం మాట్లాడినవారే అన్నారు. రాష్ట్రంలో అంతర్యుద్ధం వస్తుందని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపైనా స్పందిస్తూ.. ముందు వైసిపిలోని అంతర్యుద్ధం గురించి ఆలోచించుకోవాలని ఎద్దేవా చేశారు. తాము ఎవరిపైనా కక్షపూరితంగా వ్యవహరించడం లేదని, చట్ట ప్రకారమే చర్యలుంటున్నాయని చెప్పారు.. రెడ్‌బుక్ ప్రకారమైతే వైసిపి నేతలెవ్వరూ బయట తిరగలేరని అన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్లా సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సెబీ చీఫ్‌గా తుహిన్ కాంత పాండే బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ : మార్కెట్, పెట్టుబడుల రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) నూతన ఛైర్మన్‌గా తుహిన్ కాంత పాండే శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతక్రితం వరకు ఆయన ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేశారు. సెబీ 11వ ఛైర్మన్‌గా పాండే బాధ్యతలు చేపట్టినట్లయ్యింది. సెబీ ఛైర్మన్ మాధబి పూరీ బుచ్ మూడేళ్ల పదవీ కాలం శుక్రవారం నాటితో పూర్తి కావడంతో ఆమె బాధ్యతల్లోకి పాండే వచ్చారు. ఒడిస్సా కేడర్ 1987 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన పాండే పలు హోదాల్లో పని చేసిన అనుభవం ఉంది. సెబీ బాధ్యతలు చేపట్టక ముందు 2024 సెప్టెంబర్ నుంచి ఫైనాన్సీ సెక్రటరీగా పని చేశారు. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నాయి. ఎఫ్ఐఐలు తరలిపోతున్న సవాళ్ల వేళ పాండే బాధ్యతలు స్వీకరించారు.

చిన్న షేర్ల విలవిల

- **రెండంకెల పతనం**

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనంతో చిన్న షేర్లు విలవిలలాడుతున్నాయి. గడిచిన ఒక్క నెలలోనే రెండంకెల స్థాయిలో నష్టాలు చవి చూశాయి. అమెరికా టారీఫ్ బెంబేలు, ఎఫ్ఐఐలు తరలిపోవడంతో మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి.. చిన్న షేర్లను చతికిల పడేలా చేస్తోన్నాయి. ఫిబ్రవరి నెలలో మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 10.4 శాతం, 13.7 శాతం చొప్పున రెండంకెల స్థాయిలో నష్టపోవడంతో మదుపర్లు తీవ్ర ఆందోళనకు గురైతున్నారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెలలో ఇంత భారీ నష్టం ఇదే తొలిసారి. కరోనా దెబ్బతో 2020 మార్చిలో స్మాల్ క్యాప్ సూచీ 30 శాతం నష్టపోయింది.

ఫిబ్రవరి 28తో ముగిసిన వారంలో బిఎస్ఇ లార్జ్ క్యాప్ సూచీ 3.4 శాతం, మిడ్‌క్యాప్ 4.4 శాతం, స్మాల్ క్యాప్ 6 శాతం చొప్పున నష్టపోయాయి. తక్కువ విలువ కలిగిన మిడ్, స్మాల్ క్యాప్ షేర్లలో అత్యధికంగా సాధారణ రిటైల్ మదుపర్లు ఎన్నో ఆశలతో పెట్టిన పెట్టుబడులు ఆవిరి అయిపోతున్నాయి. ఇటీవల నెలన్నర రోజులుగా వరుసగా పడిపోతున్న స్టాక్ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోకపోవడంతో ఇన్వెస్టర్లలో తీవ్ర నిరాశ నెలకొంది. 282 స్మాల్ స్టాక్స్ ఏడాది కనిష్టానికి పడిపోయాయి. గడిచిన వారంలో బిఎస్ఇ సెన్సెక్స్ 2,112.96 పాయింట్లు లేదా 2.80 శాతం పతనమై 73,198 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 671 పాయింట్లు లేదా 2.94 శాతం నష్టంతో 22,124.7 వద్ద నమోదయ్యింది.

ఎఫ్ఐఐలు పరార్..

భారత స్టాక్ మార్కెట్ల వరుస నష్టాల నుంచి తప్పించుకోవడానికి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు భారీగా తరలిపోతున్నాయి. ఐటి, ఆటో, ఫార్మా స్టాక్స్ నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకెళ్తున్నారు. ఫిబ్రవరిలో దాదాపు రూ.34,574 కోట్ల ఈక్విటీలను తరలించుకుపోయారు. 2025లో ఇప్పటి వరకు రూ.1,12,601 కోట్ల ఎఫ్ఐఐలు వెనక్కి వెళ్లిపోయాయి.

తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించండి

- **కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి టిటిడి ఛైర్మన్ లేఖ**

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని కోరుతూ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు శనివారం లేఖ రాశారు. ఆగమశాస్త్రం, ఆలయ పవిత్రత, భద్రతతోపాటు యాత్రికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ప్రకటన చేయాలని కోరారు. తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు.. ముఖ్యంగా హెలికాప్టర్లు, ఇతర వైమానిక కదలికలతో ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతోందని తెలిపారు. తిరుమల సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి నో ఫ్లయింగ్ జోన్ ప్రకటన ముఖ్యమైన అడుగు అవుతుందని పేర్కొన్నారు. ఈ లేఖపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు సానుకూలంగా స్పందించి త్వరలో ఏవియేషన్ అధికారులతో సమావేశమై నిర్ణయిస్తామని తెలిపారు.

ఆలయంలో చోరీ

- **ఏడు సవర్ల బంగారం అపహరణ**

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలోని తిరుపతమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. శుక్రవారం రాత్రి పూజ అనంతరం గుడికి పూజారి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయాన్నే వచ్చారు. గుడి తాళాలు పగులగొట్టి ఉండడాన్ని పూజారి గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి పరిశీలించారు. ఇటీవల నిర్వహించిన కళ్యాణం సమయంలో అమ్మవారికి ధరించిన మంగళసూత్రాలు, రెండు కమ్మలు, పాపిట బిల్ల, ఒక జత నల్లపూసలు మొత్తం ఏడు సవర్ల బంగారం చోరీ జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

హుండీని పగులగొట్టి నగదు చోరీ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

జిఎస్‌టితో ఖజానా గలగల..

- **ఫిబ్రవరిలో రూ.1.84 లక్షల కోట్ల వసూళ్లు**

న్యూఢిల్లీ : వస్తు సేవల పన్నుల (జిఎస్‌టి) వసూళ్లతో ప్రభుత్వ ఖజానా గలగలా మంటోంది. అధిక పన్ను రేట్లు కేంద్ర ఆదాయాన్ని పెంచేస్తోంది. ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో జిఎస్‌టి వసూళ్లు 9.1 శాతం పెరిగి రూ.1.83,646 కోట్లకు చేరడమే ఇందుకు నిదర్శనం. 2024 ఇదే నెలలో రూ.1,62,758 కోట్ల పన్నులు వసూళ్లయ్యాయి. గడిచిన నెల జిఎస్‌టి ఆదాయంలో దేశీయ రెవెన్యూ వసూళ్లు 10.2 శాతం మేర పెరిగి రూ.1.42 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయం 5.4 శాతం పెరిగి రూ.41,702 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం వసూళ్లలో సెంట్రల్ జిఎస్‌టి నుంచి రూ.35,204 కోట్లు, స్టేట్ జిఎస్‌టి నుంచి రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి నుంచి రూ.90,870 కోట్లు చొప్పున వసూళ్లయ్యాయి. సెస్సుల రూపంలో మరో రూ.13,868 కోట్లు రాబడి వచ్చిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించిన గణంకాల్లో తెలిపింది. ఈ ఏడాది జనవరిలో అత్యధికంగా రూ.1.96 లక్షల కోట్లు వసూళ్లయిన విషయం తెలిసిందే.

తెలుగు రాష్ట్రాల్లోనూ వృద్ధి

గడిచిన నెలలో తెలంగాణ రాష్ట్రంలో జిఎస్‌టి వసూళ్లు 1 శాతం పెరిగి రూ.5,280 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే నెలలో రూ.5,211 కోట్ల జిఎస్‌టి వసూళ్లయ్యింది. ఇదే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,678 కోట్ల పన్నులు నమోదు కాగా.. గడిచిన ఫిబ్రవరిలో 4 శాతం పెరిగి రూ.3,817 కోట్లకు చేరాయి.

28 నగరాలకు విస్తరించిన ఆకాశ ఎయిర్

న్యూఢిల్లీ : దేశంలో తమ నెట్‌వర్క్‌ను 28 నగరాలకు విస్తరించినట్లు ఆకాశ ఎయిర్ తెలిపింది. ఏప్రిల్ 4 నుంచి బిహార్‌లోని దర్భంగాకు సేవలను ప్రారంభించనున్నట్లు పేర్కొంది. దీంతో హైదరాబాద్ నుంచి ఢిల్లీ వయా దర్భంగాకు డైరెక్ట్‌గా ప్రతీ రోజు విమానాలను నడపనున్నట్లు వెల్లడించింది. ఇకపై ఢిల్లీలో విమానం మారవలిసిన అవసరం ఉండదని పేర్కొంది. దేశవ్యాప్తంగా మెట్రో, ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాలకు కనక్టివిటీని మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నట్లు ఆ సంస్థ పేర్కొంది. దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలను శక్తివంతం చేయడానికి ఎయిర్ లైన్ నిబద్ధతతో ఉందని తెలిపింది.

ఆర్‌బిఐకి చేరని రూ.6400 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2000 నోట్లను ఉపసంహరించుకుని 20 నెలల పైనా అయినప్పటికీ.. ఇప్పటికీ దాదాపు 2 శాతం నోట్లు కేంద్ర బ్యాంక్‌కు చేరలేదు. దాదాపు రూ.6,471 కోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ తాజాగా తెలిపింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరాయి. 2023 మే 19న ఈ పెద్ద నోట్లను ఆర్‌బిఐ ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 7తో గడువు ముగియగా.. ఆ తర్వాత నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయల్లో మాత్రమే రూ.2 నోట్లను స్వీకరిస్తోంది.

ఎఎస్‌సిఐ, ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ జట్టు

ముంబయి : జూదం ప్రకటనల నుండి వినియోగదారులను రక్షించడానికి అడ్వర్టైజింగ్ స్టాండర్డ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ), ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ జట్టుకట్టినట్లు తెలిపాయి. ఇందుకు వీలుగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ (ఎఫ్ఐఎఫ్ఎస్), ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ (ఎఐజిఎఫ్), ఇ-గేమింగ్ ఫెడరేషన్ (ఇజిఎఫ్) సంస్థలు ఎఎస్‌సిఐతో ఒప్పందం కుదర్చుకున్నట్లు వెల్లడించాయి. బెట్టింగ్ ప్రకటనలపై పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించాలని పరస్పరం నిర్దేశించుకున్నట్లు పేర్కొన్నాయి.

ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ
पंजाब एण्ड सिंध बैंक (भारत सरकार का उपक्रम)
పంజాబ్ & సింధ్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
జోనల్ ఆఫీస్: #54-14-4సి/1, ఆర్ కె గల్లేరియా, 4వ ఫ్లోర్, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008. E-mail: zo.vijayawada@psb.co.in

పంజాబ్ & సింధ్ బ్యాంక్ నందలి పనిచేయని ఖాతాలు పునరుద్ధరించుకొనుట కొరకు
బహిరంగ విన్నపం

RBI వారి మార్గదర్శకాలు ప్రకారం, రెండు సంవత్సరాల కాలం నకు పైబడి ఖాతా నందు ఖాతాదారు ఎలాంటి లావాదేవీలు (ఫైనాన్స్/నాన్ ఫైనాన్స్) చేయని పక్షంలో సదరు సేవింగ్స్/కరెంట్ ఖాతా పనిచేయని ఖాతాగా పరిగణించబడుతుంది. ఖాతా పనిచేయకుండా లేదా ఖాతాలోని మొత్తం RBI DEA ఫండ్ నకు బదిలీ చేయకుండా నివారించుటకు ఖాతాను పనిచేసేటట్లు ఉంచుకోవలెను. ఖాతా పునరుద్ధరణ కొరకు ఖాతాదారులు KYC డాక్యుమెంట్లతో తమ బ్యాంకు శాఖను సందర్శించవలెను. పనిచేయని ఖాతాల పునరుద్ధరణ కొరకు పంజాబ్ & సింధ్ బ్యాంక్ 26 ఫిబ్రవరి 2025 నుండి 31 మార్చి 2025 వరకు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టినది. ఖాతాదారులు ఈ అవకాశం వినియోగించుకుని తమ పనిచేయని ఖాతాను పునరుద్ధరించుకోవలసినదిగా కోరుచున్నాము. వివరాలు కొరకు దయచేసి మా వెబ్ సైట్ https://punjabandsindbank.co.in చూడగలరు లేదా టోల్ ఫ్రీ నెంబరు 1800-419-8300 సంప్రదించగలరు / మీ బ్రాంచిని సందర్శించగలరు. **ఖాతా పునరుద్ధరణ కొరకు ఎలాంటి యాప్/పోర్టల్ ప్రవేశపెట్టలేదు. మీ OTP వివరాలను ఎవరికీ చెప్పవద్దు.**

జోనల్ మేనేజర్

ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ
पंजाब एण्ड सिंध बैंक (भारत सरकार का उपक्रम)
Punjab & Sind Bank (A Govt. of India Undertaking)
Zonal Office : # 54-14-4C/1, RK Galleria, 4th floor, Srinivasa Nagar, Bank Colony, Vijayawada-520008, E-mail: zo.vijayawada@psb.co.in

PUBLIC REQUEST FOR ACTIVATING INOPERATIVE ACCOUNTS IN PUNJAB & SIND BANK

As per RBI guidelines, a Saving/ Current Account shall be treated as inoperative if there are no 'customer induced transactions' (Financial /Non-Financial) in the account for a period of over two years. To prevent account from becoming inoperative or amount getting transferred to RBI DEA Fund it is required to keep the account operative. Customers can visit their Branch with KYC documents for activation of account. Punjab & Sind Bank has launched a nation wide campaign from 26th February to 31st March 2025 for activation of inoperative accounts. Customers are requested to make good use of this campaign and reactivate their inoperative accounts. For details please visit our website: **https://punjabandsindbank.co.in/** or contact our toll free number 1800-419-8300/visit your Branch. **No App / Portal is launched for activation of account. Do not share your OTP / detail with anyone.**

ZONAL MANAGER

సంపాదకీయం

రీబూట్!

సాంకేతికత, డిజిటల్ పరికరాలు అనివార్యమైన యుగంలో మనమున్నాం. స్క్రీన్‌లు మనిషి జీవితంపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. చిన్నారికి ఆకాశంలో చందమామను చూపించి గోరుముద్దలు తినిపించే తల్లులు... స్మార్ట్‌ఫోన్‌లో కార్టూన్‌లు చూపిస్తున్నారు. మన చుట్టూ వున్న వాస్తవిక ప్రపంచం కంటే... స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, వైఫై యాక్సెస్, ఇంటర్నెట్‌తో 24x7 వర్చువల్ ప్రపంచంతో కనెక్ట్ అయ్యే వుంటున్నాం. నెలల చిన్నారి నుంచి పండు ముదుసలి వరకూ స్మార్ట్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్న పరిస్థితి. కుటుంబంలోని నలుగురూ నాలుగు స్క్రీన్‌లలో వారికి నచ్చిన ప్రపంచంలో విహరిస్తున్నారు తప్ప పక్కనే వున్న వారిని పట్టించుకునే స్థితిలేదు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఫేస్‌బుక్‌లో రీల్స్, యూట్యూబ్‌లో షార్ట్స్, వాట్సప్‌లో చాటింగ్, మెసెంజర్‌లో మీటింగ్ సర్వసాధారణంగా మారింది. స్టేటస్‌లు, లైక్‌లు, షేర్‌లు, మెసేజ్‌లతో గంటలకొద్దీ కాలం ఆవిరైపోతోంది. మనం నష్టపోతున్న కాలాన్ని ప్రకటనల రూపంలో కార్పొరేట్ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. గతించిన కాలం తిరిగిరాదు. కరిగిపోతే గాని కాలం విలువ తెలియదు. 'మీరు చేయగలనని నమ్మినా, చేయలేనని నమ్మినా- మీ నమ్మకం నిజమౌతుంది' అంటారు హెన్రీఫోర్డ్. ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవడానికి, మనల్ని మనం రీబూట్ చేసుకోవడానికి 'జాతీయ అన్‌ప్లగ్గింగ్ దినోత్సవం' ఒక మార్గం.

'మీరు ప్రపంచంలో మార్పును చూడాలనుకుంటే, ముందుగా మీరు మారండి' అంటారు గాంధీజీ. ప్రకృతిలోని సౌందర్యాన్ని, సమాజంలోని బంధాలను ఆస్వాదించాలంటే, మానవ జీవితంలోని ప్రతి క్షణాన్నీ నిర్వచించే వర్చువల్ ప్రపంచం నుంచి డిస్‌కనెక్ట్ కావాలి. ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లను పవర్ ఆఫ్ చేసి, స్మార్ట్‌ఫోన్‌ను ఇంట్లోనే వదిలేసి... ప్రకృతిని అనుభవించండి. జనాలతో మమేకం కండి. ఏ పార్కులోనో కాసేపు గడపండి. ఎగిరే పక్షులను, చెట్లపైకి ఎక్కే ఉడుతలను, ప్రవహించే నీటి సవ్వడిలోని సంగీతాన్ని ఆస్వాదించండి. సూర్యోదయంలోని లేలేత కిరణాల వేడిని, సూర్యాస్తమయంలోని అద్భుత సౌందర్యాన్ని అనుభవించండి. పిల్లలతో కాసేపు ఆడుకోండి. స్నేహితులతో కలిసి కప్పు కాఫీ తాగండి. కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి. వాటిని కూడా పుస్తకంలోని బొమ్మలాగో, యూట్యూబ్ వీడియోలాగో చూడకండి. మీ డిజిటల్ పరికరాలు అన్‌ప్లగ్గింగ్ వల్ల కొన్ని మెయిల్స్, వాట్సప్ స్టేటస్‌లు చూడలేకపోవచ్చు. ఆన్‌లైన్ మిత్రుల సందేశాలకు జవాబు ఇవ్వలేకపోవచ్చు. కానీ, వాస్తవిక ప్రపంచంలో అసలైన స్నేహితులతో మనస్ఫూర్తిగా గడపగలుగుతారు. కుటుంబ బంధాలను కొత్తగా చూడగలిగే సమయం దొరుకుతుంది. ఒక్కరోజైనా వర్చువల్ ప్రపంచం నుంచి బయటపడి... ఒరిజినల్ ప్రపంచంలో బతకమని, బతికి చూడమని చెప్పడానికే ప్రతి ఏడాది మార్చి 7న 'అన్‌ప్లగ్గింగ్ డే' జరుపుకుంటున్నారు. 24గంటల తర్వాత దైనందిన జీవితంలో అన్‌ప్లగ్ చేసిన క్షణాలను ఏకీకృతం చేయడానికి మనల్ని ప్రేరేపిస్తుంది.

ఇదంతా సాంకేతికతను, డిజిటల్ పరికరాలను వదిలేయాలని కాదు. వాటిని అవసరం మేరకు పరిమితంగా ఉపయోగించుకోవాలి. డిజిటల్ అలవాట్లు పిల్లల అభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. నిద్రలేమికి కారణమౌతాయి. కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలను క్షీణింపజేస్తాయని పలు అధ్యయనాలు చెప్తున్నాయి. 'మీరు మీ భవిష్యత్‌ను మార్చలేరు. కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు. కాబట్టి, మీ అలవాట్లే... మీ భవిష్యత్‌ను మారుస్తాయి' అంటారు అబ్దుల్ కలామ్. జీవితంలోని స్తబ్దతను మాయం చేసి, మన ప్రియమైనవారితో, మన చుట్టూ వున్న ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవడానికి ఈ రోజు ఉపయోగపడుతుంది. చాలామంది జీవితంలో అత్యుత్తమ క్షణాలు తరచుగా ఆఫ్‌లైన్‌లో వున్నప్పుడు అనుభవించినవే అయివుంటాయి. కనుక ఈ రోజు శాశ్వత మార్పునకు ఉత్ప్రేరకం కావాలి. 'నువ్వు సూర్యుడిలా ప్రకాశించాలనుకుంటే... ముందు సూర్యుడిలా మండటానికి సిద్ధపడాలి' అంటారో శాస్త్రవేత్త. మన సమయాన్ని, మన దృష్టిని, చివరికి మన జీవితాలను తిరిగి పొందాలి. ప్రకృతితో తిరిగి అనుసంధానం కావడానికి, సహజమైన జీవితాన్ని జీవించడానికి అన్‌ప్లగ్ చేద్దాం. జీవితాన్ని రీబూట్ చేసుకుందాం..!!

మహనీయుల మాట

చదువుకున్న పౌరులు లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు. కట్లు తెంపుకోవడానికి కత్తి లాంటి ఆయుధం చదువొక్కటే.

- నెల్సన్ మండేలా

దక్షిణాది మెడపై సీట్ల కోత కత్తి

విశ్లేషణ

తెలకపల్లి రవి

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వాల పుణ్యమే. దేశ భవిష్యత్తుకూ రాజకీయ గమనానికి సంబంధించిన కీలకాంశాలపై కూడా పారదర్శకంగా సమగ్రంగా చర్చ లేకుండా ఏకపక్ష నిర్ణయాలు రుద్దడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ప్రతి అడుగులోనూ స్వప్రయోజనాల కోసం ప్రజాస్వామిక పద్ధతులకు తిలోదకాలిచ్చి అంతా గుప్పిట్లోకి తీసుకోవడం సర్కారు విధానంగా వుంది. రాష్ట్రాల హక్కులపై దాడి చేయడం, అంతకంతకూ అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి దారితీయడం దీని లక్షణంగా వుంది. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరుగుతున్నట్టు నమ్మించడానికి చాలా ప్రయత్నాలు జరుగుతుంటాయి. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఈ వలయంలో చిక్కి సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ ఈ ముఖ్యమంత్రులు విమర్శ చేస్తున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 5న దీనిపై ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. దానిపై హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ హామీని విశ్వసించడానికి నిరాకరిస్తూ అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని గట్టిగా కోరారు. ఇది దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రగా ఆరోపించారు కూడా. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానించారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో సహా తను అనుకున్నవే చేసుకుపోయే మోడీ-షా ద్వయం తీరు తెలిసిందే గనక ప్రతిపక్షాలు తేలిగ్గా ఊరుకోవడానికి సిద్ధంగా లేవు.

నిజం చెప్పాలంటే నిధుల కేటాయింపులోనూ హిందీ భాషను రుద్దడంలోనూ కూడా ఇదే వైరుధ్యం ప్రత్యక్షమవుతున్నది. అందుకే దీన్ని కేవలం ఎన్నికల సీట్ల సమస్యగా చూడటం పొరబాటవుతుంది. భారతదేశ సమైక్యత, సమతుల్యతను కాపాడుకోవడం రాష్ట్రాల హక్కులను సమాఖ్య రాజ్యాంగానుసారం కాపాడటం ఇందులో దాగి వున్నాయి. సీట్లు పైనే పెంచి దక్షిణాదికి గొర్రె తోకగా వుంచేట్టయితే అప్పుడు సమైక్యతా భావనకే విఘాతం కలుగుతుంది. విధాన నిర్ణయాలలోనూ సమతుల్యత దెబ్బ తింటుంది. ఇంకా మహిళల రిజర్వేషన్ కోసం సీట్ల పెంపు, లేదంటే జనాభా ప్రకారం పెంపు వంటి చర్యలు చేపడితే మరింత పకడ్బందీగా అడుగులు వేయవలసి వుంటుంది. దేశమంతటా ఒక ప్రధాన చర్చగా మారిన ఈ అంశంపై కేంద్రం విజ్ఞతతో నిర్ణయం తీసుకుని దేశ సమైక్యతను సమాఖ్య సూత్రాలనూ కాపాడవలసి వుంటుంది. లేకపోతే ఇది పెద్ద పోరాటంగా మారడం అనివార్యమే అవుతుంది.

జనాభా సమస్య నేపథ్యం

సార్వత్రిక వయోజన ఓటింగు ప్రాతిపదికన నడిచే ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగానికి పునాదిగా వుంది. అందుకు అనుగుణంగానే రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు తీయడం, మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయడం జరగాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాలలోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఇతర ప్రభావాలున్నా 1976 వరకూ అలా జరిగింది. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రాలలో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. కనుకనే సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. ఈలోగా రాష్ట్రాల వారీగా అందులోనూ ఉత్తర దక్షిణ భారతీయ జనాభాలో హెచ్చుతగ్గుల తేడాలు సమస్యకు దారితీశాయి. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ముందంజ వేశాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. ఇతర మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. 2011-2021 మధ్య వీటి మధ్య జనాభా తేడాలలో సమత్వం రాలేదని మాజీ ఎన్నికల ప్రధానాధికారి ఓ.పి.రావత్ ఒక సందర్భంలో చెప్పారు. ఫలితంగా హిందీ రాష్ట్రాలు మరింత ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది.

రెండు విధాల అన్యాయం

అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ ప్రక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.

ఎ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి. దేశ వ్యాపితంగా చూస్తే అది అయిదో స్థానంలో వుంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11 వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా వుంది. జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యు.పి వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు జనాభా తగ్గింపునకు కృషి చేయనందుకు బహుమానమా అని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. సీట్లు తగ్గవని మాత్రమే అమిత్ షా హామీ ఇస్తున్నారు గానీ అవతలివైపున పెరుగుదల ఏ స్థాయిలో వుండేది చెప్పడం లేదు. ఒకే నిష్పత్తి సూత్రం పాటిం చి సీట్ల సంఖ్య పెంచినా దక్షిణాదికి పెరుగుదల స్వల్పమే అవుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. కేరళకు 20లో ఆరు నుంచి ఎనిమిది కోల్పోవలసి రావచ్చంటున్నారు. అదే ఉత్తరప్రదేశ్‌కు 80 నుంచి 91కి చేరతాయి. బీహార్‌కు పది పెరగ్గా ఎం.పి, రాజస్థాన్‌కు కూడా గణనీయమైన పెరుగుదల వుంటుంది.

1977లో సగటున ఒక్కో ఎం.పి 10.11 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహించేవారు. సగటు ఓటర్ల సంఖ్య నియోజకవర్గానికి ఎంత వుండాలనేదానిపై నిషేధమేమీ లేదు. ఉదాహరణకు ఇప్పుడు కూడా అదే తరహాలో 10.11 లక్షల మందికి ఒకరి చొప్పున నిర్ణయించేట్టయితే ప్రస్తుత జనాభా ప్రకారం 1400 మంది లోక్‌సభ సభ్యులవుతారు. ఆ ప్రకారం యు.పి, బీహార్‌ల సభ్యుల సంఖ్య మూడంతలు పెరుగుతుంది. తమిళనాడు, కేరళ వంటివి రెండింతలే పెరుగుతాయి. కొత్త పార్లమెంటులో 888 మంది సభ్యులకు చోటు కల్పించారు. కనుక పాత నిష్పత్తి ఫార్ములా చెల్లుబాటు కాదు. ఇదేగాక మరో సమస్య కూడా వుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినప్పుడు వారికి రిజర్వు చేసిన మూడో వంతు స్థానాలను అదనంగా కలపాలని తీర్మానించారు. కనుక ఈ రెండు కోణాల్లోనూ సీట్ల సంఖ్య పెంచడమనేది కూడా కీలకాంశంగా వుంటుంది. దీనికి సహేతుకమైన పరిష్కారం కావాలంటే జనాభా దామాషాతో పాటు ఇతర ప్రోత్సాహక సూచికలు కూడా నిర్ణయించాలి.

భాష, నిధుల సమస్య

సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్ని పాచికలు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది. కర్ణాటక మినహా ఇతర చోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి వుంటున్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేస్తే దానికి రాజకీయంగా నెత్తిన పాలు పోసినట్టవుతుంది. కనుకనే లోపాయికారిగా ఈ విషయంలో మోడీ-షా ద్వయం ఏ పథకాలు రచిస్తున్నదీ తెలియదు. జనాభా ఎక్కువగా వుండటానికి చారిత్రిక కారణాలున్నాయి గనక ఆ ప్రాతిపదికన ఉత్తరాదికి తగ్గించడం సరికాదని ఆ పార్టీని బలపర్చేవారు వాదిస్తున్నారు. ఉత్తరాది నుంచి శ్రామికులు వచ్చి చౌకగా పనిచేయడం వల్లనే తమిళనాడు సంపద పెరిగిందని కూడా వారు వితండ వాదన చేస్తున్నారు. ఇప్పటికే స్వంత మెజార్టీ కోల్పోయిన బిజెపి రేపు మరింత తగ్గిపోకుండా ఉత్తరాది రాజకీయం నడుపుతున్నదా అని రాజకీయ పరిశీలకులు సందేహిస్తున్నారు. నిజం చెప్పాలంటే నిధుల కేటాయింపులోనూ హిందీ భాషను రుద్దడంలోనూ కూడా ఇదే వైరుధ్యం ప్రత్యక్షమవుతున్నది. అందుకే దీన్ని కేవలం ఎన్నికల సీట్ల సమస్యగా చూడటం పొరబాటవుతుంది. భారతదేశ సమైక్యత, సమతుల్యతను కాపాడుకోవడం రాష్ట్రాల హక్కులను సమాఖ్య రాజ్యాంగానుసారం కాపాడటం ఇందులో దాగి వున్నాయి. సీట్లు పైనే పెంచి దక్షిణాదికి గొర్రె తోకగా వుంచేట్టయితే అప్పుడు సమైక్యతా భావనకే విఘాతం కలుగుతుంది. విధాన నిర్ణయాలలోనూ సమతుల్యత దెబ్బ తింటుంది. ఇంకా మహిళల రిజర్వేషన్ కోసం సీట్ల పెంపు, లేదంటే జనాభా ప్రకారం పెంపు వంటి చర్యలు చేపడితే మరింత పకడ్బందీగా అడుగులు వేయవలసి వుంటుంది. దేశమంతటా ఒక ప్రధాన చర్చగా మారిన ఈ అంశంపై కేంద్రం విజ్ఞతతో నిర్ణయం తీసుకుని దేశ సమైక్యతను సమాఖ్య సూత్రాలనూ కాపాడవలసి వుంటుంది. లేకపోతే ఇది పెద్ద పోరాటంగా మారడం అనివార్యమే అవుతుంది.

సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్ని పాచికలు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది. కర్ణాటక మినహా ఇతర చోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి వుంటున్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేస్తే దానికి రాజకీయంగా నెత్తిన పాలు పోసినట్టవుతుంది. కనుకనే లోపాయికారిగా ఈ విషయంలో మోడీ-షా ద్వయం ఏ పథకాలు రచిస్తున్నదీ తెలియదు. జనాభా ఎక్కువగా వుండటానికి చారిత్రిక కారణాలున్నాయి గనక ఆ ప్రాతిపదికన ఉత్తరాదికి తగ్గించడం సరికాదని ఆ పార్టీని బలపర్చేవారు వాదిస్తున్నారు. ఉత్తరాది నుంచి శ్రామికులు వచ్చి చౌకగా పనిచేయడం వల్లనే తమిళనాడు సంపద పెరిగిందని కూడా వారు వితండ వాదన చేస్తున్నారు. ఇప్పటికే స్వంత మెజార్టీ కోల్పోయిన బిజెపి రేపు మరింత తగ్గిపోకుండా ఉత్తరాది రాజకీయం నడుపుతున్నదా అని రాజకీయ పరిశీలకులు సందేహిస్తున్నారు.

నివాళి

ఆకలి పోరాటం!

ఆత్మారాముణ్ణి చల్లబర్చడానికి
వాళ్ళది నిత్యం ఆత్మహత్యే!
బతుకుబండి లాగడానికి గుండెలు
బండలు చేసుకోవడమే శ్రమైకజీవన విషాదం!
గాల్లో నీటిలో అగ్నిలో ఆకాశంలో భూగర్భంలో
పంచభూతాల సాక్షిగా
వెళ్లినచోట మృత్యుఘంటికలు మోగుతున్నా
ఓరకంట వింటూనే ఓర్పు వహించాల్సిన స్థితి
ప్రమాదాలతో పక్కనే పరిచయం చేసికొంటూ
పనిలో లీనమవక తప్పని దుస్థితి
అదాటున పట్టు తప్పినా కట్టు జారినా
అంచనా తలకిందులైనా
అవకాశం ఆకస్మికంగా మూసుకుపోయినా
సహాయకుడు నిస్సహాయుడైనా..
కిందపడి పైకిపోవటమో
గాలి ఆడక ఆట ముగియడమో
నీట మునిగి గాల్లో కలసిపోవడమో
భూగర్భాల్లో కన్నవాళ్ళకు గర్భశోకం
మిగిల్చి కాలగర్భంలో కల్సిపోవడమో
నిప్పు దగ్గర నిజం మరిచి తప్పు చేయడమో
తప్పు ఎవరిదైనా మూల్యం జీవితమే
అన్నది తథ్యం!
రవ్వంత పొరపాటుకే నమ్ముకున్నోళ్ళి నట్టేట
ముంచక తప్పని నిత్య జీవన ఆకలి
పోరాటమిది!
(శ్రీశైలం ఎడమఒడ్డు కాలువ సొరంగ
ప్రమాదంలో మరణించిన, ఉత్తరాఖండ్‌లో
మంచుచరియల్లో కూరుకుపోయిన
కార్మిక సోదరులకు నివాళి)

- భీమవరపు పురుషోత్తమ్, రాజమహేంద్రవరం, సెల్ : 9949800253

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

ప్రభుత్వ విద్య పీక నులుముతున్న గుజరాత్

వ్యాసం

సత్యేష లెయువా,
గుజరాత్ నుండి ఎస్.ఎఫ్.ఐ కేంద్ర కమిటీ సభ్యులు.

నితీష్ నారాయణన్,
ఎస్.ఎఫ్.ఐ అఖిల భారత ఉపాధ్యక్షుడు.

గుజరాత్ పాఠశాలలకు సంబంధించి బిజెపి ప్రభుత్వం స్వయంగా అసెంబ్లీలో సమర్పించిన గణాంకాలపై చర్చించాల్సి వుంది. ఈ గణాంకాల ప్రకారం 1,606 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని తెలుస్తోంది. అంటే ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు విద్యార్థులకు అన్ని సబ్జెక్టులను ఒక్క ఉపాధ్యాయుడే బోధిస్తున్నారు. బోధనతో పాటు, పాఠశాల నిర్వహణ బాధ్యత కూడా ఆ ఉపాధ్యాయుడే చూడాలి. అక్కడ 2022లో ఏకోపాధ్యాయ పాఠశాలలు 700. ఇవి ఒక సంవత్సరంలోనే రెట్టింపు కంటే ఎక్కువ అయ్యాయి. గుజరాత్‌లో ప్రభుత్వ విద్య క్షీణతను అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలు చాలు.

విద్యా రంగాన్ని అత్యంత వేగంగా పూర్తిగా ప్రైవేటీకరిస్తున్న రాష్ట్రం గుజరాత్. వరుస బిజెపి ప్రభుత్వాలు గవర్నమెంట్ పాఠశాలలను నాశనం చేస్తున్నాయి. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలను పణంగా పెడుతున్నాయి. లక్షలాది మంది పేదలకు నిలయమైన భారత్ లాంటి దేశంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేం. మన దేశంలో పెరుగుతున్న ఆర్థిక, సామాజిక అసమానతలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలలో ఒకటి-అందరికీ అత్యంత నాణ్యత, అనువైన సౌకర్యాలు కలిగిన విద్యావకాశాలను అందించడం. కానీ పైన చెప్పుకున్న అసమానతలు అత్యంత తీవ్రంగా పెరుగుతున్న గుజరాత్‌లో పాఠశాల విద్య ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గుజరాత్‌లోని పాఠశాలల్లో 19 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారిక రికార్డులు తెలియచేస్తున్నాయి. దేశంలోకెల్లా అతి తక్కువ సంఖ్యలో ఉపాధ్యాయ నియామకాలు జరుగుతున్న రాష్ట్రాల్లో గుజరాత్ ఒకటి. అందువల్ల, విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి దారుణంగా ఉంది. గుజరాత్ ప్రభుత్వం పాఠశాలల విలీనం పేరుతో 5,223 స్కూళ్లను మూసివేస్తున్నట్లు 2000 సంవత్సరంలో ప్రకటించింది. వారు దానిని వేగంగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ విద్య నుండి గుజరాత్ ప్రభుత్వం పూర్తిగా వైదొలుగుతున్నదని ఈ సంకేతాలన్నీ తెలియ చేస్తున్నాయి.

దేశవ్యాప్తంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేసే 'అసర్ నివేదిక 2024' ప్రకారం, గ్రామీణ గుజరాత్‌లోని ప్రతి ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో ఒకదానికి నీటి కొరత ఉంది. పావు వంతు బడుల్లో మరుగుదొడ్లు లేవు. సగానికి పైగా పాఠశాలలకు విద్యుత్ లేదా కంప్యూటర్ సౌకర్యాలు లేవు. చాలా స్కూళ్లు సింగిల్ రూమ్ లేదా సురక్షితం కాని భవనాల్లో నడుస్తున్నాయి. ఇక విద్య నాణ్యత విషయానికి వస్తే ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. మూడవ తరగతి చదువుతున్న పిల్లల్లో డెబ్బై నాలుగు శాతం మందికి రాయడం రాదనే దిగ్భ్రాంతికరమైన గణాంకాలను కూడా ఆ నివేదిక తెలియచేస్తున్నది. ఐదవ తరగతికి చేరుకున్న విద్యార్థులలో 54 శాతం మంది, ఎనిమిదవ తరగతిలో 24 శాతం మంది విద్యార్థులకు రాయడం రాదు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉండటం వల్ల, గుజరాత్‌లోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ సంస్థలకు పంపవలసి వస్తోంది.

గుజరాత్‌లో పదవ తరగతి కూడా పూర్తి చేయకుండానే పాఠశాలలను వదిలి వెళ్తున్న పిల్లల సంఖ్య ఆందోళనకరంగా ఉంది. 2014లో దాదాపు 17 లక్షల మంది విద్యార్థులు మొదటి తరగతిలో చేరారు. కానీ వారిలో 10 లక్షల 50 వేల మంది మాత్రమే పదవ తరగతికి చేరుకున్నారు. బిజెపి ప్రభుత్వం గుజరాత్‌ను 6.5 లక్షలకు పైగా పిల్లలు తమ పాఠశాల విద్యను కూడా పూర్తి చేయలేని రాష్ట్రంగా మార్చింది. మొదటి తరగతిలో చేరిన ముగ్గురు పిల్లలలో ఒకరు మాత్రమే కనీసం ప్లస్ టూ వరకు చదువుతున్నారు. గుజరాత్‌లో బడి మానేసిన పిల్లల రేటు జాతీయ సగటు కంటే చాలా ఎక్కువ.

కానీ ఈ దయనీయమైన ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం కోల్పోయి తమ పిల్లలను ప్రైవేట్ విద్యా సంస్థలలో చేర్పించేవారు

ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో చూద్దాం. ఇటీవల గుజరాత్‌లోని సూరత్‌లో ప్రైవేటు విద్యాసంస్థలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థిని ఫీజు చెల్లించలేక ఆత్మహత్య చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో తమ కుమార్తెకు సగటు నాణ్యమైన విద్య కూడా లభించదని, తల్లిదండ్రులు ఆమెను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించాల్సి వచ్చింది. రోజువారీ కార్మికులుగా, వారు తమ కుమార్తె ఫీజును సకాలంలో చెల్లించడానికి అవసరమైన డబ్బును ఏర్పాటు చేసుకోలేకపోయారు. కొద్ది నెలల క్రితం మరో విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడనే వార్తలు కూడా వెలువడ్డాయి. భారతదేశంలో అత్యల్ప వేతనాలు ఉన్న రాష్ట్రాలలో గుజరాత్ మొదటి స్థానంలో ఉందని కూడా గుర్తుంచుకోవాలి. 2022లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, కేరళలో ఒక భవన నిర్మాణ కార్మికుడు రోజుకు రూ.837 వేతనం సంపాదిస్తాడు. అయితే గుజరాత్‌లో ఇది కేవలం రూ.296 మాత్రమే. వ్యవసాయ, వ్యవసాయేతర ఉపాధి విషయంలో కూడా ఇదే పరిస్థితి. అంత తక్కువ ఆదాయం కలిగిన తల్లిదండ్రులకు, తమ పిల్లల స్కూల్ ఫీజులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్‌లోని కాయకష్టం చేసుకుని బతికేవారు తమ పిల్లలను ప్రాథమిక సౌకర్యాలు లేని, అక్షరాలు కూడా నేర్పించలేని పాఠశాలలకు పంపడమా లేదా ఫీజులు చెల్లించలేని కారణంగా వారి పిల్లల చదువును ముగించడమా అనే రెండింటిలో ఒకదాన్ని ఎంచుకోవలసి వస్తున్నది.

గుజరాత్‌లో అమలు చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విద్యా వ్యవస్థను...జాతీయ విద్యా విధానం (ఎన్.ఇ.పి) ద్వారా దేశమంతటా వ్యాప్తి చేయడమే మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. **/'దేశాభిమాని' సౌజన్యంతో/**

జనవాక్యం

మూఢనమ్మకాలు పెంచుతున్న మాధ్యమాలు

శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రపంచం దూసుకుపోతున్నది. అందులో భాగమే టీవి చానళ్లు, పత్రికలూ. ఎప్పటికపుడు వార్తలు అందించేదానికి, ప్రజలను చైతన్యం చేసేందుకు పత్రికలూ రేడియోలు, టీవి చానళ్లు ఏర్పడ్డాయి. అయితే ఆ బాధ్యతను మరిచి ప్రజలను మూర్ఖులుగాను, మూఢనమ్మకాలలో మునిగిపోయే విధంగాను పనిచేసేవి పెరిగాయి. టీవి, రేడియో, చానళ్లు పెడితే చాలు. శుక్లాం భరధరాలు, సుప్రభాత శృంగారాలు, జాతకాలు, వాస్తు సంఖ్యాశాస్త్రాలు, భక్తి. ఇవి తప్ప వేరేవేవీ లేనట్లుగా ప్రసారం చేస్తున్నాయి. దొంగబాబాలు, బాబాల ప్రవచనాలు ప్రసారం చేయటంలో ముందుంటున్నాయి. పేరు మార్చుకుంటే జీవితాలు బాగుపడతాయంటూ కొంతమంది, మేమిచ్చిన రుద్రాక్షలు ధరిస్తే కోటీశ్వరులౌతారని, రంగురాళ్లకు మహత్యముందని వేళ్ళకు రంగురాళ్లు ధరించమనీ...శాస్త్రీయ జ్ఞానం ద్వారా కనుగొన్న ప్రసార సాధనాలు ప్రజలను అజ్ఞానంలో ముంచుతున్నాయి. అంతేకాదు. వందడుగులైనా, రెండొందల అడుగులైనా విగ్రహాలను మనిషి తయారు చెయ్యాల్సిందే. వాటికి ఏదో మహిమలున్నట్లు పూజారివర్గం ప్రచారం. ఎటుపోతున్నాం మనం? కొన్ని టీవి ఛానళ్ళ వారు ఇంకొంచం ముందుకుపొయ్యి వారే భక్తి పెంచేందుకు 'భక్తి' చానళ్లను మొదలు పెడుతున్నారు. శాస్త్రీయ ఆలోచనను చంపేందుకు కంకణం కట్టుకున్నారా ఏంటి? అందుకే వీటికి అనుమతులు ఇవ్వకూడదు. సైన్సును పెంచేవాటికే అనుమతులు ఇవ్వాలి. డబ్బుందికదాని ప్రజలను చైతన్యరహితులుగా చెయ్యకూడదు. ప్రభుత్వం కూడా ఆలోచించాలి. రాజ్యాంగం ఆర్టికల్ 51ఎ (హెచ్)లో రాసుకున్న సూత్రాలను అమలుపరచేవిధంగా ఉండాలి. కనుక భక్తి చానళ్లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకూడదు.

- నార్నె వెంకట సుబ్బయ్య.

హామీలన్నీ అమలు చేస్తాం

● రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం ఆమె సోమందేపల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాగెచెరువులో రూ. 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ అమల్లో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు. అన్నదాత పథకాన్ని కూడా జూన్‌లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సోమందేపల్లిలో టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఇందులో మహిళలంతా పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి సూచించారు. త్వరలో రేషన్ కార్డులు, ఆటోలు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతులకు, బీసీలకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారన్నారు. వైఎస్ జగన్‌లా చంద్రబాబు నాయుడు మాట తప్పే మనిషి కాదన్నారు. జగన్ అధికారంలో ఉనన్ని రోజులూ కనీసం కాలువల్లో తట్ట మట్టి కూడా వేయలేదని విమర్శించారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. 17
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
R.P. No. 26 of 2024 in OA No. 105 of 2020

Union Bank of India (e-Andhra Bank), Main Branch, Eluru Road, Gudivada, Krishna District.

Versus
Mr. Vegesna Raghu Varma Raju & others

To
(CD 1) Mr. Vegesna Raghu Varma Raju, S/o Sri Durga Raju, D.No.1-154, Main road, Doddipatla, Kaikaluru, Krishna District.
(CD 2) Mr. Kamumuri Kasi Raju, S/o Mr. Krishnamraju, D.No.4-56. Main Road, Aibhimavaram, Akiveedu, West Godavari District-534235.
(CD 3) Mr. Nerella Venkata Rama Mohana Rao, S/o. Sri Ramulu, D.No. 17-743, Chilukurivari Street, Akiveedu, West Godavari District-534235.

Whereas in execution of Recovery Certificate dated **31.01.2024** in O.A.No.105 of 2020 for **Rs.73,67,167/-** with future interest **@10.20%** p.a. with quarterly rests from 30.01.2020 till realization minus Rs.7,800/- (as per PS recorded on 09.05.2023) forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the certificate Debtors/Defendants above named, are hereby informed that on or after 15th day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY - SCHEDULE "B"

Property covered under registered title deed No.5175/2012 dated 29.10.2012 of SRO, Gunupudi, Bhimavaram, West Godavari District. All that part and parcel of the property in West Godavari district, Gunupudi sub registry, Gunupudi village and gram panchayat covered under RS No.651/2 within the limits of Bhimavaram Municipality measuring an extent of Ac 0.80 cents situated within the following boundaries: **East:** Kali Satyanarayana, **South:** SP Acharyulu, **West:** Property under RS No.652/2, **North:** P.Srinivasarao.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 28th January 2025)

(B.N.S.V.S.K.BANGARRAJU).
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. 17
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
R.P. No. 156 of 2024 in OA No. 338 of 2020

Union Bank of India (e-Andhra Bank), Main Branch, Eluru Road, Gudivada, Krishna District.

Versus
Mrs. Kodali Vindhya Rani

To
(CD) Mrs. Kodali Vindhya Rani, W/o late Arjun Rao, D.No.10/104-D4, Rajendranagar, Krishna District-521301.

Whereas in execution of Recovery Certificate dated **22.02.2024** in O.A.No.338 of 2020 for **Rs.1,18,36,477/-** with future interest **@ 10.20%** p.a. compounded with quarterly rests from 09.03.2020 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the certificate Debtors/Defendants above named, are hereby informed that on or after 15th day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY - SCHEDULE "B"

Property covered under registered title deed no.1082/2011, Dated: 14-03-2011 of SRO, Gudivada, Krishna District-521301. All that part and parcel of the property in Krishna District, Gudivada sub registry. Gudivada Mandal, Gudivada village covered under RS No.11/1, total extent of Ac 1.93 cents or Ha 0.772 land comprising following two parts: **Part 1:** An extent of Ac 1.13 cents within the following boundaries: **East:** Property of P.Thatayya and others, **South:** Property of M Satyanarayana and others, **West:** Property of K Nageswara Rao and others including Part 2, **North:** Property of S Rambabu and others, **Part 2:** An extent of Ac 0.80 cents within the following boundaries: **East:** Part 1 above, **South:** Property of Sammeta Koteswara Rao, **West:** Property of Aasirwadam Panthulu and others, **North:** Panta Bodi.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 28th January 2025)

(B.N.S.V.S.K.BANGARRAJU).
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.O.A/1130/2023
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of the Debt Recovery Tribunals (Procedure) Rule, 1993

State Bank of India (SMEC), Arundelpet, Guntur, Rep. by its Manager & authorised signatory ... Applicant
Vs
M/s. DSR Digital Electronics and another

To,
1. **M/s. DSR Digital Electronics, Rep. by its Prop : Danaboyina Sreenivasa Rao,** D.No.6-21-19, 8/2, 3rd Floor, Arundelpet, Guntur-522002.
2. **Danaboyina Sreenivasa Rao, S/o. Gangadhar Rao, Prop : M/s. DSR Digital Electronics,** D.No.6-3-54, 3/1, Arundelpet, Guntur-522002.

Defendants

SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION

WHEREAS, **Case No.OA/1130/2023** was listed before Hon'ble Presiding Officer/Registrar on **23-04-2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.26,55,475.53 Ps** (application along with copies of documents etc. annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under:

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

you are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **23-04-2025 at 10.30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this tribunal on this date: **27/02/2025**

Signature of the Officer Authorised to issue summons
Assistant Registrar, Debts Recovery Tribunal, Visakhapatnam

మానసిక రుగ్మతలను అధిగమించేలా వైద్యపరిజ్ఞానం

● మానసిక వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షురాలు సవిత మల్హోత్రా

సదస్సును ప్రారంభిస్తున్న సవిత మల్హోత్రా, తదితరులు

ప్రజాశక్తి - అనంతపురం

మానసిక రుగ్మతలను అధిగమించేలా ప్రస్తుత వైద్య పరిజ్ఞానం అభివృద్ధి చెందడం శుభపరిణామం అని మానసిక వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షురాలు డా॥సవిత మల్హోత్రా తెలిపారు. అనంతపురం నగరంలోని ఆర్ కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజులపాటు జరిగే జాతీయస్థాయి మానసిక వైద్యుల నిరంతర వైద్య విద్య సదస్సు శనివారం ప్రారంభమైంది. అనంతపురం సైకియాట్రిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సుకు మానసిక వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ సవిత మల్హోత్రా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక, పాండిచ్చేరి, ఢిల్లీ, ఉత్తర భారతదేశం నుంచి 300 మందికి పైగా మానసిక వైద్యులు హాజరయ్యారు. సదస్సులో మానసిక వైద్యంలో వచ్చిన అత్యాధునిక వైద్య చికిత్సలు, ఆధునిక వైద్య విధ్యలు, మానసిక శాస్త్రంలో పరిశోధనలపై దేశంలోనే ప్రముఖ సైకియాట్రిస్టులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డా॥మల్హోత్రా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానసిక రుగ్మతలను అధిగమించేందుకు వైద్య పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మానసిక ప్రశాంతత పొందటానికి వైద్యరంగంలో అనేక కొత్త అంశాలు ముందుకు వచ్చాయన్నారు. ఈ సంవత్సరం అత్యుత్తమ మానసిక వైద్యుల సంఘం విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ పురస్కారం రావడానికి అనంత జిల్లాలో అనంతపురం సైకియాట్రిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ప్రపంచ ఆత్మహత్యల నివారణ సదస్సులు, ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాలు, నిరంతర వైద్య విద్యా సదస్సులు, వివిధ వైద్య కళాశాలలకు స్వయంగా వెళ్లి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం లాంటి అంశాలు దోహదపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకియాట్రిస్టులు డాక్టర్ టిపి.సుధాకర్, డాక్టర్ ఎస్‌వి.రమణారావు, డాక్టర్ జగదీష్, డాక్టర్ రఘురాం, డాక్టర్ వికాస్ మీనన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జివిఎస్.మూర్తి, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డాక్టర్ శరత్చంద్ర, డాక్టర్ రాధికా రెడ్డి, విశిష్ట అతిథులుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్.వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

ఏప్రిల్ 6 నుంచి 'ఒంటిమిట్ట' బ్రహ్మోత్సవాలు

● 11న సీతారాములకల్యాణం
● ఏర్పాట్లు పరిశీలించిన టిటిడి ఇఒ, కలెక్టర్

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఏప్రిల్ 6 నుండి15 వరకు ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారని, అదే నెల 11న నిర్వహించబోయే శ్రీ సీతారాముల కల్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాటు చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధితాధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక టిటిడి కల్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో టిటిడి ఇఒ జె. శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడుతో కలిసి ఒంటిమిట్ట కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టిటిడి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారని చెప్పారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా, టిటిడి అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశమున్నందున అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా టిటిడి, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉమ్మడి కడప జిల్లాల నుంచి బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కడప, రాజంపేట, రాయచోటి వైపు నుంచే ఆర్‌టిసి బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాల నుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. ఉచిత బస్సుల సౌకర్యంపై ఎప్పటికప్పుడు సమాచారం తెలియచేయాలన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు. టిటిడి ఇఒ మాట్లాడుతూ ఈనెల చివరి నాటికి ఒంటిమిట్ట రామాలయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, కల్యాణ వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. కడప జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ప్రతి 15 రోజు లకోసారి పనుల ప్రగతిని సమీక్షిస్తానని చెప్పారు. ఇఒ మాట్లాడుతూ... సీతారాముల కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా నిర్వహించే కల్యాణానికి లక్ష మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో టిటిడి అధికారులు, కడప జిల్లా అధికారులు సమన్వ యంతో పనిచే యాలని సూచించారు. కడప జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్ మాట్లాడుతూ పటిష్ట బారికే డింగ్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొర పాటుకు కూడా అవకాశం లేకుండా ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజ యవంతం చేసేం దుకు కృషిచేస్తామన్నారు. కార్యక్ర మంలో కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్‌డిఎ , మెప్మా పీడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మా రావు, టూరిజం అధికారి సురేష్ , డిఎంహెచ్ఒ డా.నాగరాజు, డిపిఒ రాజ్యలక్ష్మి, ఆర్‌టిసి ఆర్ఎం ప్రసాద్ రెడ్డి, టిటిడి పిఆర్ఒ రవి, సమాచార శాఖ ఏడీ వేణుగోపాల్ రెడ్డి, టిటిడి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఇఒ,జెఇఒ

ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా కలెక్టర్ శ్రీధర్, చెరుకూరి, ఎస్‌పి అశోక్‌కుమర్‌తో కలిసి టిటిడి ఇఒ జె శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం ఆలయ పరిసరాలు, కల్యాణ వేదిక ప్రాంతాలను శనివారం పరిశీలించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఒంటిమిట్ట ఆలయం పరిసరాలు, కల్యాణ వేదిక సమీపంలో ట్రాఫిక్ , భద్రతా, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, స్వామివారి తలంబ్రాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

మార్చి 5 నుంచి 9 వరకు మహాసంప్రోక్షణ మహోత్సవం

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 5 నుండి 9వ తేదీ వరకు మహా సంప్రోక్షణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుండి 8 వరకు 'బాలాలయం' నిర్వహించామన్నారు. ప్రస్తుతం పనులు పూర్తి కావచ్చాయని పేర్కొన్నారు. మహాసంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తామన్నారు.

'తండా'ల్లో తాగునీటికి తంటాలు

● మరమ్మతుకు గురైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ● పైపుల్లేక నిరుపయోగంగా వాటర్‌ట్యాంక్
● రెండేళ్లుగా పనిచేయని బోర్లు ● పొలాల నుంచి రెండు కిలోమీటర్ల మోత

ప్రజాశక్తి - కెవిబిపురం

దళితవాడలన్నా, తండాలన్నీ అధికార యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకూ చులకనే.. మీటింగుల్లో చెప్పే మాటలన్నీ వారికోసమే అన్నట్లుగా మాట్లాడతారు.. తీరా మౌలిక వసతుల కల్పనలో అంతులేని నిర్లక్ష్యాన్ని కలిగి ఉంటారు.. రెండు నెలలుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు గురైతే అధికారులు, పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో దీన్నిబట్టి అర్థమవుతుంది. పొలాల నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం తాగునీరు మోసుకుని పోవాల్సి వస్తుందని మహిళలు వాపోతున్నారు. వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతుండడంతో కెవిబిపురం మండలంలోని మారుమూల ప్రాంతమైన కల్లూరు గ్రామస్తుల తాగునీటి అవస్థలు వర్ణనాతీతం.

కల్లూరు గ్రామంలో 180 కుటుంబాలు ఉన్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు గురై రెండు నెలలు గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదు. వీరంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు. ఉదయం నిద్రలేచి పనులు పూర్తి చేసుకుని కూలి పనులకు వెళ్లి సాయంత్రం గూటికిచేరుకుంటారు. ఇంటికి వస్తే తాగడానికి గుక్కెడు నీరు ఉండదు. దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలోని వ్యవసాయ పొలాల నుంచి వీరు తాగునీరు తెచ్చుకోవడం గమనార్హం.

కొత్తూరు గ్రామంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. పైపులు అమర్చడం మరిచారు. విద్యుత్ మోటారు నీరు అవసరాలకు వాడుకోవడానికి తప్ప దాహం తీర్చుకోడానికి ఒక్కచుక్క కూడా పనికిరాదు. ప్రజల దాహం తీర్చడానికి దాదాపు ఆరు బోర్లు ఉన్నప్పటికీ వాటిలో ఒక్క చేతి బోరు తప్ప, మిగతా ఐదు బోర్లు మరమ్మతుకు గురై రెండేళ్లయ్యింది. దీంతో తాగునీటి కోసం రెండు కిలోమీటర్ల దూరంలోని పొలాలకు వెళుతున్నారు. రెండేళ్లుగా అనేకమార్లు అధికారులకు తమ గోడు వినిపిస్తున్నా ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదన్నది వారి ఆవేదన. ఇకనైనా పాలకులు స్పందించి కొత్తూరు గ్రామస్తుల తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

పొలాల వద్దకు వెళ్లాల్సిందే : కన్నయ్య, గ్రామస్తుడు

తాగునీటి బోర్లు మరమ్మతుకు గురికావడంతో నీటి కోసం మహిళలు, పిల్లలు, పెద్దలు ఆమడదూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి తాగునీటి బోర్లకు మరమ్మతులు చేస్తే మా దాహార్తి తీరుతుంది. లేదంటే ముందు వేసవిలో మా తిప్పలు అన్నీఇన్నీ కావు.

అధికారులకు చెప్పినా పట్టించుకోరు : శోభన్‌బాబు, గ్రామస్తుడు

తాగునీటి మోటారుకు సప్లై చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి రెండు నెలలయ్యింది. ఈ విషయాన్ని పంచాయతీ, విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేదు. గ్రామంలోని మహిళలు తాగడానికి నీరు తెచ్చుకోవాలంటే రెండు కిలోమీటర్ల దూరం నుంచి బిందెలు మోసుకుని రావాల్సిందే. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేసి తాగునీటి సౌకర్యం కల్పించాలి.

ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

ఎస్‌టి కమిషన్ ఛైర్మన్‌కు గిరిజన సంఘ నేతల వినతి

విజయనగరం: శ్రీకాకుళం జిల్లాలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీకాకుళం గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు చౌదరి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు గేదెల రమణమూర్తి రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. విజయనగరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం వారు ఛైర్మన్‌ను కలిశారు. జిల్లాల మార్పు తరువాత శ్రీకాకుళం జిల్లాలో ఐటిడిఎ లేని పరిస్థితి ఏర్పడిందని, అందువల్ల గిరిజనుల అభివృద్ధికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే సారవకోట, మెళియాపుట్టి, టెక్కలి ప్రాంతాల గిరిజనుల సమస్యలను ఈ సందర్భంగా ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు స్పందిస్తూ ఐటిడిఎ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తానన్నారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ప్లాట్ నెం. 50, 1వ అంతస్తు, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, రోడ్ నెం. 3, హైదరాబాద్-500073. తెలంగాణ రాష్ట్రం.
ఫోన్: 040-23755686/040-23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110M1924PLC001128

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి దిగువ తేదీలలో పేర్కొన్న చట్టములోని సెక్షన్ 13(2)న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు/తనఖాదారులు/ కో-ఆబ్లిగెంట్స్/ హామీదారులు వారిని నోటీసులో తెలిపిన దిగువ పేర్కొనబడిన రుణబకాయి మొత్తములను మరియు భవిష్య వడ్డీతో కలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

బ్రాంచి: కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచి

(1) మెస్సర్స్ రామ ఎక్స్‌పోర్ట్స్, దాని ప్రొప్రైట్రిక్స్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది శ్రీమతి చింతల సిందూర, సర్వే నెం. 61/ ఎసి31, గురుజేపల్లి గ్రామం, సంతమగలూరు మండలం, బాపట్ల జిల్లా – 523302, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఇంకా ఇక్కడ కూడా డి. నెం. 9-48/1, పోలీస్ స్టేషన్ దగ్గర, ఎంఆర్ఓ ఆఫీస్ ఎదురుగా, మార్టూర్ బాపట్ల – 523301, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, **(2) శ్రీమతి చింతల సిందూర భర్త శ్రీ దురిసల రామ కృష్ణ, (3) శ్రీ దురిసల రామ కృష్ణ తండ్రి శ్రీ మస్తాన్ రావ్ దురిసల,** క్ర.సం. (2) & (3) ల చిరునామా: డి.నెం. 9-48/1, పోలీస్ స్టేషన్ దగ్గర, ఎంఆర్ఓ ఆఫీస్ ఎదురుగా, మార్టూర్ బాపట్ల -523301, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. **డిమాండ్ నోటీసు తేది: 15.11.2024. డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ. 1,13,47,591.48 (రూపాయలు ఒక కోటి పదమూడు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల తొంభై ఒక్కటి మరియు పైసలు నలభై ఎనిమిది మాత్రమే)** ఈ క్రింది విధంగా ఉంది.

స్వభావం & ఖాతా నెం.	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ రేటు (నెలవారి చక్ర వడ్డీతో)	వడ్డీతో లెక్కించిన తేదీ వరకు	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSTL A/c No. 6247001800009501	1,13,47,591.48	11.09%	12.11.2024	13.11.2024
మొత్తం	**1,13,47,591.48**			

స్వాధీనం తీసుకన్న తేది: **25.02.2025,** స్వాధీనతా తేదీ నాటికి బకాయి మొత్తం: రూ. **1,07,71,077.70 (రూపాయలు ఒక కోటి ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల డెబ్బై ఏడు మరియు పైసలు డెబ్బై మాత్రమే).**

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSTL A/c No. 6247001800009501	1,07,71,077.70	13.02.2025
మొత్తం	**1,07,71,077.70**	

\+ వ్యయాలు.

స్థిరాస్తి వివరణ

ఐటం నెం. 1: మెస్సర్స్ రామ ఎక్స్‌పోర్ట్స్ దాని ప్రొప్రైట్రిక్స్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది శ్రీమతి చింతల సిందూర లకి చెందిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల జిల్లా, శాంతమగలూరు మం॥, గురుజేపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 61/1ఎ3సిలో భూమి విస్తీర్ణము ఎ. 0-51సెంట్లు (2468.40 చ॥గ॥లు) మరియు భవనము (గ్రానైట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక షెడ్)తో నిర్మించబడిన పారిశ్రామిక ఆస్తి యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** ఎన్ఎస్‌పి కెనాల్ -176 లింకులు, **పడమర:** బోడె కాలువ - 176 లింకులు, **ఉత్తరం:** ఎన్ఎస్‌పి కెనాల్ - 292 లింకులు మరియు **దక్షిణం:** శ్రీ లక్ష్మీ వర్న గ్రానైట్ భూమి - 322 లింకులు. **లొకేషన్: అక్షాంశం & రేఖాంశం: 16°119428' N & 80°045331' E.**

ప్రదేశము: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, **సం/- ఛీఫ్ మేనేజర్/అధీకృత అధికారి**
తేది: 25.02.2025 **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్**

కాని రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు పైన తెలిపిన ఆస్తులను పైన పేర్కొనబడిన తేదీలలో స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలు, తనఖాదారులు, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను, తనఖాదారులను, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన పైన పేర్కొనబడిన బకాయి మొత్తం బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. **(సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను & హామీదారులను కోరడమైనది).**

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదవబడింది. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, బ్యాంక్ అధీకృత అధికారి స్వాభావిక స్వాధీనం చేసుకొని బకాయి వసూలు చేసుకొనుటకు క్రింద ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు "ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదిన అమ్ముటకు నిర్ణయించడమైనది.

1 **రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: వేసపోగు నిరక్షణరావు, S/o లాజరస్, 2. సహ రుణగ్రహీత: కొమ్ము విమలమ్మ, W/o కృపారావు మరియు D/o లాజరస్. డిమాండ్ నోటీసు తేదీ:** 31-05-2024. **బకాయి మొత్తం రూ.1,63,59,172/-** ది.30.04.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. మెయిన్ బ్రాంచ్ నందలి **లోన్ నెం. 01-2213-006633**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: వేసపోగు లాజరస్ (లేట్)** డోర్ నం. 40-5/8-19, వేసపోగు కాంతమ్మ లాజరస్ నిలయం, చర్చ్ రోడ్, ఎదురుగా. టెలిఫోన్ టవర్, బందర్ రోడ్, ఇస్రాయేల్ పేట, విజయవాడ-10. అసెస్‌మెంట్ నెం.224555. Doc No. 2434/1956 & MODT/MD:7530/2012తో పటమట సబ్ రిజిస్ట్రీ కింద. NTS నెం.119/4లో 60.5 చ.గజాల ఆస్తి. (G+1) RCC భవనాన్ని కలిగి ఉంటుంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- మేకల యాకోబు, దక్షిణం:- చర్చి, పడమర:- రోడ్డు, ఉత్తరం:- గుడ్డిపోగు అబ్రహం. **రిజర్వు ధర : రూ. 22,00,000/- (అక్షరాల ఇరవై రెండు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.2,20,000/-**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.15-03-2025, ఉ॥11:00గం॥లకు.

అమ్మకానికి సంబంధించిన సమాచారము కొరకు బ్యాంక్ **www.gandhicub.com** నందు లేదా బ్యాంక్ అధీకృత అధికారిని సంప్రదించగలరు.

ది.01-03-2025 సం/- అధీకృత అధికారి

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
నల్లపాడు బ్రాంచ్, డి.నెం.1-153, మెయిన్ రోడ్డు, నల్లపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522005.
ఫోన్ : 0863-2596320, 2596081, ఇ-మెయిల్ ఐడి : iob0556@iob.in

ఇ - వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది.31-01-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.46,80,899.38/-** (అక్షరాల నలభై ఆరు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నల్లపాడు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే **స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.20-03-2025**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇందుమూలంగా యావన్మమందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిలో** అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ కటారి చరణ్ తేజ (ఋణగ్రహీత మరియు తనఖాదారు), తండ్రి : కటారి శ్రీనివాసరావు, నివాసం : పొదలకూరు గ్రామం & మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. **వేరొక చిరునామా:** డి.నెం.1/2, ఆర్. అగ్రహారం, కొత్త డోర్ నెం.25-16-118/1ఎ, ఫ్లాట్ నెం.203, 2వ అంతస్తు, చతుర హోమ్స్, పాత అసెస్మెంట్ నెం.61524/ఎ, కొత్త అసెస్మెంట్ నెం.109724, లాలుపురం రోడ్డు మొదలు వద్ద (విఐపి రోడ్డు), చుట్టుగుంట సెంటర్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు – 522004.

NPA తేది. 10-06-2023 **డిమాండ్ నోటీసు తేది : 28-07-2023**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.28.07.2023 నాటికి రూ.42,63,943/-

స్వాధీనత నోటీసు తేది: 10-01-2024. **స్వాధీనత నోటీసు దినపత్రికలో ప్రచురించబడిన తేది: 13-01-2024.**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.10.01.2024 నాటికి రూ.43,92,066.29/-, ముందస్తు అమ్మకం ప్రకటన తేది : 26.11.2024

స్థిరాస్తి వివరములు: గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, చుట్టుగుంట సెంటర్ (లాల్‌పురం రోడ్డు (వి.ఐ.పి.రోడ్డు), పాత అసెస్మెంట్ నెం.61524/ ఎ/14, కొత్త అసెస్మెంట్ నెం.109724, ఆర్.అగ్రహారం డి.నెం.1/2, కొత్త డోర్ నెం.25-16-118/1ఎ వద్ద చతుర హోమ్స్ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.203. **స్థలమునకు హద్దులు : ఉత్తరం** : గొల్లవారి సత్రం ఆస్తి & షేక్ ఖాసిం సాహెబ్ గారి ఆస్తి - 93'.00", **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు గల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 135'.00", **తూర్పు** : బొడ్డుపల్లి శివ లింగయ్య గారి ఆస్తి - 77'.00", **పడమర** : 60 అ॥ల వెడల్పు లాల్‌పురం రోడ్డు - 83'.00" (ప్రస్తుతం వి.ఐ.పి. రోడ్డు), **మరలా పడమర** : షేక్ ఖాసిం సాహెబ్ గారి ఆస్తి - 3'.06", **మరలా ఉత్తరం** : గొల్లవారి సత్రం ఆస్తి - 48'.00", **ఆస్తికి హద్దులు : తూర్పు** : శూన్యాకాశము, **దక్షిణం** : కామన్ కారిడార్, **పడమర** : శూన్యాకాశము, **ఉత్తరం** : శూన్యాకాశము.

(అవిభాజ్యపు అనిర్దేశ్యపు వాటా 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥తో కలిపి 1079 చ॥గ॥లు లేదా 902.15 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ప్లింత్ ఏరియా 1050 చ॥అ॥ (190 చ॥అ॥ల కామన్ ఏరియాతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్‌తో సహా).

రిజర్వుధర : రూ.34,20,000/- ధరావత్తు ధర : రూ.3,42,000/-

వేలం తేది మరియు సమయం: తేది.20-03-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 19-03-2025, సాయంత్రం 4.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/- **బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు**

ఆస్తులు తనిఖీ తేది & సమయం: తేది.03-03-2025 నుండి ముందుగా బ్యాంకు వారు అనుమతితో

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది: 03-03-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.19-03-2025, సా॥ 4.00 గం॥ల వరకు

*** ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.**

*** చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.**

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in, మరిన్ని వివరముల కొరకు : ది బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నల్లపాడు బ్రాంచ్, డి.నెం.1-153, మెయిన్ రోడ్డు, నల్లపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 522005. ఫోన్ : 0863- 2596081, E-Mail: iob0556@iob.in బ్యాంకు పనిచేయు సమయములలో సంప్రదించగలరు. సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET) , రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి – 400037, email: psba@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 01-03-2025, ప్రదేశం : నల్లపాడు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

నాటు తుపాకులు స్వాధీనం

ప్రజాశక్తి -రాయదుర్గం

అనంతపురం జిల్లా కణేకల్లు, ఉరవకొండ మండలాల మధ్య సొల్లాపురం గ్రామ పరిధిలోని పొలాల్లో శనివారం రెండు నాటు తుపాకీలు స్వాధీనం చేసుకున్నట్లు కణేకల్ ఎస్ఐ నాగమధు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పొలాల్లో పడేసి ఉండగా ప్రజలు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి రెండు నాటు తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎవరూ లైసెన్స్ లేకుండా ఆయుధాలు కలిగి ఉండటం నేరం అన్నారు. కావున తుపాకులు, పేలుడు పదార్థాలు లాంటివి ఇళ్లు, పొలాల్లో ఉంచుకోవద్దన్నారు. అలాగే వన్యప్రాణులను వేటాడటం నేరం అన్నారు.

ఆలస్యమైందని అనుమతి నిరాకరణ

- పరీక్షను కోల్పోయిన ఇంటర్ విద్యార్థిని

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో ప్రారంభమయ్యాయి. కెజిబివి, ఎపి మోడల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి తెలుగు పరీక్షకు 267 మంది హాజరు కావాల్సి ఉండగా 261 మంది హాజరైనట్లు చీఫ్ ఎగ్జామినర్ రవికుమార్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నస్రిన్ అనే విద్యార్థిని హెచ్ఇసి మొదటి సంవత్సరం చదువుతున్నారు. తెలుగు పరీక్షకు 10 నిమిషాలు ఆలస్యంగా రావడంతో అధికారులు ఆమెను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారు. తమది వ్యవసాయ కుటుంబమని, ఉదయాన్నే పొలం పనులకు వెళ్లడంతో ఆలస్యమైందని, పరీక్ష కేంద్రం దూరంగా ఉండడంతో తన కుమార్తె పరీక్ష కేంద్రానికి రావడం కాస్త ఆలస్యమైందని, ఎలాగైనా అనుమతించాలని విద్యార్థి తండ్రి కోరారు. ఈ విషయంపై చీఫ్ ఎగ్జామినర్ రవికుమార్‌ను వివరణ కోరగా... విద్యార్థిని 20 నిమిషాలకు పైగా ఆలస్యంగా వచ్చిందని, కేంద్రంలో సిసి కెమెరాలు ఉన్నాయని తెలిపారు. పైగా పరీక్ష కేంద్రం సమస్యాత్మక కేంద్రాల జాబితాలో ఉందని, అందుకే విద్యార్థినిని అనుమతించలేదని చెప్పారు.

ఏడు మూగజీవాలు సజీవదహనం

ప్రజాశక్తి - సిరివెళ్ల : సిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం గ్రామ పంచాయతీలో శనివారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఏడు పాడి గేదెలు సజీవ దహనమయ్యాయి. వివరాలు.. బాధిత మాబు హుస్సేన్ 18 పాడి గేదెలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పాడి గేదెలకు ఊరి బయట ఉన్న తన స్థలంలో గుడిసె వేసి అందులో ఉంచారు. ఎప్పటి లాగానే శుక్రవారం సాయంత్రం పాడి గేదెలకు మేత, నీళ్లు పెట్టి వచ్చి మాబు హుస్సేన్‌లో ఊళ్లో ఉన్న తన ఇంటిలో పడుకున్నారు. రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసెలో మంటలు చెలరేగాయి. గ్రామస్తులు గమనించి వెంటనే మాబు హుస్సేన్‌కు సమాచారం ఇచ్చారు. గ్రామస్తులు అందరూ కలిసి మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే ఏడు గేదెలు మృతి చెందాయి. మరో ఐదు గేదెలు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన తహశీల్దార్ పుష్పకుమారి, ఆర్ఐ రాఘవేంద్ర కుమార్ శర్మ, విఆర్ఒ చిన్నయ్య, ఇతర అధికారులు, టిడిపి మండల నేత వెలుగోడు మహేష్ యాదవ్‌లు గ్రామానికి చేరుకుని పరిశీలించారు. సంఘటనపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. పశువుల షెడ్డు కాలి బూడిద అయ్యిందని, గేదెలు మృతి చెందాయని, దాదాపు రూ.12 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు బోరున విలపించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు మొరపెట్టుకున్నాడు.

సెమీస్ ముంగిట సమవుజ్జీల సమరం

- భారత్, న్యూజిలాండ్ ఢీ నేడు
- ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025
- మధ్యాహ్నం 2.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

దుబాయ్ : ప్రస్తుత చాంపియన్స్ ట్రోఫీలో భారత్, న్యూజిలాండ్. సూపర్ ఫామ్‌లో దూసుకెళుతున్నాయి. గ్రూప్ దశలో మొదటి రెండు మ్యాచ్‌ల్లోనే సెమీఫైనల్ బెర్తులు ఖరారు చేసుకున్నాయి. గ్రూప్ దశలో చివరి, మూడో మ్యాచ్‌లో రోహిత్, శాంట్నర్ సేనలు తలపడుతుండటం క్రికెట్ అభిమానుల్ని ఆకర్షిస్తుంది. ఆదివారం జరిగే మ్యాచ్‌లో ముఖాముఖి సవాల్‌కు సిద్ధపడుతున్నాయి. నేటి మ్యాచ్ ఫలితంతో సెమీస్‌లో తలపడే ప్రత్యర్థులు ఎవరో వెల్లడికానుంది. ఆదివారం మ్యాచ్‌లో గెలుపొందిన జట్టుతో ఆస్ట్రేలియా, ఓడిన జట్టుతో దక్షిణాఫ్రికా సెమీస్‌లో తలపడనున్నాయి.

నాకౌట్ బెర్త్ రేసు ఉత్కంఠ లేకపోయినా.. నేడు భారత్, న్యూజిలాండ్‌లు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి. హ్యాట్రిక్ విజయాల ఉత్సాహంతో సెమీఫైనల్‌కు చేరుకునేందుకు ఇరు జట్లు తహతహలాడుతున్నాయి. స్పిన్ ప్రభావం కనిపించే మ్యాచ్‌లో ఇరు జట్ల మాయగాళ్లు నేడు అమీతుమీ తేల్చుకోనున్నారు.

రెట్టించిన ఉత్సాహంతో.. :

టీమ్ ఇండియా ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో రోహిత్‌సేన మంచి ఊపుమీదుంది. స్పిన్నర్లు వికెట్ల వేటలో మాయ చేస్తుండగా.. పేసర్లు పవర్‌ప్లేలో నిప్పులు చెరుగుతున్నారు. సెమీస్‌కు ఒక్క రోజు విరామం మాత్రమే ఉండటంతో కీలక బౌలర్లకు విశ్రాంతి ఇచ్చే ఆలోచన ఉంది. వారం రోజుల విరామం తర్వాత నేరుగా సెమీస్‌లో ఆడటం సైతం ప్రతికూలమే. దీంతో జట్టు మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో చూడాలి. వరుణ్ చక్రవర్తి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. బ్యాటింగ్ విభాగంలో భారత కష్టాలకు తెరపడింది. శుభ్‌మన్ గిల్ అద్భుత ఫామ్‌తో ముందుండి నడిపిస్తున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి పరుగుల వేటలో పూర్వ వైభవం సాధించారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ నిలకడగా ఆడుతున్నారు. ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా బ్యాట్‌తో, బంతితో మెరుస్తున్నారు. వాషింగ్టన్ సుందర్ నేడు తుది జట్టులో నిలిచే అవకాశం మెండుగా కనిపిస్తోంది. హర్షిత్ రానా, మహ్మద్ షమి, అర్షదీప్ సింగ్‌లలో ఒకరు బెంచ్‌కు పరిమితం కానున్నారు.

జోరుగా.. హుషారుగా :

ఐసీసీ టోర్నమెంట్లలో భారత్‌కు నిలకడగా సవాల్ విసురుతున్న జట్టు న్యూజిలాండ్. వైట్‌వాట్ ఫార్మాట్‌లో ఇటీవల కివీస్ సరికొత్తగా రాణిస్తోంది. గ్రూప్ దశలో పాకిస్థాన్, బంగ్లాదేశ్‌పై స్పష్టమైన విజయాలు సాధించిన ఉత్సాహంలో ఉన్న న్యూజిలాండ్ నేడు భారత్‌పై సైతం విజయంపై కన్నేసి బరిలోకి దిగుతోంది. భారత్ మాదిరిగానే న్యూజిలాండ్‌లో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. దుబాయ్ పిచ్‌పై భారత బ్యాటర్లకు దీటుగా సవాల్ విసరగల సత్తా కివీస్ స్పిన్నర్ల సొంతం. మిచెల్ శాంట్నర్, గ్లెన్ ఫిలిప్స్‌లు టర్న్ లభిస్తే మాయకు సిద్ధమవుతారు. డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర సహా కేన్ విలియమ్సన్‌లకు భారత్‌కు మంచి రికార్డుంది. వికెట్ కీపర్ బ్యాటర్ టామ్ లేథమ్, డార్లీ మిచెల్ మిడిల్ ఓవర్లలో కీలకం కానున్నారు. బౌండరీలు బాదటం కాకుండా స్ట్రయిక్ రొటేషన్ మ్యాచ్ ఫలితాన్ని శాసించనుండటం కివీస్‌కు మరింత అనుకూలం. విలియమ్సన్, డార్లీ మిచెల్, లేథమ్‌లు నేడు భారత స్పిన్నర్లను ఏ విధంగా ఎదుర్కొంటారో చూడాలి.

పిచ్, వాతావరణం : నేడు భారత్, కివీస్ పోరులో స్పిన్ సవాల్ ఎదురుచూస్తుంది. దుబాయ్‌లో జరిగిన మ్యాచుల్లో స్పిన్నర్లు 37.07 సగటు, 4.36 ఎకానమీతో మాయ చేస్తున్నారు. స్లో పిచ్‌లు, పెద్ద బౌండరీలను నాణ్యమైన భారత స్పిన్నర్లు అనుకూలంగా మార్చుకున్నారు. మంచు ప్రభావం లేకపోవటంతో టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది. భారత్ గత రెండు మ్యాచుల్లో ఛేదనలోనే విజయాలు నమోదు చేసింది. సెమీస్ ముంగిట.. కొత్తగా గెలుపొందేందుకు ప్రయత్నించనుంది. నేటి మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ సమాచారం.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రానా, కుల్దీప్ యాదవ్/వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమి/ అర్షదీప్ సింగ్.

న్యూజిలాండ్ : డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్, డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైకల్ బ్రాస్‌వెల్, మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), కైల్ జెమీసన్, మాట్ హెన్రీ, విలియం ఓరౌర్క్.

అన్నేఫెర్రర్‌కు రామన్‌లులల్ అవార్డు

ప్రజాశక్తి-అనంతపురం

ఆర్‌డిటి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నేఫెర్రర్‌ని స్పెయిన్‌లోని బాలేరిక్ దీవుల ప్రభుత్వం శనివారం ప్రతిష్టాత్మకమైన రామన్ లుల్ అవార్డుతో సత్కరించింది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక మార్పును తీసుకురావడంతో అన్నేఫెర్రర్ చేస్తున్న కృషిని కీర్తిస్తూ పాల్మాలో అవార్డును ప్రదానం చేశారు. ఆమెకు అరుదైన అవార్డు దక్కడంతో ఆర్‌డిటి సంస్థ యావత్ సిబ్బంది, జిల్లా ప్రజలు, ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

'మా బడిని తొలగించొద్దు'

నిరసన తెలుపుతున్న గుడివాడ కాలనీవాసులు

ప్రజాశక్తి - బలిజిపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

మోడల్ స్కూల్ పేరుతో మా బడిని తొలగించొద్దంటూ బలిజపేట మండలంలోని పలగర గ్రామంలోని గుడివాడ కాలనీ వాసులు శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ వెలుగు శ్యాంబాబు, దేవి మాట్లాడుతూ.. గుడివాడ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను మోడల్ స్కూల్ పేరుతో తొలగించొద్దన్నారు. తామంతా మడ్డువలస రిజర్వాయర్ ముంపు గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులమని, గత 20ఏళ్లుగా గుడివాడ కాలనీ, కొట్టిశ కాలనీగా ఏర్పాటై సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్నామన్నారు. అప్పటి ప్రభుత్వం నిర్వాసితుల పిల్లల చదువుకు స్కూల్ కట్టించిందన్నారు. అప్పటి నుంచి తమ పిల్లలు ఇక్కడే చదువుతున్నారన్నారు. నిర్వాసితులకు అందుబాటులో పాఠశాల ఉండడం వల్ల ఎంతో ఉపయోగమని, పైగా మోడల్ స్కూల్ పేరుతో పలగర ప్రాథమిక పాఠశాలకు మార్చడం వల్ల దారిలో రెండు చెరువులు, పెద్ద అంకలం కాలువ ఉండడంవల్ల ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం, అధికారులు స్పందించి తమ నిర్వాసితుల కాలనీలోనే పాఠశాలను ఉంచి మా పిల్లలకు చదువు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిరిజనుల చిత్రకళ చాలా గొప్పది

- కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, మాన్సాస్ విద్యాసంస్థలు సంయుక్తంగా 'ఆదిచిత్తర : నేషనల్ ట్రైబల్ పెయింటర్స్ కాన్‌కేవ్ పేరుతో రెండు రోజులపాటు జాతీయ గిరిజన చిత్రకారుల సమ్మేళనం కోటలోని రౌడ్‌మహాల్‌లో శనివారం ప్రారంభమైంది. కేంద్ర మాజీమంత్రి, మాన్సాస్ చైర్మన్ పి.అశోక్‌గజపతిరాజు, కర్ణాటక కువెంపు విశ్వవిద్యాలయ విసి శరత్‌అనంతమూర్తి, సిటియు విసి తేజస్వి కట్టమణి, మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ గోండ్ చిత్రకారిణి, పద్మశ్రీ పురస్కార గ్రహీత దుర్గాభాయి వ్యయం... జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ.. భారతదేశపు సుసంపన్నమైన గిరిజన వారసత్వాన్ని పరిరక్షించడం, ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. వివిధ చిత్ర కారులతో మాట్లాడి వారి వర్ణ చిత్రాలు గీసే పద్ధతులను పరికరాలను, వివిధ పదార్థాలను గూర్చి ఆరా తీశారు. కర్ణాటకలోని శివమొగ్గలో గల కువెంపు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ శరత్ అనంతమూర్తి మాట్లాడుతూ.. భారతీయ విజ్ఞాన వ్యవస్థలో అంతర్భాగమైన గిరిజన కళ ప్రాముఖ్యతను గౌరవించాలని తెలిపారు. ప్రఖ్యాత గోండ్ కళాకారిణి పద్మశ్రీ దుర్గాబాయి వ్యామ్ గిరిజన కళాత్మకతపై తన అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కె.వి.ఎల్. రాజు, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డాక్టర్ బిఎస్ఎన్ రాజు, సిటియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసన్, ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబు, డాక్టర్ జితేంద్రమోహన్ మిశ్రా, వివిధ పాఠశాలల డీన్‌లు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. విద్యార్థుల గిరిజన సాంప్రదాయిక సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

తెరచుకోని భోగాపురం సచివాలయం

ప్రజాశక్తి-భోగాపురం

విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని అత్యంత రద్దీ కలిగిన భోగాపురం -1 సచివాలయం శనివారం మూతబడింది. సిబ్బంది ఎవరు కూడా ఉదయం నుంచి తాళాలు తీయకపోవడం విశేషం. దీంతో వివిధ పనులపై సచివాలయానికి వెళ్లిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమాచారం ఎంపిడిఒ కె.గాయత్రి దృష్టికి వెళ్లడంతో మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో సిబ్బంది వచ్చి సచివాలయ తాళాలు తీయడం గమనార్హం. అదే ఎంపిడిఒ దృష్టికి ఈ వ్యవహారం వెళ్లకపోతే సాయంత్రం వరకైనా తాళాలు తెరిచే పరిస్థితి ఉండదని పలువురు అంటున్నారు. మండల కేంద్రంలో ప్రజలు ఎక్కువగా ఈ సచివాలయంపై ఆధారపడుతుంటారు. ఈ సచివాలయంలో ప్రస్తుతం ఎనిమిది మంది సిబ్బంది పనిచేస్తున్నారు. కానీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ సచివాలయం ఎప్పటికప్పుడు మూసివేస్తున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ సచివాలయం సిబ్బంది పనితీరుపై దృష్టిపెట్టాలని పలువురు కోరుతున్నారు.

చెరుకుపల్లి కొండపై మళ్లీ మొదలైన పనులు

అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-భోగాపురం

పనులు చేయకుండా ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న గ్రామస్తులు

విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో వివాదాస్పదంగా మారిన రూ.కోట్ల విలువైన చెరుకుపల్లి కొండపై పనులు ప్రారంభించేందుకు వచ్చిన ట్రాక్టర్‌ను గ్రామస్తులు కొంతమంది శనివారం సాయంత్రం అడ్డుకున్నారు. దీంతో పనులు చేయకుండానే ట్రాక్టర్ వెనుదిరిగింది. ఈ కొండను అప్పట్లో కొంతమంది మాజీ సైనికులకు కేటాయించి వారిపేరిట ఆన్‌లైన్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం జిల్లా కలెక్టర్‌గా వచ్చిన సూర్యకుమారి మాజీ సైనికుల పేర్లను తప్పించి యథావిధిగా కొండను ఉంచారు. అప్పట్నుంచి ఈ కొండపైకి ఎవరూ రాలేదు. కానీ శనివారం సాయంత్రం ట్రాక్టర్ రావడంతో గ్రామస్తులు అడ్డుపడ్డారు. దీనిపై రెవెన్యూ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు సరగడ తోగులు రెడ్డి, బైరెడ్డి శ్రీను, గంట నర్సింగ్ రావు, రిక్క ఈశ్వరరావు తెలిపారు. దీనిపై తహశీల్దార్ సురేష్‌ను వివరణ కోరగా ఈ కొండపై ఎవరికీ ఎటువంటి అనుమతులూ ఇవ్వలేదన్నారు. ఎవరైనా అక్రమంగా కొండపై పనులు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏనుగుల దాడిలో కర్బూజ పంట ధ్వంసం

ప్రజాశక్తి - కురుపాం

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రానికి సమీపాన గల పూతికవలస గ్రామానికి చెందిన మార్పు శేషుకు చెందిన రెండెకరాల కర్బూజ పంటను శనివారం ఉదయం ఏనుగుల గుంపు నాశనం చేశాయి. ఆరుగాలం కష్టపడి ముదుపుల కోసం అప్పులు చేసి పండించిన కర్బూజ పంట చేతికి అంది వచ్చిన సమయంలో ఇలా ఏనుగుల గుంపు పంటను నాశనం చేయడం కోలుకోలేని దెబ్బ అని రైతు ఆవేదన చెందారు. అటవీ శాఖ అధికారులు స్పందించి వెంటనే పంట నష్టం అంచనా వేసి పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

కెజిహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

- మహిళ కడుపులోని 10 కిలోల కణితి తొలగింపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా సేవలు అందిస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రి గైనకాలజీ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఒక మహిళ కడుపులో ఉన్న 10 కిలోల కణితిని తొలగించారు. వివరాల్లోకి వెళ్తే.. 33 సంవత్సరాల వయస్సుగల ఒక మహిళ గత నెల 7న అవుట్ పేషెంట్ విభాగానికి హాజరయ్యారు. ఆమెకు ఒక సంవత్సరం నుంచి కడుపులో ఒక గడ్డ క్రమేపీ పెరుగుతూ విపరీతమైన నొప్పితో బాధపెడు తోంది. ఆమెను గైనిక్ విభాగంలోని 5వ యూనిట్‌లో అడ్మిట్ చేసి వైద్యులు పూర్తి పరీక్షలు నిర్వహించారు, కడుపు, పెల్విస్‌లకు అల్ట్రాసోనోగ్రఫీ, ఎంఆర్ఐ స్కానింగ్ నిర్వహించగా గర్భాశయంలో 34 వారాల పరిమాణంలో గట్టి గడ్డను (కణితి) గుర్తించారు. గత నెల 18న గైనిక్ విభాగం వైద్యులు, అనస్తేసియా వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి రోగి గర్భాశయంలోని 10 కిలోల కణితిని తొలగించి పేషెంట్‌ను రక్షించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఈ అరుదైన శస్త్రచికిత్సను గైనిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ సృజన, డాక్టర్ లీలా మాధురి, డాక్టర్ అనూష, డాక్టర్ నళిని, డాక్టర్ ఎవాంజెలిన్, డాక్టర్ లక్షిత, డాక్టర్ మాధురి, డాక్టర్ హేమలత, డాక్టర్ యోగిత, విజయ నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ .పి.శివానంద మీడియాకు తెలిపారు. శనివారం ఆయన గైనిక్ విభాగాన్ని సందర్శించి ఇటువంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించారు. ప్రస్తుతం ఆ రోగి ఆరోగ్యవంతంగా ఉన్నారని, రోగితో పాటు రోగి బంధువులు కూడా వైద్యులు అందించిన సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించడంతోపాటు రోగులకు పూర్తిస్థాయిలో భద్రత, మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

ఎయును మేటిగా నిలుపుతా

- విసిగా బాధ్యతల స్వీకరణలో ఆచార్య జిపి.రాజశేఖర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖ)

విసిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రాజశేఖర్

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో మేటిగా నిలపడం, పూర్వవైభవాన్ని సంతరించుకునేలా చేయడం తనముందున్న లక్ష్యాలని ఆచార్య జిపి.రాజశేఖర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. తదుపరి అవినీతికి స్థానం కల్పించబోమంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్.ధనుంజయరావు, ప్రిన్సిపాల్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఎయు కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్లు, ఇతర అధికారులతో అకడమిక్ సెనేట్ మందిరంలో విసి రాజశేఖర్ సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాసంస్థల కన్నా ఎయు ఎంతో పెద్దదని అన్నారు. ఎందరో మహనీయుల కృషి, స్ఫూర్తి ఫలితంగా నేడు యూనివర్సిటీ ఇంతటి ఉన్నత స్థానంలో నిలిచిందని చెప్పారు. అందరి సహకారం, ఆశీస్సులు తనకు కావాలని కోరారు. ప్రభుత్వం తనకు ఈ బాధ్యత అప్పగించిందని, పదవుల కంటే అకడమిక్స్ ఎంతో ప్రధానమని చెప్పారు. ఈ ప్రక్రియలో చాలా సవాళ్లు ఉన్నాయని తెలిపారు. విద్యలో అనేక సంస్కరణలు చోటు చేసుకుంటాయని చెప్పారు. నేడు అధునాతన సాంకేతికతలు విస్తృతంగా అభివృద్ధి చెందుతున్నాయని, అదే సమయంలో కోర్ సబ్జెక్టులను విస్మరించడం సరికాదని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను కల్పిస్తూ మంచి కరికులం రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలతో సమన్వయం చేస్తూ వనరులు, నిధులు పెంపొందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. ఎయు శతాబ్ది సంవత్సరంలోకి వెళుతోందని, దీనికి అవసరమైన ప్రణాళికను రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత విద్యను చదువుకునే దిశగా నడిపించడానికి కషి చేస్తానని అన్నారు. విద్యార్థుల కోసం కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో లీడర్‌షిప్ అకాడమీ ఏర్పాటుకు పనిచేస్తానన్నారు. విశ్వవిద్యాలయాన్ని పరిశ్రమలతో అనుసంధానిస్తామని, ఇండస్ట్రియల్ కాంక్లేవ్‌లు నిర్వహిస్తామని చెప్పారు.

హామీకి తూట్లు..!

- అడ్డగోలుగా విఓఎల తొలగింపులు
- నంద్యాల జిల్లాలో 96 మంది తొలగింపు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పొదుపు సంఘాల ఏర్పాటులో, గ్రామ ఐక్య సంఘాలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో, సంఘాల ద్వారా పేదరిక నిర్మూలనలో కృషిలో విఓఎలు కీలక పాత్ర పోషిస్తున్నారు. విఓఎలు రాజకీయ పార్టీలకతీతంగా గత 20 ఏళ్ల నుండి డిఆర్‌డిఎ, వెలుగులో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారి ఉద్యోగాలకు భద్రత లేకుండాపోతోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు స్కీం వర్కర్లపై, చిరు ఉద్యోగుల మెడపై కత్తి పెడుతున్నారు. వేధింపులకు గురి చేయడం, వారిని విధుల నుండి తొలగిస్తున్నారు.

గ్రామైక్య సంఘాల తీర్మానం లేకుండానే తొలగింపులు : విఓఎలను తొలగించాలంటే గ్రామ ఐక్య సంఘాలను సమావేశపరిచి తీర్మానం చేయాలి. కానీ అందుకు విరుద్ధంగా గ్రామాల్లో చోటామోటా నాయకులు, కార్యకర్తలు డిఆర్‌డిఎ, ఎపిఎంలపై ఒత్తిడి చేస్తూ ఇష్టానుసారంగా తొలగింపులు చేపడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో విఓఎలకు మూడు సంవత్సరాల కాల పరిమితి విధిస్తూ సర్క్యులర్ ఇచ్చింది. సర్క్యులర్‌కు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో తాత్కాలికంగా బ్రేక్ వేశారు. విఓఎలు రెన్యువల్ చేసుకోవాలంటూ మెలికపెట్టి రెన్యువల్ విధానానికి తెరలేపారు. అప్పటి నుండి రెన్యూవల్ చేస్తూ వచ్చారు. 2024లో టిడిపి అధికారంలోకి వస్తే మూడు సంవత్సరాల కాల పరిమితిని రద్దు చేస్తామని, స్కీం వర్కర్లను తొలగించేది లేదంటూ హామీనిచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చాక తొలగింపులకు తెర లేపారు. ఒకవైపు తొలగింపులు లేవంటూనే మరోవైపు క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా 96 మంది విఓఎలను ఈ 8 నెలల కాలంలోనే తొలగించారు. బనగానపల్లె 40 మంది, కొలిమిగుండ్ల 10 మంది, సంజామల 6, గడివేముల 6, నంద్యాలలో 8 మంది, బండి ఆత్మకూరులో నలుగురిని తొలగించారు. ఇందులో ఒక్క బనగానపల్లె నియోజకవర్గంలోనే 56 మంది ఉన్నారు.

విఓఎల తొలగింపు జిల్లా అధికారులకు తలనొప్పిగా మారింది. అధికార పార్టీకి చెందిన నాయకులు తొలగిస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నేరుగా బాధితులు కలెక్టర్‌కు, డిఆర్‌డిఎ పిడిలకు విన్నవించుకుంటున్నారు. రాజకీయ నాయకుల అక్రమ తొలగింపులకు అడ్డుకట్టు వేయాలని వేడుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా అధికారుల పరిస్థితి తయారైంది.

కాలపరిమితి సర్కులర్‌ను రద్దు చేయాలి

మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్‌తో విఓఎల కుటుంబాలు రోడ్డున పడతాయి. విఓఎలకు ఈ వయసులో వేరే ఉపాధి దొరకడం కష్టం. గత ప్రభుత్వానికి అనేక విన్నపాలు, నిరసనల తెలిపిన ఫలితంగా తాత్కాలికంగా నిలుపుదల చేసింది. ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాలపరిమితి సర్కులర్‌ను రద్దు చేయాలి. మార్చి 11న చలో విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నాం.

కె.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు

డ్రగ్స్‌పై పంజాబ్ ఉక్కుపాదం

750 ప్రాంతాల్లో తనిఖీలు

ఛండీగఢ్ : మాదకద్రవ్యాల కట్టడి దిశగా పంజాబ్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. మూడు నెలల్లోపు రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో.. పోలీసులు పెద్ద ఎత్తున చర్యలకు ఉపక్రమించారు. దాదాపు 12 వేల మంది సిబ్బంది శనివారం రాష్ట్రవ్యాప్తంగా 750కు పైగా ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. 8 కిలోలకుపైగా హెరాయిన్, 16 వేలకుపైగా మత్తు మాత్రలు, గంజాయి ఇతరత్రా స్వాధీనం చేసుకున్నట్లు రాష్ట్ర డిజిపి గౌరవ్ యాదవ్ వెల్లడించారు. 232 కేసులు నమోదు చేసి, 290 మంది స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరోవైపు.. డ్రగ్స్ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ చర్యలను పర్యవేక్షించేందుకు ఏర్పాటైన కేబినెట్ ఉపసంఘం శనివారం తొలి సమావేశాన్ని నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మాదకద్రవ్యాల నిరోధక కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని మంత్రి అమన్ అరోడా అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఇది ఒక పార్టీకో, ప్రభుత్వానికో చెందిన సమస్య కాదని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో సామాజిక సంస్థలు, ఎన్జీవోల వంటివి ప్రభుత్వంతో చేతులు కలపాలని పిలుపునిచ్చారు. మరోవైపు.. కేబినెట్ ఉపసంఘం భేటీ అనంతరం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హర్‌పాల్ సింగ్ చీమా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలపై ఆప్ ప్రభుత్వం యుద్ధాన్ని ప్రకటించిందన్నారు. త్వరలోనే రాష్ట్రంలో ఒక్క డ్రగ్ పెడ్లర్ కూడా కనిపించబోరని తెలిపారు.

మధ్యప్రదేశ్ పక్షుల మార్కెట్‌లో బర్డ్ ఫ్లూ

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో ఈ ఏడాది జనవరి 31న పక్షుల మార్కెట్‌లో, అలాగే మూడు పెంపుడు పిల్లుల్లో ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా (హెచ్5ఎన్1) కనుగొన్నట్లు ఆరోగ్య మంత్రిత్వశాఖ శుక్రవారం నిర్ధారించింది. వెంటనే ఆ పిల్లులపై, పక్షుల మార్కెట్‌పై చర్యలు తీసుకున్నామని, కేంద్ర పశు సంవర్ధక శాఖ జారీ చేసిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నియంత్రణా చర్యలు చేపట్టాల్సిందిగా మధ్య ప్రదేశ్ రాష్ట్రాన్ని కోరింది. మార్కెట్‌లోని పక్షులన్నింటినీ చంపేశారని, 21రోజుల పాటు మార్కెట్‌ను మూసివేశారని కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ మార్కెట్‌లో పనిచేసే వారి నుండి నమూనాలు తీసుకుని పరీక్షలకు పంపామని అన్నీ నెగిటివ్ వచ్చాయని తెలిపింది. ఇతర అవసరమైన ప్రజారోగ్య చర్యలన్నీ తీసుకుంటున్నట్లు తెలిపింది. బర్డ్ ఫ్లూగా పిలిచే ఈ వైరల్ వ్యాధి ప్రాథమికంగా కోళ్ళను దెబ్బ తీస్తుంది. అప్పుడప్పుడూ మానవులు, పందులతో సహా క్షీరదాలకు కూడా సోకే అవకాశముందని పేర్కొంది. ప్రధానంగా పక్షుల్లో కనిపించే ఈ వ్యాధి తరచుగా వలస వచ్చే వన్యప్రాణుల ద్వారా కూడా సంక్రమించే అవకాశం వుంది. భారత్‌లో కొన్ని ప్రాంతాల్లో ఈ వైరస్ బయటపడడంతో అవసరమైన అన్ని నిఘా చర్యలు తీసుకోవాల్సిందిగా, కోళ్ళ ఫారాల్లో బయో సెక్యూరిటీ ప్రొటోకాల్స్ (జీవ భద్రతా ప్రమాణాలను)ను పెంచాల్సిందిగా అన్ని రాష్ట్రాలను కేంద్రం కోరింది.

బిసిఐ చైర్మన్‌గా మనన్ కుమార్ మిశ్రా ఏడోసారి ఎన్నిక

న్యూఢిల్లీ : బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది మనన్ కుమార్ మిశ్రా తిరిగి ఎన్నికయ్యారు. దీంతో వరుసగా ఆయన ఏడవసారి ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు బిసిఐ ఒక ప్రకటన విడుదల చేసింది. మిశ్రా బిజెపి పార్లమెంట్ సభ్యులు కూడా. త్వరలోనే న్యాయవాదుల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అదే సమయంలో యువ లాయర్లకు న్యాయవాదుల చట్టం పరిధిలో సంక్షేమ చర్యలు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం వుందన్నారు. బిసిఐ వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఆదివారం జరగాల్సి వుంది.

పాస్‌పోర్టుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి

- కొత్త నిబంధనలతో కేంద్రం గెజిట్

న్యూఢిల్లీ : పాస్‌పోర్ట్ పొందేందుకు ప్రభుత్వం కొత్త నిబంధనలను విడుదల చేస్తూ.. గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 1980 నాటి పాస్‌పోర్ట్ రూల్స్‌లో సవరణ చేసింది. పాస్‌పోర్ట్ దరఖాస్తు చేసుకున్న సమయంలో.. జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని కొత్త రూల్స్‌లో పేర్కొన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం.. 2023, అక్టోబర్ 1 కన్నా ముందు జన్మించిన వాళ్లు.. బర్త్ సర్టిఫికేట్‌ను ప్రూఫ్‌గా ఇవ్వాలని పేర్కొన్నారు. మున్సిపాల్టీల్లో ఇచ్చే బర్త్ సర్టిఫికెట్లు లేదా, మెట్రికులేషన్, స్కూల్ సర్టిఫికెట్లు, లేదా ప్యాన్ కార్డ్, పిపిఒ, ఎల్‌ఐసి బీమా పాలసీ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. ఇక 2023, అక్టోబర్ ఒకటో తేదీ తర్వాత జన్మించిన వారు మాత్రం.. రిజిస్ట్రార్ ఆఫ్ బర్త్స్ అండ్ డెత్స్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఇతర అధికారులు ఇచ్చే జనన ధ్రువీకరణ పత్రాలు సరిపోతాయని ఆ నోటిఫికేషన్‌లో తెలిపారు.

అధికార పరిధులు దాటకండి

- కోర్టులకు సుప్రీంకోర్టు హెచ్చరిక

న్యూఢిల్లీ : న్యాయస్థానాల అధికారాల పరిధి విషయంలో సుప్రీంకోర్టు మరోమారు కీలక ఆదేశాలు జారీ చేసింది. తామెన్నిసార్లు చెబుతున్నా.. కోర్టులు అధికార పరిధులను దాటుతున్నాయని.. ఇది సరైన విధానం కాదని సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఓ కేసులో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అసంతృప్తి వ్యక్తంచేసింది. 'ఈ కేసునే తీసుకుంటే ప్రతివాదిని జిల్లా కోర్టు విడుదల చేసింది. ఈ విషయం తెలిసి కూడా హైకోర్టు అతని పెండింగ్ బెయిల్ దరఖాస్తుపై విచారణ జరిపింది. ఓసారి వ్యక్తి విడుదలైన తర్వాత బెయిల్ దరఖాస్తుకు విలువ ఉండదు. దాన్ని కొట్టివేయాలి. కోర్టు జోక్యం చేసుకొని అందులో తప్పొప్పులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయకూడదు' అని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం పేర్కొంది.

15 ఏళ్లు దాటిన వాహనాలకు ఢిల్లీ బంకుల్లో ఇంధనం బంద్

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో కొలువుదీరిన బిజెపి ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే 15 ఏళ్లు పైబడిన వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల వద్ద ప్రత్యేక గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి మంజిందర్ తెలిపారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామన్నారు. అలాగే ఎత్తైన భవనాలు, హొటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నియామకాలు జరపాల్సిందే

- సమ్మెలో వంద శాతం భాగస్వాములవుతారు
- బెఫి నేతల వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా వంద శాతం బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెలో భాగస్వామ్యం కానున్నట్లు బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఇఎఫ్‌ఐ) ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఆర్. అజయ కుమార్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి పి.వెంకట రాములు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో ప్రధానంగా అన్ని కేడర్లలో తగినంత నియామకాలు జరపాలన్నది ప్రధాన డిమాండ్‌గా చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాల్లో భాగంగా బ్యాంకింగ్ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అన్నారు. ఒకవైపు అన్ని క్యాడర్లలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవటం, మవరోవైపు ఔట్సోర్సింగ్ విధానం అమలుకు పూనుకువడం దారుణమన్నారు. 1991లో కేంద్ర ప్రభుత్వం బిఎస్‌ఆర్‌బిను రద్దు చేసి ఉద్యోగ నియామకాలు నిలిపి వేసిందని, 2000 సంవత్సరంలో విఆర్‌ఎస్ పథకం ప్రవేశపెట్టి లక్ష మంది ఉద్యోగులు, అధికారులను ఇళ్లకు సాగనంపిందని అన్నారు. తర్వాత అనేక పోరాటాల ఫలితంగా ఐబిపిఎస్ ద్వారా 2008 సంవత్సరం నుండి కొంత మేరకు నియామకాలు జరుగుతున్నాయన్నారు. 2020లో బ్యాంకుల విలీనాలు తరువాత క్రమంగా ఉద్యోగ నియామకాలు తగ్గించారని, కొన్ని బ్యాంకులలో పూర్తిగా నిలిపి వేశారని తెలిపారు.

ఉద్యోగులు, అధికారులపై తీవ్ర పని ఒత్తిడి

దీని ఫలితంగా ఉద్యోగులు, అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. కొద్దీ మంది అధికారులు పని, టార్గెట్ల ఒత్తిడితో ఆత్మ హత్యలకు గురి అయ్యారని తెలిపారు. ప్రభుత్వం ఇటీవలి కాలంలో అన్ని రంగాలలో కాలపరిమితితో కూడిన ఉద్యోగ నియామకాలకు తెర లేపిందన్నారు. దీనిలో భాగంగా బ్యాంకింగ్ రంగంలో 4 సంవత్సరాల కాలపరిమితితో ఉద్యోగులు, అధికారుల నియామకాలు ప్రారంభించిందని పేర్కొన్నారు. దీనితో పాటు ఒక సంవత్సర కాల పరిమితితో అప్రెంటిస్ క్లర్క్స్ నియామకాలు చేపట్టిందని పేర్కొన్నారు. వీరికి ఫిక్సడ్‌గా అతి తక్కువ వేతనాలు నెలవారీగా ఇవ్వాలని నిర్ణయించారు. ఈ విధానాలతో నిరుద్యోగుల శ్రమను దోచుకుంటున్నారని అంటున్నారు. లక్షలాది మంది బిజినెస్ ఫెలిసిటేట్స్‌ను నియమిస్తూ బ్యాంకు పనిని టెట్సోర్స్ చేస్తూ వీరికి చేసిన లావాదేవీలకు నామమాత్రపు కమిషన్ ఇస్తున్నారని విమర్శించారు. పర్మనెంట్ గా ఉన్న బ్యాంకు ఉద్యోగాలను తాత్కాలిక, క్యాజువల్ ఉద్యోగాలుగా మార్చివేయటానికి పూనుకుంటున్నారని పేర్కొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులు కనీస వేతనాలు లేవు

ఇప్పటికే సబ్ స్టాఫ్ కేటగిరీలో క్యాజువల్ కాంట్రాక్టు ఉద్యోగులు కనీస వేతనాలు లేక బ్యాంకింగ్ సెక్టార్‌లో శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని తెలిపారు. కావున సబ్ స్టాఫ్ కేటగిరీలో ఉన్న టెంపరరీ ఉద్యోగులందరినీ రెగ్యూలరైజ్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కాలంలో 10 లక్షలగా ఉన్న బ్యాంకు ఉద్యోగ, అధికారుల సంఖ్య 7.50 లక్షలకు తగ్గిపోయిందని అన్నారు. అంటే దాదాపు 2.50 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దీని ఫలితంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటంలో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అందుకే అన్ని క్యాడర్లలో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయటానికి తక్షణం నూతన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అందుకే మార్చి 24, 25 రెండు రోజుల సమ్మె చేయనున్నట్లు తెలిపారు.

ఇవీ డిమాండ్లు ..

- అన్ని కేడర్‌లో నియామకాలు చేపట్టాలి. టెంపరరీ, క్యాజువల్ ఉద్యోగులను రెగ్యులరైజ్
- బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలి.
- ప్రభుత్వ బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేసేలా, ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చేలా డిఎఫ్ఎస్ జారీ చేసిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలి.
- భౌతిక దాడులు, వేధింపుల నుంచి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి తగిన భద్రత కల్పించాలి.
- ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్/ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేయాలి.
- ఐబిఎతో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారించాలి.
- గ్రాట్యుటీ చట్టాన్ని సవరించి ప్రభుత్వ ఉద్యోగుల పథకం తరహాలో గరిష్ట పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడంతోపాటు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలి.
- రాయితీ నిబంధనలపై ఉద్యోగులు, అధికారులకు ఇచ్చే సంక్షేమ ప్రయోజనాలపై ఆదాయపు పన్నును వసూలు చేయకూడదు. యాజమాన్యాలే భరించాలి.
- ప్రభుత్వం ఐడిబిఐ బ్యాంక్‌లో కనీసం 51 శాతం ఈక్విటీ క్యాపిటల్‌ను నిర్వహించాలి.
- బ్యాంకుల్లో శాశ్వత ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు అప్పగించకుండా నేరుగా నియామకాలు చేపట్టాలి. బ్యాంకింగ్ రంగంలో అన్యాయమైన కార్మిక పద్ధతులను ఆపాలి.

ఉత్తరాఖండ్‌లో హిమపాతం

- నలుగురు మృతి
- 46 మందిని రక్షించిన బృందాలు
- ఐదుగురు గల్లంతు

సంఘటనా ప్రాంతం వద్ద సహాయక చర్యలు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో సంభవించిన ఆకస్మిక హిమపాతం ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ఐదుగురు ఆచూకీ తెలియాల్సి ఉంది. వీరి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఉత్తరాఖండ్‌లో చమోలి జిల్లాలోని సరిహద్దు గ్రామం మానా సమీపంలో శుక్రవారం ఉదయం ఆకస్మిక హిమపాతంతో బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్‌ఒ)కు చెందిన కార్మికులు చిక్కుపోయిన సంగతి తెలిసిందే. భారీ హిమపాతంతో బిఆర్‌ఒ శిబిరం పూర్తిగా మంచు కింద కూరుకుపోయింది. అధికారుల సమాచారం ప్రకార నిర్మాణ పనుల్లో మొత్తం 57 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఇద్దరు సెలవుపై వెళ్లారు. దీంతో ప్రమాదం సమాయంలో 55 మంది ఉన్నారు. హిమపాతంతో వీరంతా దాదాపు ఆరు అడుగుల లోతులో మంచులో కూరుకుపోయారు. వీరిలో 46 మందిని భారత సైన్యం, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) బృందాలు రక్షించాయి.

సమీపంలోని జోషిమఠ్‌లో ఆసుపత్రికి తరలించారు. వీరిలో చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందినట్లు అధికారులు శనివారం తెలిపారు. అలాగే మరో 8 మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. మరో 5 మంది కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రధాన రహదారి నుంచి 20 కిలోమీటర్లకు పైగా రోడ్డు మంచుతో కప్పబడి ఉందని, దాదాపు 5 అడుగుల ఎత్తున మంచు పేరుకుపోయిందని, దీంతో సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ ధామి శనివారం మనాకు చేరుకుని ప్రమాద ప్రాంతాన్ని ఏరియల్ సర్వే నిర్వహించారు. అలాగే చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించారు.

మానా అనేది టిబెట్ సరిహద్దులో భారత్‌కు చివరి గ్రామం. ఈ గ్రామం సముద్రమట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో, బద్రీనాథ్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ బిఆర్‌ఒ నేతృత్వంలో రహదారి పనులు నిర్వహిస్తున్నారు.

కేరళలో మహిళలపై తగ్గిన నేరాలు : పినరయి విజయన్

తిరువనంతపురం : కేరళలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవల వల్ల మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గిపోయాయని ముఖ్యమంత్రి పినరయి విజయన్ శనివారం చెప్పారు. అయితే కేరళ వంటి ప్రగతిశీల సమాజంలో కూడా మహిళలపై నేరాలు చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. కేరళ మహిళా కమిషన్ నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. మహిళలపై నేరాలు జరగకుండా అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం వుందన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన చరిత్ర రాష్ట్రంలో వున్నా.. చాలామంది మహిళలు బయటకు రావడానికి ధైర్యం చేయడం లేదన్నారు. ఫలితంగా నేటి రోజుల్లో అందుబాటులో వున్న అనేక అవకాశాలను మహిళలు ఉపయోగించుకోలేకపోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం వుందన్నారు. గత మూడు దశాబ్దాల్లో సమాజంలో మహిళా సాధికారతకు సంబంధించి గణనీయమైన మార్పులు తీసుకురావడంలో మహిళా కమిషన్ చాలా పాటు పడిందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యకలాపాలు ఇలాగే కొనసాగాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం, లింగ సమానత్వం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిపిన మొదటి రాష్ట్రం కేరళ అని, ఇందుకోసం ఐక్యరాజ్య సమితి నుండి ప్రశంసలు కూడా అందాయని చెప్పారు.

ప్రపంచశక్తిగా భారత్ : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: ఇంతకాలం శ్రామికశక్తిగా పేరుగాంచిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచశక్తిగా మారుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మహాకుంభమేళా నిర్వహించి భారత్ తన నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని ఆయన తెలిపారు. రోజుకో రికార్డును సృష్టిస్తూ, నిర్వహణా నైపుణ్యాన్ని, ఆవిష్కరణల సామర్థ్యాన్ని చాటుతూ భారత్ ఎదుగుదలను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని ఆయన చెప్పుకొచ్చారు. ఢిల్లీలో శనివారం నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధాని ప్రసంగించారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతోందని చెబుతూ ఎఐ సదస్సులో కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందన్నారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్, గ్లోబల్ డిప్లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు.

భవిష్యత్తులో అమెరికా అధ్యక్షుడు జెడి వాన్స్

- ఎలాన్ మస్క్ అంచనా

వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌ను ఉద్దేశించి టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో అమెరికాకు వాన్స్ అధ్యక్షుడు అవుతారని అంచనా వేశారు. దేశానికి మంచి నాయకుడిగా ఉంటారంటూ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఎలాన్ కొనియాడారు. 'అమెరికా ఉపాధ్యక్షుడి హోదాలో ఉన్న వాన్స్ అత్యుత్తమంగా పని చేస్తున్నారు. ఆయన దేశానికి కాబోయే అధ్యక్షుడు' అంటూ మస్క్ ఓ పోస్టుకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఈ పోస్టు నెట్టింట వైరల్‌గా మారింది. కాగా..అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంలో మస్క్ కీలకపాత్ర పోషించారు. ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి టెస్లా అధినేత నేతత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్).. ప్రభుత్వ విభాగాల్లో ప్రక్షాళన కోసం పలు కీలక విధానాలు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో 28వ స్థానంలో భారత్

- దేశంగా పైస్థాయిలో వున్నా సగటు భారతీయుడి స్థాయి తక్కువే
- సిఐడిఇ నివేదిక

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మాత్రం 28వ స్థానంలో వుంది. ఈ విషయాన్ని ఐసిఆర్ఐఇఆర్ (అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలపై పరిశోధన జరిపే భారత కౌన్సిల్) తన సెంటర్ ఫర్ ఇంటర్‌నెట్ అండ్ డిజిటల్ ఎకానమీ (సిఐడిఇ) నివేదికలో పేర్కొంది. 'భారత్ ఒక దేశంగా మొత్తం స్థాయిలో అధిక స్థాయి డిజిటలైజేషన్‌ను సాధించినప్పటికీ, సగటు భారతీయుడి డిజిటలైజేషన్ స్థాయి మాత్రం చాలా తక్కువగానే వుంది.' అని నివేదిక పేర్కొంది. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ఇంటర్‌నెట్ అనుసంధానత డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పరిమాణంతో, అలాగే వినియోగదారుల వ్యయంతో పోల్చుకుంటే అంత ఎక్కువగా లేదు. డిజిటల్ రంగంలో పెట్టుబడులు మెరుగుపరుచుకోవడానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టే సామర్థ్యాలు వున్నప్పటికీ ఈ అసమానతలు తీవ్రంగా వున్నాయని నివేదిక పేర్కొంది. వాస్తవానికి, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఆర్థిక వ్యవస్థతో పోల్చుకుంటే రెండు రెట్ల వేగంతో వృద్ధి చెందుతోంది. 2029 నాటికి ఐదవ ఆర్థిక వ్యవస్థగా మారగలదని భావించబడుతోందని నివేదిక పేర్కొంది. అలాగే పై రెండు ర్యాంక్‌లను కలుపుకుని మొత్తంగా చూసినట్లైతే 8వ స్థానంలో భారత్ వుందని పేర్కొంది. యాక్సెస్ నాణ్యత, సామర్థ్యాలు, డేటా ఇంటెన్సిటీ, ఫిన్‌టెక్ పరిశ్రమ, ఎఐ సంసిద్ధత, హరిత ఇంధన పెట్టుబడులు వంటి పలు ప్రామాణికాలను ఉపయోగించి ఈ నినవేదిక రూపొందించారు. సాంకేతికను వినియోగించుకోవడంలో కూడా భారతీయులు, భారతీయ సంస్థలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని నివేదిక పేర్కొంది. అమెరికా, చైనా తర్వాత భారత్ ఐటి రంగం మూడో స్థానంలో వుండడం, అత్యధిక స్థాయిలో సమాచార, కమ్యూనికేషన్ సాంకేతికతలను పుణికిపుచ్చుకోవడం ఇందుకు కారణమని పేర్కొంది. భారత్‌లో చూసినట్లైతే దక్షిణ, పశ్చిమాది రాష్ట్రాలు చాలా ముందంజలో వుండగా, తూర్పు, ఉత్తరాది రాష్ట్రాలు కొంచెం వెనుకబడ్డాయని నివేదిక పేర్కొంది.

జెలెన్‌స్కీ ఒక మూర్ఖుడు : రష్యా విమర్శ

మాస్కో : వైట్‌హౌస్‌లో ఘర్షణ పడుతున్న సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై చేయి చేసుకోకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంయమనం పాటించారని రష్యా వ్యాఖ్యానించింది. జెలెన్‌స్కీ ఒక మూర్ఖుడని విమర్శించింది. జెలెన్‌స్కీ అమెరికా పర్యటన పూర్తిగా విఫలమైందని, ఇది పూర్తిగా రాజకీయ, దౌత్య వైఫల్యమేనని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జకిరోవా వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌లో రష్యా లక్ష్యాలు మారలేదని చెప్పారు. ఈ మేరకు జకరోవా టెలిగ్రామ్‌లో పోస్టు పెట్టారు. 2022లో ఉక్రెయిన్‌పై దాడి జరిగినపుడు ఎలాంటి మద్దతు లేకుండా తాము ఒంటరైపోయామని వైట్‌హౌస్‌లో జెలెన్‌స్కీ చెప్పడం ఆయన అబద్ధాల్లో కెల్లా అతిపెద్ద అబద్ధమని ఆమె పేర్కొన్నారు. మూర్ఖుడైన జెలెన్‌స్కీని తన్నకుండా ట్రంప్, వాన్స్‌లు ఎలా సంయమనం పాటించారో చూస్తే ఆశ్చర్యమనిపిస్తుందని జకరోవా తన పోస్టులో పేర్కొన్నారు. తనకు అన్నం పెట్టిన చేయినే కీవ్ నేత కొరికాడని ఆమె విమర్శించారు. ప్రతి ఒక్కరితోనూ ఆయన వ్యవహార శైలి అలానే వుంటుందని ఆమె పేర్కొన్నారు. 'దురుసుగా వుండే పంది'తో జెలెన్‌స్కీని పోలుస్తూ రష్యా భద్రతా మండలి డిప్యూటీ హెడ్ దిమిత్రి మెద్వెదెవ్ వ్యాఖ్యలు చేశారు. ఓవల్ హౌస్‌లో ఆయనకు మంచి శాస్తి జరిగిందన్నారు. ఇరువురు నేతల మధ్య జరిగిన ఘర్షణ చారిత్రకమని రష్యా డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అధినేత కిరిలల్ దిమిత్రివ్ వ్యాఖ్యానించారు.

రష్యాతో యుద్ధానికి తెర దించి, శాంతి ఒప్పందం కుదుర్చుకోవడానికి వైట్‌హౌస్‌కు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎలాంటి ఒప్పందం లేకుండానే వైట్‌హౌస్‌ను అర్ధంతరంగా వీడాల్సి వచ్చింది. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో శుక్రవారం జెలెన్‌స్కీ భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఇరువురు నేతల మధ్య మీడియా సమక్షంలోనే ఇరువురు నేతల మధ్య వాగ్వివాదం, ఘర్షణ చోటు చేసుకున్న సంగతి విదితమే.

బ్రిటన్ ప్రధానితో భేటీ..

తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆదివారం యురోపియన్ నేతల సదస్సు జరగనుంది. ఇందులో భాగంగా బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్‌తో జెలెన్‌స్కీ భేటీ కానున్నారు. ప్రస్తుత పరిణామాల అనంతరం పశ్చిమ దేశాలు, యూరప్‌వ్యాప్తంగా నేతలు జెలెన్‌స్కీకి మద్దతు తెలిపారు. జెలెన్‌స్కీ ఎన్నటికీ ఒంటరి కాబోరని యురోపియన్ యూనియన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ స్పష్టం చేశారు. 'ధైర్యంగా నిర్భయంగా వుండండి' అంటూ ఇయు కమిషన్, యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు సంయుక్త ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌లో శాశ్వత శాంతిస్థాపన కోసం తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కోర్టు ఆదేశాలు లేకపోయినా.. నిర్మాణ కార్మికులకు పరిహారం చెల్లించాల్సిందే

- ఎన్‌ఆర్‌సి రాష్ట్రాలకు సుప్రీంకోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ : ప్రభుత్వం తీసుకొనే చర్యల వల్ల ఉపాధికి దూరమయ్యే నిర్మాణ రంగ కార్మికులకు తగిన పరిహారం తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని, ఇందుకోసం ప్రత్యేకంగా కోర్టులు ఉత్తర్వులు ఇచ్చినా..ఇవ్వకపోయినా పరిహారం చెల్లించితీరాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా గాలి నాణ్యత పెంచేందుకు దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లోనూ, ఢిల్లీలోనూ నిర్మాణ కార్యాకలాపాలపై ఆంక్షలు విధిస్తూవచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆంక్షల అమలు నిర్మాణ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసిందని దాఖలైన పిటీషన్ విచారణలో సుప్రీంకోర్టు పై ఆదేశాలు జారీ చేసింది. ఆంక్షల కారణంగా పని కోల్పోయే కార్మికులకు నిర్దిష్టమైన కోర్టు ఆదేశాలు లేకపోయినా పరిహారం చెల్లించాల్సిందేనని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జాల్ భుయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఎన్‌సిఆర్ పరిధిలోని హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఈ ఆదేశాలు ఇచ్చింది. లేబర్ సెస్ ద్వారా సేకరిస్తున్న నిధులను ఇందుకోసం వెచ్చించాలని స్పష్టం చేసింది. గాలి నాణ్యత మెరుగుపర్చడానికి గ్రాడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌ఎపి)ను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. '2024, 2025 సంవత్సరాలకు సంబంధించి, పరిహారం చెల్లించాలని మేము ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసాము. జిఆర్‌ఎపి చర్యల అమలు కారణంగా నిర్మాణ కార్యకలాపాలు ఆపివేసిన ప్రతిసారీ 2021 నవంబర్ 24న ఇదే కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం బాధిత కార్మికులకు పరిహారం చెల్లించాలని మేము స్పష్టం చేస్తున్నాము' అని ధర్మాసనం పేర్కొంది. 'పరిహారం చెల్లించాలని కోర్టు నుండి నిర్దిష్ట ఆదేశాలు లేకపోయినా, ఈ దేశరాజధాని ప్రాంతాల (ఎన్‌సిఆర్) రాష్ట్రాలు పరిహారం చెల్లించాలి' అని ధర్మాసనం తెలిపింది. ఎన్‌సిఆర్ పరిధిలోకి రాజస్థాన్‌లోని రెండు జిల్లాలు, హర్యానాలోని 14 జిల్లాలు, ఉత్తరప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలు వస్తాయి.

సిపిఎం మహారాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా అజిత్ నవాలే ఎన్నిక

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం మహారాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా అజిత్ నవాలే ఎన్నికయ్యారు. 50 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికయింది. అందులో 15 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికయింది. మహారాష్ట్రలోని పర్భాని జిల్లా సేలు నగరంలో మూడు రోజుల పాటు జరిగిన సిపిఎం మహారాష్ట్ర 24వ రాష్ట్ర మహాసభ శనివారం ముగిసింది. ఈ మహాసభకు సిపిఎం సమన్వయకర్త ప్రకాష్ కరత్, పొలిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, అశోక్ దావలే, కేంద్ర కమిటీ సభ్యులు మరియం దావలే తదితరులు హాజరయ్యారు. సిపిఎం మహారాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉదయ్ నార్కర్ రాజకీయ, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై వివిధ జిల్లాలు, రంగాల వారీ ప్రతినిధులు చర్చించారు. అనంతరం మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజా సమస్యలపై పోరాటాన్ని తీవ్రతరం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది. బిజెపిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాటంతో సహా ప్రజా, వర్గ పోరాటాలను బలోపేతం చేయాలని ప్రకాష్ కారత్ పిలుపు ఇచ్చారు. అలాగే లౌకిక శక్తులన్నీ మరింత ఐక్యం కావాలన్నారు.

మహిళల ప్రాతినిధ్యంతోనే తీర్పుల్లో నాణ్యత

- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : సైన్యంలో, న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని గొప్పలు చెప్పుకుంటే సరిపోదని, వారు పనిచేసుకోవడానికి సురక్షితమైన, అనువైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు సరైన మార్గదర్శకాన్ని అందించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టుల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితేనే స్త్రీ, పురుష సమానత్వ భావన విస్తృతమవుతుందని, అదేవిధంగా తీర్పుల్లో నాణ్యత మెరుగవుతుందని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. పనితీరు సంతృప్తికరంగా లేదంటూ ఇద్దరు మహిళా జడ్జీలను విధుల నుంచి తొలగిస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు ధర్మాసనం రద్దు చేసింది. వారిపై తీసుకున్న చర్యలు ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా, శిక్షించేలా ఉన్నాయని ఆక్షేపించింది. ఇద్దరు మహిళా జడ్జీలను 15 రోజుల్లోగా తిరిగి నియమించాలని ఆదేశించింది. గత ఏడాది డిసెంబరు 17న ఈ కేసు విచారణ పూర్తి చేసిన ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది. తాజాగా ఈ తీర్పు వెలువరించింది. గర్భస్రావమైన మహిళలు శారీరకంగా, మానసికంగా ఎదుర్కొనే సమస్యలు వారి పనితీరుపైనా ప్రభావం చూపుతాయని పేర్కొంది. మహిళా న్యాయాధికారుల కష్టాలను హైకోర్టు అర్థం చేసుకోలేదని అభిప్రాయపడింది. ఆరుగురు మహిళా జడ్జీల పనితీరు సక్రమంగా లేదని పేర్కొంటూ 2023 నవంబరులో మధ్యప్రదేశ్ ప్రభుత్వం వారిని విధుల నుంచి తొలగించింది. ఈ కేసును సుమోటోగా చేపట్టిన సుప్రీంకోర్టు సూచనతో మధ్యప్రదేశ్ హైకోర్టు విస్తృత ధర్మాసనం పునర్విచారణ జరిపి నలుగురు జడ్జీలను తిరిగి విధుల్లోకి తీసుకుంది. మరో ఇద్దరు మహిళా జడ్జీల తొలగింపును సమర్థించుకుంది. అయితే సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఇద్దరు జడ్జీలు తిరిగి నియమితులుకానున్నారు.

ఎస్‌సి కమిషన్‌లో ఖాళీల భర్తీపై నిర్లక్ష్యం

- కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శ

న్యూఢిల్లీ : షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్‌ను కేంద్రంలోని మోడీ సర్కార్ ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపి ప్రభుత్వ దళిత వ్యతిరేక మనస్తత్వానికి ఇదొక రుజువు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దళితుల హక్కులను పరిరక్షించే ఎస్‌సి కమిషన్‌లో రెండు కీలకమైన పదవులు ఖాళీగా వున్నాయని, గతేడాదిగా వీటిని భర్తీ చేయలేదని పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థ అయిన ఈ కమిషన్‌ను ఇలా బలహీనపరచడమంటే దళితుల సామాజిక హక్కులపై, రాజ్యాంగ వ్యవస్థపై నేరుగా దాడి చేయడమేనని విమర్శించారు. సాధ్యమైనంత త్వరగా కమిషన్‌లోని అన్ని ఖాళీలను భర్తీ చేయాలని ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతమున్న కమిషన్ ఏడవది, దీన్ని గతేడాది మార్చి 9న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేశారు. ఛైర్‌పర్సన్‌ను, ఇద్దరు సభ్యులను నియమించారు. ఇతర సభ్యులను లేదా ఉపాధ్యక్షుడిని ఇంతవరకు నియమించలేదు. రాజ్యాంగం ప్రకారం కమిషన్‌కు ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, ముగ్గురు సభ్యులు వుండాలి. కాగా దీనిపై స్పందించాల్సింది కమిషన్ కాదని కమిషన్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టుల మృతి

కిష్టారం: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి తుపాకీ మోతలతో దద్దరిల్లింది. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్టు సమాచారం అందడంతో కోబ్రా, డీఆర్జీ, జిల్లా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. సుమారు 500 మందితో కూడిన భద్రతా దళాలు నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టాయి. ఇరు వర్గాల మధ్య నాలుగు విడతలుగా కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు దట్టమైన అటవీ మార్గంలో పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురు కాల్పుల్లో మరణించిన ఇద్దరు మావోయిస్టులతో పాటు వారికి సంబంధించిన మారణాయుధాలు, ఇతర వస్తు, సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

మీ కోసం

వంట గదిలోకి చీమలు రాకుండా ఉండాలంటే.. ఒక దోసకాయను ముక్కలుగా కోసి చీమలు వచ్చే దగ్గర పెట్టాలి.

జీవన సౌరభం

ప్రతి పనిలోనూ విజయం సాధించాలంటే అతిగా ఆలోచన చేయడం మానాలి.

సిగ్గుపడ్డ సింహం

ఒక అడవిలో చిట్టి అనే ఉడుత ఉండేది. ప్రతిరోజూ అడవిలో దొరికే పండ్లు, మొక్కల లేత చిగుర్లు తింటూ ఎంతో ఆనందంగా జీవించేది. ఆ చెట్టు మీద నుంచి ఈ చెట్టు మీదకు, ఈ చెట్టు నుంచి ఆ చెట్టు మీదకు దుంకుతూ ఎంతో ఉల్లాసంగా తిరిగేది. ఒకనాడు ఉడుత పట్టు తప్పి చెట్టు కింద పడుకున్న సింహంపై పడింది. గాఢ నిద్రలో ఉన్న సింహం దబాలున లేచింది.

'ఏయ్! చిట్టి ఉడుత.. ఎలా ఉంది నీ వొళ్ళు? ఈ అడవికే రాజునైన నా మీదనే పడతావా? నాకు నిద్రాభంగం కలిగిస్తావా?' అని గాండ్రించింది. ఆ అరుపుకు ఉడుత చెట్టుపైకి పరుగెత్తింది. ఈసారి సింహం కోపం నషాలనికెక్కింది. 'ఎంత ధైర్యం నీకు? చిటికెడంత లేవు. నేను అరుస్తుంటే నిర్లక్ష్యంగా చెట్టుపైకి ఎక్కుతావా? కిందికి రా.. నిన్ను నమలకుండా గుటుక్కున మింగేస్తా' అని గాండ్రించింది. సింహం మాటలు విన్న ఉడుత గజగజ వణుకుతూ 'సరే' అంటూ చెట్టు కిందికి దిగింది. చెట్టు దిగిన ఉడతను సింహం గబాల్న పట్టుకుంది.

'మహారాజా! నిన్ను చూడలేదు. పట్టు తప్పి పడిపోయాను. కావాలని చేయలేదు' అని సింహం పంజాలో చిక్కుకున్న ఉడుత బతిమిలాడింది. 'సరే కానీ, ఒక షరతు. నా ప్రశ్నకు జవాబు చెప్పితే నిన్ను వదిలి పెడతాను' అంది సింహం. 'ఏమిటి మహారాజా! మీ ప్రశ్న? అడగండి' అంది ఉడుత. 'వయసులో చాలా చిన్నదానవు. రోజూ ఎంతో సంతోషంగా, ఆనందంగా, ఉల్లాసంగా ఎలా ఉంటావు? ఆడుతూ పాడుతూ గంతులు వేస్తూ ఏ చీకూ చింత లేకుండా ప్రశాంతంగా ఎలా గడుపుతున్నావు?' ఈ అడవికే రాజైన నేను ఏనాడూ ప్రశాంతంగా ఉండలేకపోతున్నాను' అని వాపోయింది సింహం.

ఉడత భయపడుతూనే 'నిన్ను చూస్తే నాకు మాటలు రావడం లేదు. భయమేస్తుంది. నన్ను వదిలిపెట్టు. చెట్టు పైన జవాబు ఉంది. నేను పైకి ఎక్కి నీ ప్రశ్నకు జవాబు చెబుతాను' అంది ఉడుత. 'సరే'నని సింహం ఉడుతను వదిలిపెట్టింది. వెంటనే ఉడుత చెట్టు కొమ్మ పైకి వెళ్లి 'నా మనసులో ఎలాంటి చెడ్డ ఆలోచనలు ఉండవు. నేను ఎవరినీ చంపి తినను. ఎవరికీ హాని చేయను. అడవి అంతటికీ రాజును కావాలన్నా దురాశ అసలే ఉండదు. ఇవన్నీ లేకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. అందుకే అన్నీ ఉన్న మీరు అశాంతిగా ఉంటున్నారు' అని ఉడుత చెప్పింది. ఆ మాటలు విన్న సింహం సిగ్గుపడి మెల్లగా అక్కడినుండి వెళ్లిపోయింది.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
94415 61655.

నేను గీసిన బొమ్మ





దాసరి క్రాంతి,
2వ తరగతి,
సెయింట్‌జోన్స్
ఇంగ్లీషుమీడియం స్కూల్,
విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సరికొత్త దారిలో

వంద రోజుల పెళ్లి సందడి!

పెళ్లికి ముహూర్తం కుదిరింది. నగలు ఏ షాపులో కొనాలి. బట్టలు ఎక్కడ బాగుంటాయి. విందు ఎంతమందికి చేయాలి, ఎన్ని వంటకాలు ఉండాలి వంటి బోలెడు పెళ్లి పనులతో అమ్మానాన్న తెగ హడావిడి పడిపోతారు. ఇక పెళ్లి కుదిరిన కొత్త జంట ప్రీ వెడ్డింగ్ షూట్‌కి ఎక్కడికి వెళ్లాలి? ఏ డ్రస్సులు వేసుకోవాలి! ఎలా ముస్తాబవ్వాలి! వంటి ఆలోచనలతో ఉబ్బితబ్బిబ్బవుతారు. అయితే ఒక్కసారి రాజమండ్రి ర్యాలీకి చెందిన ఈ యువజంట తమ పెళ్లిని ఎలా జరుపుకుంటున్నారో తెలుసుకుందాం. సమాజానికి సందేశం ఇచ్చేలా వారు ఎంచుకున్న మార్గం ప్రతి ఒక్క తల్లీదండ్రిని, యువతీయువకులని మార్గనిర్దేశం చేస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.

రాజమండ్రి ఆత్రేయపురం మండలం, ర్యాలీ గ్రామ వాస్తవ్యుడైన చిరంజీవి మోహిత్‌కి అమలాపురం రూరల్ మండలం బండారు లంకకి చెందిన చి.ల.సౌ సాయి సీతకి ఈ మార్చి 12న వివాహం జరగనుంది. ఇద్దరూ డాక్టర్లు. ఫిజియోథెరపిస్టులుగా పనిచేస్తున్నారు. మోహిత్ లండన్‌లో వైద్యవిద్య అభ్యసించారు. ప్రఖ్యాత ఇంద్రజాలికుడు చింతా శ్యామ్‌కుమార్ తనయుడే ఈ మోహిత్. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, సమాజాన్ని చైతన్యం చేయాలన్న సదుద్దేశం ఉన్న వ్యక్తి శ్యామ్‌కుమార్. తన ఇంద్రజాల విద్యతో దేశవిదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా ఉన్నారు. సేవాకార్యక్రమాలు చేయడంలో కూడా ముందుంటారు. తండ్రిని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగిన మోహిత్ ఇంద్రజాల విద్యలో సిద్ధహస్తుడు. తండ్రితో వేదికపై ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన అనుభవం కూడా ఉంది. తండ్రి సేవాగుణాన్ని కూడా మోహిత్ పుణికిపుచ్చుకున్నాడు. ఇప్పుడదే తనని, తన కాబోయే శ్రీమతిని ఆదర్శ వ్యక్తులుగా నిలబెట్టింది.

గతేడాది డిసెంబరు 6న మోహిత్, సీతకి నిశ్చితార్థం జరిగింది. అంటే పెళ్లి రోజుకు సరిగ్గా వంద రోజుల క్రితం అన్నమాట. ఈ వంద రోజుల్లో వంద కార్యక్రమాలు లక్ష్యంగా పెళ్లి పనులను వినూత్నంగా, సమాజహితంగా చేయాలని తండ్రి శ్యామ్‌కుమార్ ఆశపడ్డారు. తండ్రి కోరికని మోహిత్ గౌరవించాడు. మోహిత్ అడగగానే సీత కూడా ఒప్పుకుంది. పెళ్లికి ముందు నుంచే ఒకరి అభిప్రాయాలు ఒకరు గౌరవించుకుంటున్న ఈ యువజంటని చూసి బంధుగణమంతా తెగ ముచ్చట పడిపోతోంది.

మోహిత్, సీత నిశ్చితార్థం అయిన రోజు నుండి వలసకూలీలకు, వృద్ధులకు, పేదలకు అన్నదానం, వస్త్రదానం, విద్యావ్యాప్తి, ట్రాఫిక్ అవగాహనా ర్యాలీలు, వైద్య సేవలు వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. తాము చేస్తున్న పనుల గురించి ఆ యువ జంట ఏం చెప్పారంటే..

చైనా విద్యావిధానం స్ఫూర్తితో ...

నాన్న ప్రారంభించిన ట్యూషన్ సెంటర్లలో పిల్లలకు ప్రయోగాత్మక విద్యని అందించడం ఈ వంద రోజుల లక్ష్యంలో ఒకటిగా పెట్టుకున్నాం. తరువాత కూడా ఈ విధానం కొనసాగిస్తాం. నేను విదేశాల్లో చదువుకునేటప్పుడు చైనా వెళ్లాను. అక్కడ పాఠశాల విద్య చూసి నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఇక్కడిలా బట్టీపట్టడాలు లేవు. అంతా ప్రాక్టికల్‌గా ఉంటుంది. నా శక్తి కొద్దీ మా ట్యూషన్ సెంటర్లలో అది ప్రారంభించాను. పెళ్లి ఖర్చుల్లో కొంత తగ్గించుకుని పిల్లలకు అవసరమైన సామగ్రి కొన్నాను' అని మోహిత్ చెప్పాడు.

బ్లైండ్ ఫోల్డ్ బైక్ డ్రైవింగ్ థ్రిల్లింగ్‌గా అనిపించింది

'ఫిజియోథెరపిస్టులుగా తీరిక లేకుండా ఉంటాం. అయినా కొంత సమయం కేటాయించుకుని సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. నాకైతే బ్లైండ్ ఫోల్డ్ బైక్ డ్రైవింగ్ (కళ్లపై కరాచీ నూక వేసుకుని, కళ్లకి గంతలు కట్టుకుని బైక్ నడపడం) చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని నిర్దేశించుకున్నాం. 'వాహనాలను గుడ్డిగా నడపొద్దు. జాగ్రత్తగా ఉండండి' అని అవగాహన కల్పిస్తూ ఆ ర్యాలీ చేశాం. చాలామంది మా ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. సేవ చేయడం, అవగాహన కల్పించడం విధిగా పెట్టుకున్న మోహిత్ కుటుంబంలో నేను భాగమవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అని సీత తన ఆనందాన్ని వ్యక్తపరిచారు.

పెళ్లి పత్రికతో ఓ మొక్క

పెళ్లి పత్రిక, ఆహ్వాన వీడియో కూడా ఈ యువజంట వినూత్నంగా నిర్దేశించుకున్నారు. మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తూ పెళ్లి పత్రికతో పాటు ఓ మొక్క అందించాలని నిర్ణయించుకున్నారు. అలాగే అన్ని మతాలు సమానమనే స్ఫూర్తి సమాజానికి తెలియజేసేలా పెళ్లి ఆహ్వాన వీడియో సిద్ధం చేశారు. హిందూ, ముస్లిం, చర్చిలకి ఆయా వస్త్రధారణతో వెళ్లి, అక్కడ ఉండే పేద, సాదలకు అన్నదానం, వస్త్రదానం చేస్తూ ఈ వీడియోని రూపొందించారు. తూర్పు గోదావరి కలెక్టరుతో త్వరలో దాన్ని విడుదల చేస్తున్నారు.

పెళ్లి సందర్భంగా ఈ జంట తీసుకున్న నిర్ణయాలు, ఆచరిస్తున్న విధానాలు సమాజానికి ఎంతో ఉపయోగపడేవి. 'పెళ్లంటే హంగు, ఆర్భాటాలు కాదని అవగాహన కల్పించడం' అని చాటి చెబుతున్న ఈ నూతన వధూవరులు భవిష్యత్తులో మరిన్ని సమాజహిత కార్యక్రమాలను చేయాలని మనసారా ఆశిద్దాం..

– జ్యోతిర్మయి

మ్యాజిక్ ఫ్యామిలీ

శ్యామ్ కుమార్ ఇంద్రజాలంలో ఎంత పేరు సంపాదించారంటే, ఆయన ఫ్యామిలీని మ్యాజిక్ ఫ్యామిలీ అని అందరూ పిలుస్తారు. ఇప్పుడు ఆ కుటుంబంలోకి సీత అడుగుపెట్టబోతోంది. అందుకే మోహిత్ తనకి కూడా మ్యాజిక్ నేర్పించాడు. 'చిన్నప్పటి నుండే నేను ఈ విద్య నేర్చుకున్నాను. అయితే సీత చాలా తక్కువ కాలంలోనే దీన్ని వంటబట్టించుకుంది. నాతోపాటు తను కూడా మ్యాజిక్ షో చేస్తుంటే ఆశ్చర్యమేస్తుంది' అని కాబోయే భార్య గురించి మోహిత్ ఒకింత గర్వంగా చెప్పారు.

'కన్నప్ప' రెండో టీజర్

మంచు విష్ణు నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం నుంచి తాజాగా రెండో టీజర్ విడుదలైంది. ముఖేశ్ కుమార్ సింగ్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ వంటి అగ్ర నటులు ఈ సినిమాలో కీలకపాత్రలు పోషించారు. మోహన్‌బాబు నిర్మాత. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా టీజర్ విడుదల చేసింది. తిన్నడు పాత్రలో విష్ణు, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ దేవిగా కాజల్ కనిపించారు. టీజర్ చివర్లో రుద్రగా ప్రభాస్ కనిపించారు.



21న ఆది సినిమా

ఆది సాయికుమార్ నటిస్తున్న కొత్త చిత్రం 'షణ్ముఖ'. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని సాపాని బ్రదర్స్ రూపొందించారు. అవికా గోర్ హీరోయిన్‌గా నటించారు. తులసీరామ్ సాపాని, షణ్ముగం సాపాని, రమేశ్ యాదవ్ నిర్మించారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోందని, మార్చి 21న ఈ సినిమాను వివిధ భాషల్లో విడుదల చేయబోతున్నామని తాజాగా చిత్రబృందం ప్రకటించింది. 'కేజీఎఫ్, సలార్' చిత్రాలకు సంగీతం అందించిన రవి బసూర్ ఈ సినిమాకి మ్యూజిక్ అందించారు. ఈ చిత్రంలో ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించారు.

లేనిపోనివి రాయకండి

'సంక్రాంతికి వస్తున్నాం'తో విజయం అందుకున్న అనిల్ రావిపూడి సినిమా సక్సెస్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, సోషల్ మీడియాలో వస్తోన్న వీడియోల గురించి మాట్లాడారు. 'నేను మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిని. పరిశ్రమలోకి అడుగుపెట్టి 20 ఏళ్లు అవుతోంది. రచయితగా పేరు అందుకున్నాక డైరెక్షన్‌లోకి వచ్చా. దర్శకుడిగా నా ప్రయాణం మొదలై 10 ఏళ్లు అవుతోంది. ఇన్నేళ్లలో ప్రేక్షకులు నాపై చూపించే ప్రేమాభిమానాలే నాకు ఆనందాన్ని ఇచ్చాయి. కొందరు నా గురించి అందమైన వాయిస్ ఓవర్ ఇచ్చి ఇష్టమొచ్చినట్టు వీడియోలు క్రియేట్ చేస్తున్నారు. అవి చూసిన మా బంధువులు నా సతీమణికి పంపి అనిల్ గురించి ఇలాంటి కథలు రాస్తున్నారేంటని అడుగుతున్నారు. నేను ఇప్పటికే సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాను. కాబట్టి, మర్యాదగా వీడియోలు తీసేయండి. అలాంటి వీడియోల వల్ల ఎంతోమంది వ్యక్తిగతంగా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, లేనిపోని వార్తలు రాయొద్దు' అని అనిల్ రావిపూడి కోరారు.

మళ్లీ నటిస్తా ...

90వ దశకం నటి రంభ మళ్లీ ఇండస్ట్రీలో అడుగుపెడతానని అంటున్నారు. తెలుగు, తమిళం, మలయాళ, హిందీ, కన్నడ ఇలా అన్ని భాషల్లో నటించిన ఆమె పెళ్లి తరువాత ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. తాజాగా తన రీ ఎంట్రీ గురించి ఆమె మాట్లాడారు. 'నా ఫస్ట్ ఛాయిస్ ఎప్పుడూ సినిమానే. ఎలాంటి ఛాలెంజింగ్ రోల్స్ చేసేందుకు అయినా నేను సిద్ధంగా ఉన్నాను. ఇదే సరైన సమయం అని నేను భావిస్తున్నాను. కొత్త పాత్రలను ఎంచుకుని, మళ్లీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే సినిమాలతో రీ ఎంట్రీ ఇవ్వాలని ఎదురు చూస్తున్నాను' అని అన్నారు.

మంచి నటిగా రాణిస్తా : ప్రియ కొమ్మినేని



'చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చెప్పలేనంత పిచ్చి. స్కూల్, కాలేజ్ కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో చాలా యాక్టివ్‌గా ఉండేదాన్ని. 'తకిట తదిమి తందాన' వంటి మంచి సినిమాతో ఎంట్రీ ఇవ్వటం చాలా సంతోషంగా ఉంది. నా వంతుగా ఈ సినిమాలో చాలా బాగా చేశా. ఇండస్ట్రీలో మంచి నటిగా రాణించాలన్నదే నా లక్ష్యం. దాని కోసం నా వంతుగా కృషిచేస్తున్నా. ఈ సినిమాలో నాకు అవకాశం కల్పించిన నిర్మాత చందన్, దర్శకుడు రాజ్‌లోహిత్‌లకు రుణపడి వుంటా' అని కథానాయిక ప్రియ కొమ్మినేని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఆమె 'తకిట తదిమి తందాన' సినిమాలో కథానాయికగా నటించారు. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదలైన సందర్భంగా ఆమె పై విధంగా స్పందించారు.

కరుణ్ నాయర్ శతకం

- పట్టు బిగించిన విదర్భ
- రంజీ ట్రోఫీ ఫైనల్

కరుణ్ నాయర్ (132 నాటౌట్) శతక సంబురం

నాగ్‌పూర్ (మహారాష్ట్ర) : రంజీ ట్రోఫీలో రెండు సార్లు చాంపియన్ అయిన విదర్భ జట్టు ప్రస్తుత టోర్నిలోనూ పట్టు బిగించింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కరుణ్ నాయర్ (132 నాటౌట్, 280 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీతో రాణించటంతో విదర్భ ఆధిక్యం 286 పరుగులకు చేరుకుంది. ఓపెనర్లు పార్థ్ రాకేశ్ (1), ధ్రువ్ శోరె (5) నిష్క్రమణతో విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 7/2తో కష్టాల్లో ఉన్న సమయంలో డానిశ్ మలేవార్ (73, 162 బంతుల్లో 5 ఫోర్లు)తో కలిసి కరుణ్ నాయర్ 182 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. యశ్ రాథోడ్ (24) సైతం మెరిశాడు. అక్షయ్ వాడ్కర్ (4 నాటౌట్)తో కలిసి కరుణ్ నాయర్ అజేయంగా క్రీజులో నిలిచాడు. నాల్గో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 249 /4 పరుగులు చేసింది. రంజీ ట్రోఫీ టైటిల్ పోరులో నేడు ఆఖరు రోజు. తొలి ఇన్నింగ్స్‌లో విలువైన ఆధిక్యం సాధించిన విదర్భ నేడు టైటిల్ విజయంపై కన్నేసి బరిలోకి దిగనుంది. విదర్భ ఆధిక్యం 300 పరుగులకు సమీపించటం, మరో ఆరు వికెట్లు పడగొట్టాల్సి ఉండటంతో కేరళకు రంజీ ట్రోఫీ ఫైనల్లో నిరాశ తప్పకపోవచ్చు!.

టాప్ లేపిన సఫారీలు

- ఇంగ్లాండ్‌పై 7 వికెట్లతో ఘన విజయం
- ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025

హెన్రిచ్ క్లాసెన్ (64) ధనాధన్ షో

కరాచి (పాకిస్థాన్) : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-బిలో దక్షిణాఫ్రికా టాప్ లేపింది. శనివారం కరాచిలో జరిగిన గ్రూప్ దశ ఆఖరు మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 180 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయి 29.1 ఓవర్లలోనే ఛేదించింది. వాన్‌డర్ డసెన్ (72 నాటౌట్, 87 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), హెన్రిచ్ క్లాసెన్ (64, 56 బంతుల్లో 11 ఫోర్లు) అర్థ సెంచరీలతో దంచికొట్టారు. రియాన్ రికెల్టన్ (27) రాణించగా.. ట్రిస్టన్ స్టబ్స్ (0) నిరాశపరిచాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 38.2 ఓవర్లలోనే 179 పరుగులకు కుప్పకూలింది. సఫారీ పేసర్లు మార్కో జాన్సెన్ (3/39), ముల్డర్ (3/25) రాణించారు. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ (37), బెన్ డకెట్ (24), జోశ్ బట్లర్ (21) 20 ప్లస్ పరుగులు చేశారు. సాల్ట్ (8), స్మిత్ (0), హ్యారీ బ్రూక్ (19), లివింగ్‌స్టోన్ (9) తేలిపోయారు. మార్కో జాన్సెన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. గ్రూప్ దశలో మూడు మ్యాచుల్లో ఓడిన ఇంగ్లాండ్ అత్యంత చెత్త ప్రదర్శనతో ఇంటిముఖం పట్టింది.

అండర్-17 క్రికెట్ కప్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్ : అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమి, తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టిడిసిఎ) జట్ల నడుమ జరుగనున్న అండర్-17 క్రికెట్ కప్ పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. నాలుగు జట్లు పోటీపడుతున్న ఈ టోర్నమెంట్ ఈ నెల 24న ఎల్బీ స్టేడియం వేదికగా ఆరంభం కానుంది. టోర్నమెంట్ ఆరంభ మ్యాచ్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా రానున్నారని టీడీసీఏ అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమి ప్రెసిడెంట్ అరుణ్ కొలిపాక, అమెరికా యూనివర్శిటీ ప్రొఫెసర్ టి. సత్యనారాయణ రెడ్డి సహా టీడీసీఏ జిల్లా క్రికెట్ సంఘాల కన్వీనర్లు తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిసిసిఐ సంయుక్త కార్యదర్శి రోహన్ దేశాయ్‌తో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు

టిపిఎల్‌కు బిసిసిఐ గ్రీన్ సిగ్నల్

- బోర్డు సంయుక్త కార్యదర్శిగా రోహన్ ఎన్నిక

ముంబయి : తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టిపిఎల్) నిర్వహణకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) పచ్చజెండా ఊపిందని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సిఎ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు తెలిపారు. శనివారం ముంబయిలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి హాజరైన జగన్‌మోహన్ రావు.. సంయుక్త కార్యదర్శి ఎన్నికలో పాల్గొన్నారు. గోవా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రోహన్ దేశాయ్‌ని బోర్డు సభ్యులు ఏకగ్రీవంగా సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవాజిత్ సైకియ, కోశాధికారి ప్రభుతేజ్ సింగ్ భాటియాలతో పాటు జగన్‌తో పాటు హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లు దల్జీత్ సింగ్, సునీల్ అగర్వాల్‌లు భేటీ అయ్యారు. టిపిఎల్‌తో పాటు ప్రతిష్ఠాత్మక మోయినుద్దౌలా గోల్డ్ కప్‌ను పున ప్రారంభించేందుకు బిసిసిఐ సుముఖత వ్యక్తం చేసింది. ఈ ఏడాది జూన్‌లో టిపిఎల్ నిర్వహించే అవకాశం ఉంది. తెలంగాణ జిల్లాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బోర్డు నిధులు అందించేందుకు సిద్ధంగా ఉందని జగన్ వెల్లడించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68